# తెలుగుజ్యోతి

తెలుగుకళాసమితిద్వారావెలువడుచున్నసారస్వతపత్రిక

# TELUGU JYOTHI

*A Literary Magazine*

*from The Telugu Fine Arts Society, Inc.*



# MAHATMA GANDHI

[redacted]

Non-Profit
Organization
Bulk Rate
U.S. Postage
PAID
[redacted]

OCTOBER 1990

Address Correction Requested

# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుచున్న సాహిత్య పత్రిక

సంపుటి: 7 అక్టోబరు 1990 సంచిక: 10

## THE TELUGU FINE ARTS SOCIETY, INC.

(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)
P. O. Box 11104, New Brunswick, NJ 08906.

తెలుగు కళాసమితి



**Board of Trustees 1990 & 1991**

*President*
Dr. Murty P. Bhavaraju
1061 Vail Road
Parsippany, NJ 07054
(201) 334-4586

*Vice President & Chairperson, Community Affairs*
Mr. Mahesh Saladi
(718) 956-9151

*Secretary*
Dr. K. V. Rao
47-07, Burling St
Flushing, NY 11355
(718) 886-4647

*Treasurer*
Mr. Krishna S. Vemuri
(201) 249-8468

**Committees**

*Annual Events*
Ms. Y. Srilata Rao
(201) 755-7512

*Membership Services*
Mr. Venkata N. Meka
(201) 947-0910

*Special Programs*
Dr. M. D. N. Rao
(201) 627-8245

*Philanthrophic Projects*
Mr. Munagala V. Ramana
(201) 888-9548

*Youth Activities*
Mr. Satya N. Jasti
(718) 672-1024

**Editor, Telugu Jyothi**
Dr. Kidambi Raghunath
1 Woodlake Drive
Piscataway, NJ 08854
(201) 463-0876



We acknowledge with thanks Mr. Thotakura Raghu, Editor and the Management of Andhra Jyothi Weekly and Mr. K.V. Govinda Rao, Editor of Wisdom Magazine for permitting us to publish articles from their magazines.
-TFAS & TJ Committees.


## మా మాట:

ఈనెల 20వ తేదీన దీపావళి కార్యక్రమం లో నూత్నతరహాగా తెలుగు చలనచిత్ర కళాకారులచే వివిధ సన్నివేశాల కార్యక్రమం జరుగనున్నది. అందరూ విచ్చేసి ఈ కార్యక్రమమును జయప్రదము గావించగలరని కోరుతున్నాము.

మన కార్యకలాపాలను మున్ముందు వృద్ధి చేయుటకు మన యువత ముందుకు రావాలి. వారిని మనం ప్రోత్సహించాలి. మన కార్యక్రమములకు పిలుచుకరావాలి. మన సంస్కృతిని గురించి మనమే చెప్పాలి. సంస్కృతి అంటే భాష కూడా ముఖ్యం. భాషను బోధించగలగాలి. ఇవన్నీ మన పెద్దవే చేయాలి. చేయించగలగాలి.

మన జ్యోతిలో ప్రచురించుటకు రచనలను పంపండి.

— కిదాంబి. రఘునాథ్

"నిన్ను పెళ్ళిచేసుకొని పదేళ్ళయింది కదా, నీవింకా ఇంటికి వచ్చిన ప్రతివారి దగ్గరా నీ మొదటి మొగుడు గురించి ఏడుస్తావెందుకు?" అడిగాడు ఆమె రెండవ భర్త.

"ఊరుకోండి. బ్రతికున్న భర్త గురించి ఏడిస్తే ఏమైనా బాగుంటుందా?"

—ఎన్.ఎస్.ఆర్. (పొన్నూరు)

అట్టమీది బొమ్మ:
Mahatma Gandhi
By Hima Narumanchi
New Haven, CONNECTICUT
OCT 2,1990, GANDHI'S BIRTHDAY

## విషయసూచిక


మా మాట ... 2
2. కాఫీ ... కథ.. పారుపూడి విశ్వేశ్వర రావు ... 3
3. దీపావళి కార్యక్రమ వివరములు ... 5
4. ఆట.. గల్పిక... పాముగోటి కృష్ణారెడ్డి ... 6,7
5. ఆత్మహత్య... కథ.... యం.యస్. మగే ... 7
6. 20 Questions of the month .. KURao ... 9
7. 6గ్రిప్పల్లు.. కథ.. వేలూహన్ ... 11,12,13
8. తెలుగు రుబాయీలు ..పద్యా..తిరుమల శ్రీనివాసాచార్య ... 13
9. హిందీపాఠం.. కథ... కిడుగు ... 15
10. కొత్తకాపురం.. కథ... విజయశ్రీ ... 16,17
11. జలపాత స్నానం.. గేయం... జయప్రభ ... 17
12. MATRIMONIALS ... 19
13. ముంజుకల.. గేయం.. కురుమద్దాలి పద్మావతి ... 19
14. ధూమపానం.. గేయం.. సిరా ... 19
15. జ్యోత్స్న నృత్య వివరాలు ... 20
16. PRESIDENT'S CORNER ... 21
17. WOMEN'S ROLE AS A TEACHER.. RAMCHANDRAN ... 21
18. రాక్షసి...కథ.. వల్లూరి విజయరాఘవరావు ... 23, 35
19. ముంజుకదలి.. మట్టి మొక్కలు.. పెద్దకథ.. కె. సరోజ ... 25,26,27,28,29
20. తస్మాత్! జాగ్రత్త.. మేరపాక మురళి.. కథ ... 30,31,32,33
21. కేపటు.. వ్యాసరచన... తందం రామారావు ... 33, 35
22. Application form ... 36
23. ANSWERS TO QUESTIONS ... 37


Answer to the question of the month (Sept. 90)

Q: Which is the only city in the world which is on two continents?

A: **Istanbul, Capital of Turkey.**

QUESTION OF THE MONTH (OCTOBER 1990) KVR

Q: Amongst all US States, which state has the longest mileage of highways? ( Answer in the next issue of Jyothi)


**EDITORIAL COMMITEE:** Dr. Kidambi Raghunath, Dr. Murty P. Bhavaraju, Mr. Rama K. Chalikonda, Dr. K.V. R. Chary, Mr. Venkaiah Dama, Dr. Ben Gupta, Dr. Rama K. Jonnada, Ms. Indira Kolli, Dr. K. V. Rao, Mr. Srinivasa Rao, Dr. P. Venugopala Rao, Mr. Mahesh Saladi, Mr. Laxminarayana Tangirala.


==============================


ADVERTISEMENT DONATIONS:

Inside Full Page: $300, Half Page: $175, Quarter Page: $100 per year. For cover ads please call the editor. Our year starts in January and we usually prorate the ads thru December.


****************************************


The articles published and the views expressed are those of the authors only and not necessarily reflect the opinions of either the editors or The Telugu Fine Arts Society.

"హలో శ్యాం... ఎలా వున్నావు?... ఏం చేస్తున్నావు?" అప్పుడే బార్‌లోకి అడుగు పెడుతూ పలకరించాడు శేఖర్... శ్యాంతో పాటు కూర్చొన్న ప్రసాద్ కల్పించుకొని "యిక్కడే రామచంద్రా వైన్ కార్పొరేషన్‌లో సేల్స్ సూపర్ వైజర్‌గా చేస్తున్నాడు" బదులిచ్చాడు.

"వెరీ గుడ్...నువ్వు మొత్తానికి మా దారిలోకి వచ్చావన్న మాట. అంతకు ముందు బార్ గీర్ అంటూ విరుచుకు పడే వాడివి కదా! యిప్పుడు ఏకంగా వైన్స్ కంపెనీలోనే చేరావన్న మాట" అని ప్రసాద్ వైపు తిరిగి "ఎలాగైతేనేం! వీణ్ణి మన దారిలోకి తెచ్చేసుకున్నాం" అన్నాడు ఆనందంగా...

"నువ్వనేది ఏంటిరా... వైన్స్ కంపెనీలో చేరినంత మాత్రాన నేను కూడా మీలాగా తాగుతున్నాననుకొంటున్నారా... ఉద్యోగం చేస్తున్నానంతే... నో ఛేంజ్ యిన్ మై హేబిట్స్... యింత వరకు మారలేదు. ముందు ముందు మారను" దృఢంగా జవాబిచ్చాడు.

"అవునురా వాడు రాను రానన్నా నేనే బలవంతంగా ఈ బార్‌కి తీసుకొచ్చా. యింతలో నువ్వు వచ్చావు" ప్రసాద్... శ్యాం తరపున వకాల్తా పుచ్చుకొన్నట్టు మాట్లాడాడు.

శేఖర్... శ్యాం వంక ఆశ్చర్యంగా చూస్తూ... "యింకా పట్టింపు లేమిటిరా నీకు. అయినా తాటి చెట్టు క్రింద కూర్చొని పాలు తాగుతున్నానని నీవన్నా అందరూ నమ్మొద్దూ." హిత బోధ చేశాడు.

"ఒకరు అనుకుంటారని కాదు, నే చేసేది నా తృప్తి కోసం" అని ప్రసాద్ వైపు తిరిగి "వస్తానురా. ఇంటి దగ్గర పని వుంది. ఇప్పటికే చాలా టైమయింది. వస్తారా శేఖర్" అని వేగంగా బార్ నుంచి కనుమరుగయ్యాడు.

శ్యాం ధోరణి చూసి 'పూర్ ఫెలో' అని నవ్వుకున్నారు మిత్రులిద్దరూ...

* * * *

"ఏరా! ప్రసాద్ నీతో బాగా యిదిగా వుంటాడుగా... శేఖర్! అతన్ని మన సుమలతకి చేసుకుంటే ఎలా వుంటుంది" జయమ్మ అడిగింది... కొడుకుని.

"శేఖర్ కూడా మన అంతస్తుకు తగ్గట్టు ఆస్తి వుంటే మాత్రం వెనకా ముందూ ఆలోచించకుండా పిల్లని ఎలా యిస్తాం?" సీరియస్‌గా బదులిచ్చాడు.

"ఏం ఆలోచించాలి" జయమ్మ తిరిగి అంది.

"అతని పద్ధతులు, అలవాట్లు అని అంతగా మంచివి కావు"

"యింతకాలం మంచి లేనిది యిప్పుడు కొత్తగా వాటిల్లో ఏం మార్పు వచ్చింది" జయమ్మ సీరియస్‌గా కొడుకు వంక చూస్తూ అడిగింది.

"నీకు తెలియనిదులే అవన్నీ. ఫ్రెండ్స్‌లో రకరకాల వాళ్ళుంటారు. మనం వాళ్ళని ఎంతవరకు వుంచాలో అంతవరకే వుంచాలి కాని మన పర్సనల్ విషయాల్లోకి వాళ్ళని తీసుకు రావటం... నా కిష్టం లేదు. అయినా సుమ పెళ్ళి నాకు బాగా గుర్తుంది. వీలున్నంత త్వరలో మంచి కుర్రాణ్ణి చూసి చేసేద్దాం. నువ్వు ఏం కంగారు పడకు" నిర్ణయం చెప్పి అక్కణ్ణుంచి కదిలాడు.

* * *

రెండునెలల తర్వాత 'శ్యాం'తో సుమలత పెళ్ళి ఘనంగా జరిపించాడు ప్రసాద్.

కాని ఎప్పుడూ ఒకళ్ళని వదిలి ఒకరు ఉండలేనంత యిదిగా పన్నెండేళ్ళ నుంచి స్నేహం చేస్తున్న శేఖర్‌ని కాదని ఎప్పుడూ పిచ్చివాడిలా కనిపిస్తూ ముభావంగా వుంటూ మూడేళ్ళుగా స్నేహం చేస్తున్న శ్యాంకి ప్రసాద్ తన చెల్లిని యిచ్చి పెళ్ళి చేయటం జయమ్మగారికి పెద్ద మిస్టరీగా మిగిలిపోయింది.




—పారుపూడి విశ్వేశ్వరరావు

"ఏంటబ్బా ఇది! విచిత్రంగా వుందే. పాము పెట్టెలో ఫోమ్ పరుపు వుంది!"

"ఇది రెండు మూడు సినిమాలలో యాక్ట్ చేసింది. అప్పట్నుంచి పట్టి పెట్టెలో పడుకో పెడితే బుసకొడుతూ బయటకి వచ్చేస్తుంది."

—పి. విమల


WE ARE #1 AND THE OLDEST GOLD DEALER IN TOWN

**JEWELS INDIA INC.**
**at Sam & Raj**
The Trendsetters in diamond & Gold jewelry

**24 KT. Bangles**
CHAINS & KARA BARS & COINS
**22 KT. Jewelry**
CORAL JADE PEARLS ETC.



Gold $20.00 oz over the London Closing Rates
All merchandise sold will even be guaranteed & approves in India by
**Jewels de paragon** Bangalore - 560 001

GOLD LINES
(718) 507-1222
(718) 507-1523

MAIL ORDERS ACCEPTED
Closed Tuesdays

**In case of any problem, just tell us and we will make good your loss even after you return from India.**
**We trust and respect your word why go somewhere else?**
**DO NOT SETTLE FOR LESS—BUT THE BEST**

**37-08 74th Street, Jackson Heights, NY 11372**

*While You Are in India Visit:*
**JEWELS DE PARAGON**
Diamond Merchants, Jewelers & Manufacturers
Ranthnam's Complex, 10/5 Kasturba Road
(Opp. Mahatma Gandhi Park) Bangalore-560 001
TEL: 577024 - 579636
JEWELRY PIONEERS IN U.S.A. & INDIA

Jewels de Paragon



# DAMA VENKAIAH ASSOCIATES

## TAXES, INSURANCE & PENSION SERVICES

## (T.I.P.S)

**140-14 Laburnum Avenue**
**Flushing, NY 11355**

(718) 762-7173, (718) 961-3654
(201) 463-0876

Seminars on Taxes, Insurance & Pension Topics
CALL FOR CONVENIENT LOCATIONS

**COMPARE:** WITH U.S. Life, Metropolitan, Prudential, N.Y. Life, Equitable, MONY, Travelers, John Hancock, etc.

**Level premium (does not go up) cash value insurance**—Insurance offered by Northwestern Mutual Life Insurance Co. Home office: Milwaukee, Wis.

**Rated #1 in Low Cost** by A.M. Best's actual 20 year surrender cost index.

**NOTICE: This is not a Universal life product—we *do not* recommend Universal life products.**

| EOL Plan Age | Insurance Amount | Premium | 10th Year Cash Value* | 20th Year Cash Value* |
|---|---|---|---|---|
| 30 | $100,000 | $ 741 | $ 7,774 | $ 29,951 |
| 35 | 100,000 | 893 | 9,355 | 35,422 |
| 40 | 100,000 | 1,094 | 11,270 | 41,857 |
| 45 | 100,000 | 1,357 | 13,638 | 49,272 |
| 50 | 100,000 | 1,709 | 17,183 | 59,802 |
| 53 | 100,000 | 1,979 | 19,716 | 67,237 |
| 55 | 100,000 | 2,189 | 21,661 | 72,897 |
| 60 | 100,000 | 2,856 | 27,484 | 89,470 |
| 65 | 100,000 | 3,805 | 36,012 | 112,320 |

*Includes dividends which reflect current claim, expense, and investment experience and are not guarantees of future results.

## NEW FIVE PAYMENT PLANS

**Insurance Amount $100,000** ACL Plan

| Age | Premium | Age | Premium |
|---|---|---|---|
| 35 | 1,336 | 50 | 3,120 |
| 40 | 1,750 | 55 | 4,158 |
| 45 | 2,332 | 60 | 5,477 |

**WE HAVE PLANS WITH EVEN LOWER PREMIUMS—CALL FOR RATES**

**If you can find a truly less expensive policy we wil' refund your premiums. Ask for details.**

**Northwestern Mutual Life®**

The Quiet Company.® Where actions speak louder than words.

## TELUGU FINE ARTS SOCIETY

celebrates

# DEEPAVALI FESTIVAL

**with a presentation of**

## A GRAND TELUGU MOVIE STAR NITE

**on SATURDAY, OCTOBER 20, 1990 at 5 PM**
**at FRANKLIN HIGH SCHOOL**
**HAMILTON STREET, SOMERSET, NJ**

*Chief Guest:*
*Hon'ble Mr. D.K. Samarasimha Reddy*
*Minister for Agriculture, Andhra Pradesh*

PROGRAM

5.00 - 7.00 PM   Dinner & Exhibit on Telugus
7.00 - 9.30 PM   "CULTURAL EXTRAVAGANZA"

* A scene from "KANYASULKAM"
* Dance from movie "SAGARA SANGAMAM"
* **DONGA GARU VASTUNNARU SWAGATHAM CHEPPANDI***

**a hilarious play Mr. Gollapudi Maruthi Rao**

**PARTICIPANTS FROM KALAVANI, MADRAS**

**J.V. Somayajulu** of Sankarabharanam; **Gollapudi Maruthi Rao,** Playwright & Character Actor; **Padmanabham,** Film Comedian, Producer & Director; **Tulasi,** Child Prodigy and now an accomplished star; **G.V. Subba Rao,** drama actor.

**************************************************************

Donation: Adults - $12; Children (Bet. 5 & 12) - $6

**************************************************************

For further information, please contact
Dr. Bhavaraju (201) 334-4586, Dr. K. V. Rao (718) 886-4647, Mr. Saladi (718) 956-9151, Ms. Srilata Rao (201) 755-7512, Mr. Vemuri (201) 249-8468.

# తెలుగు కళా సమితి

మనోజ్ఞంగా ప్రదర్శించు

# దీపావళి ఉత్సవంలో

# "చలన చిత్ర కళాకారుల సంగమం"

శనివారం, అక్టోబరు 20, 1990, సా॥ 5 గం॥

ఫ్రాంక్లిన్ హైస్కూల్, హామిల్టన్ స్ట్రీట్
సమర్‌సెట్, న్యూజెర్సీ

ముఖ్య అతిథులు:
గౌ॥ శ్రీ డి.కె. సమరసింహారెడ్డిగారు
వ్యవసాయశాఖామాత్యులు, ఆంధ్రప్రదేశ్

: కార్యక్రమం :

5:00 - 7:00 PM : విందు, "తెలుగు" - ప్రదర్శన
7:00 - 9:30 PM : "సాంస్కృతిక వైభోగం"
"కన్యాశుల్కం" — ఒక ఘట్టం
"నృత్యం - సాగర సంగమం" చిత్రం నుండి
"దొంగగారు వస్తున్నారు - స్వాగతం చెప్పండి"
- ఏకాంకిక - రచన: గొల్లపూడి మారుతీరావు

పాల్గొను వారు:
జె.వి. సోమయాజులు - "శంకరాభరణం" ఫేమ్
గొల్లపూడి మారుతీరావు - నాటకరచయిత, నటులు
పద్మనాభం - హాస్యనటులు, దర్శకులు, ప్రొడ్యూసర్.
తులసి - ప్రఖ్యాత బాలనటి, నర్తకి.
జి.వి. సుబ్బారావు - నటులు

విరాళం: పెద్దలు $12, పిల్లలు (5-12 వరకు) $6.

వివరములకు: డా. భావరాజు (201) 334-4586, డా. కె.వి. రావు: (718) 886-4647, శ్రీ సలాది (718) 956-9151, శ్రీమతి శ్రీలతా రావ్ (201) 755-7512, శ్రీ వేమూరి (201) 249-8468.

##########################################################

**Directions to Franklin High School:** FROM RT. 1 N. OR S. TO RT. 18 N.**, 2. NJTP TO EXIT 10 TO RT. 287 N.*, 3. GSP S. TO EXIT 130 TO RT. 1 S. TO RT. 287 N.*, 4. BQE 278 W. TO VERRAZANO-NARROWS TO RT. S. TO 287 N*

***RT 287 N. OR S.** to Rt. 527 S. (Easton Av.) towards New Brunswick. At 8th light (or 2nd light after Rutgers Plaza) right into Franklin Blvd. 2nd light right into Hamilton St. 2nd St. on right into Franklin High School Entrance.

****RT 18 N.** to George Street/Easton Av. Exit-Follow Easton Avenue, Bround Brook Signs - At light left turn on to Franklin Blvd. 3rd light right into Hamilton St. 2nd St. on right is Franklin High School Entrance.****RT. 18 S.** - After old Hoes Lane light on River Road (Rte. 18) right at next light into Franklin Blvd. At 4th light right into Hamilton St. 2nd right.

**RT. 27 N. or S.** turn into Franklin Blvd. in Somerset towards business district. 1st light left into Hamilton St. 2nd St. on right.

++++++++++++++++++++++++++++++++++++++++++++++++++++++++++++++++

ఆ రోజు పత్రికలు చదివిన వాళకు అందరికీ ఒకటే ఆశ్చర్యం!

''రెడ్ రైస్! గ్రీన్ రైస్! ఎల్లోరైస్...''

ప్రజలందరికీ, అన్నం తెల్లగా వుంటుంది అని తెలుసు తప్ప మరో రంగులో వుండడానికి అవకాశం వుంటుందన్న వూహ కూడా లేదు, రాదు. కాబట్టి ఆ రోజు పత్రికలలో వచ్చిన ప్రకటన ఆశ్చర్యం గొల్పింది.

''ఇప్పటివరకు మల్లెపూవుల్లాంటి తెల్లని రైస్‌తో విందులు ఆరగించిన ప్రజలారా, మీరు కోరుకున్న రంగుల్లో, అత్యంత రుచికరంగా వుండే భోజనం కోసం మా ఎ టు జడ్ గ్రూప్ ఆఫ్ హోటల్స్‌లో భోం చేయండి. భారతదేశం అంతటా శాఖలు కలిగిన మా గ్రూప్ హోటల్స్‌లో బస చేయండి రంగు రంగుల రైస్‌తో ఆనందంగా భోంచేయండి''.

ఇదీ ఆ ప్రకటన సారాంశం. దేశం అంతా ఆశ్చర్య పోయింది.

ఆ తరువాత ఆ హోటల్స్ మీద ఎగబడ్డారు జనం. ఆ దెబ్బతో మిగతా హోటల్స్ అన్నీ మూతబడే పరిస్థితి ఏర్పడింది. హోటల్స్ యజమానులంతా తాము చందాలిచ్చి గెలిపించిన ప్రతినిధుల్ని వేడుకున్నారు, ఈ గండం నుంచి గట్టెక్కించమని. ప్రజా ప్రతినిధులంతా తమ నాయకుణ్ణి కలిశారు. సుదీర్ఘ చర్చల అనంతరం, ఆ నాయకుడుగారు ఆ గ్రూప్ ఆఫ్ హోటల్స్ యజమానిని పిలిచి సర్దుబాటు చర్చలు జరిపి, ''ఆ రంగు రావడానికి కలిపిన కెమికల్స్ (కలర్స్) రహస్యం మిగతా వాళ్ళకు కూడా చెప్పండి లేదా మా బావమరిదితో కలిసి ఆ కలర్స్ తయారుచేసే ఫ్యాక్టరీ పెట్టండి. మీకు అన్ని హక్కులు, లైసెన్స్‌లు, మీరు పైసా పెట్టుబడి పెట్టకుండా బ్యాంకులతో డబ్బులు ఇప్పిస్తాం. అవసరం అయితే మల్టీ నేషనల్ కంపెనీలతో వాటాలు కుదుర్చుకోండి'' అన్నాడు. ఎ టు జడ్ గ్రూప్ ఆఫ్ హోటల్స్ యజమాని గొణిగాడు.

''...లేకపోతే నిషేధిస్తాం.''

''అంతపని చెయ్యొద్దు. మీ బావమరిదికి అలాగే వాటా ఇస్తాం'' అని చెప్పి ఒప్పందాలు ఖరారు చేసుకుని వెళ్ళిపోయాడు.

ప్రొడక్ట్ మార్కెట్లోకి విడుదలయింది.

అన్ని హోటళ్ళల్లోనూ ఇప్పుడు రంగు రంగుల భోజనం తప్ప వైట్ రైస్ దొరకడం లేదు. కొంతమంది ఇళ్ళలో కూడా ఈ కలర్ రైస్ వాడడం ప్రారంభించారు.

కొద్ది రోజులు గడిచేసరికి అన్నం తెల్లగా వుంటుంది అనే విషయమే మరచిపోయారు కొందరు పట్టణ వాసులు.

కొన్ని నెలలు గడిచాయి.
హాస్పిటల్స్ పట్టకుండా రోగులు.
ప్రతి ఒక్కడికీ ఏదో ఒక జబ్బు.
వింత వింత వ్యాధులు
జనాలు గోలగోల
ప్రతిపక్షాలు రచ్చరచ్చ.
పత్రికలు లబో దిబో

నాయకుడు ఈ అనారోగ్యాలకు కారణాన్ని అన్వేషించడానికి ఓ నిపుణుల కమిటీని నియమించాడు.

ప్రజలు భయపడవద్దని, ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం వుందని కొన్ని కోట్లు ఖర్చుపెట్టి ప్రచారం చేయించాడు.

ప్రజలు కాస్త శాంతించారు.




ఈ లోగా నిపుణుల కమిటీ 'పాము చావకుండా కర్ర విరక్కుండా' రిపోర్టు తయారుచేసి ప్రభుత్వానికి సమర్పించింది. ఎంత మాయాయుగా చెప్పినా ఆ రిపోర్టు చూశాక ప్రభుత్వం గొంతులో వెలక్కాయ పడింది.

రైస్‌లో వాడే కలర్స్‌వల్లే ఈ జబ్బులు వస్తున్నాయని, ఈ కలర్స్ వాడడం అత్యంత ప్రమాదకరమని, వెంటనే నిషేధించాలని ఆ రిపోర్టు సారాంశం.

ఆ రిపోర్టు తొక్కిపెట్టింది ప్రభుత్వం. ప్రతి పక్షాలకు ఆ రిపోర్టులో ఓ కాగితం దొరికింది. ఓ పత్రిక దాన్ని ప్రచురించింది. ఇక ప్రతిపక్షాలు గోలగోల! రిపోర్టును వెల్లడి చేయమని.

నాయకుడు - అలాంటిదేమీ లేదని ప్రకటనలు చేశాడు. ప్రజలు నమ్మలేదు. ''దేశ భద్రత దృష్ట్యా ఆ రిపోర్టును వెల్లడి చేయకూడదు. నన్ను నమ్మండి. దేవుడు సాక్షిగా చెబుతున్నాను'' అని కన్నీరు మున్నీరవుతూ ప్రకటనలు చేశాడు. కొన్ని కోట్ల ప్రభుత్వ ఖర్చుతో ప్రచారం చేశాడా విషయాన్ని. ప్రజలు అతని ఏడుపు ముఖం చూసి నమ్మారు. నాయకుడు కాస్త శాంతించాడు. కానీ ప్రక్కనున్న వాళ్ళు చెప్పారు. చూస్తూ వురుకుంటే జనాలు ఛస్తారని. కార్యక్రమాలు స్తంభించిపోయేలా వుంటే, ఇలాకాదని ఉద్యోగుల మీద 'ఆరోగ్య పన్ను' విధించాడు మరుసటి బడ్జెట్‌లో. కాలం గడుస్తోంది కాని ఫలితం పెద్దగా కనిపించ లేదు.

కలర్స్ వాడకంపై కొన్ని ఆంక్షలు విధించాడు. రంగు వచ్చేంత మాత్రమే పరిమితంగా వాడాలని, దాని గాఢత తగ్గించాలని ఆజ్ఞలు జారీ చేశాడు. ప్రొడక్ట్ గాఢత తగ్గించిందీ లేనిది గమనించడానికి ఓ డిపార్ట్‌మెంట్‌ను ఏర్పాటుచేశాడు. మొత్తం సిబ్బంది ఏడు వేల ఆరు వందల ముప్పై మంది. వాళ్ళ జీతాలకు నెలకు కోటీ అరవై లక్షలు. నిర్వహణకు మరి కొంత...

ప్రభుత్వానికి పెద్ద అదనపు భారం పడింది. మిగతా ఉద్యోగులు సరిగ్గా పని చేస్తున్నారా లేదా అని ఓ రహస్య విచారణ కమిటీ వేశాడు.

ఉద్యోగులు స్వల్పంగా లంచాలు తీసుకున్నా సరిగ్గానే పని చేస్తున్నారని వినియోగదారులే ఎక్కువ రంగు కోసం అంతకు ముందు కన్నా రెండు మూడు రెట్లు ఎక్కువగా వాడుతున్నారని తెలిసింది.

హోటళ్ళలోనూ, రెస్టారెంట్స్‌లోనూ ఆహార పదార్థాలపై ఈ రంగులు ఎక్కువ మోతాదులో వాడకుండా చూసేందుకు దేశ వ్యాప్తంగా ఉద్యోగుల్ని నియమించారు.

వీళ్ళ జీతాల కోసం ప్రభుత్వంపై కొన్ని కోట్ల రూపాయిల భారం పడింది కాని ఫలితం లేకపోయింది.

గోరు చుట్టుపై రోకలిపోటు అన్నట్టు హోటళ్ళ వాళ్లంతా దేశ వ్యాప్తంగా బంద్ చేశారు. ఈ కొత్తగా

---

ఆంగ్లం నుండి కథలు ఎక్కువగా వచ్చాయి తెలుగులోకి. ఆంగ్లం ద్వారా మిగతా పాశ్చాత్య భాషల్లోని కథలు కూడా వస్తున్నాయి. కాని ''రెండో తరహా'' పాశ్చాత్య కథకుల ప్రభావం తెలుగు రచయితల మీద ఎక్కువగా వుంటోంది. గాలి పోగుచేసి గారడీ చేసే రచయితల్ని చూసి మనం ముగ్ధులమైపోయి వారిని అనుకరించవలసిన అవసరం లేదు. జీవితం గురించి స్పష్టమైన, నిశ్చితమైన అభిప్రాయాలు కలిగినట్టివారు, అద్భుత విధానాలలో కథానికా రచన చేసినవారు, విశ్వ సాహిత్యంలో చిరస్థాయిగా నిలవగలిగినవారు పాశ్చాత్య రచయితలు ఎందరో వున్నారు. వారి ప్రభావం తెలుగు రచయితలపై లేదు. వారు జీవితాన్ని తరచి చూచినట్టుగా వారి రచనల వల్ల తెలుస్తుంది. జీవితం గురించి మనలో చాలామంది కథలు చదివి మాత్రమే తెలుసుకుంటున్నట్టుగా వుంది.

—రావి శాస్త్రి

సేకరణ :- తవుటు నాగభూషణం

ఆట - ముగింపు

వచ్చిన ఉద్యోగుల్ని ఎంత లంచమిచ్చినా సంతృప్తి పరచలేకపోతున్నామని వీళ్ళ పీడ వదిలించాలని.

— ఈ విషయాలన్నింటిపై కూలంకషంగా దర్యాప్తు జరపమని ప్రభుత్వం ఓ కమిటీ వేసింది.

ఈ రంగులవల్ల మానవ దేహానికి ఎంత హాని జరుగుతుందో వివరిస్తూ ఓ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ప్రొఫెసర్ వ్యాసం వ్రాశాడు. వ్యాసం అచ్చయిందో లేదో ప్రతిపక్షాలు గొడవ గొడవ చేశాయి. దేశ వ్యాప్తంగా బంద్‌కు పిలుపు నిచ్చాయి.

నాయకుడు తన పార్టీ కార్యకర్తల్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ — ప్రతిపక్షాల ఈ దుశ్చర్యల్ని ఎదుర్కోమని పిలుపు నిచ్చాడు. మరునాడు నాయకుని అభిమానులు ఆ ప్రొఫెసర్‌కు గుండు చేసి, బొట్లుపెట్టి గాడిద మీద వూరేగించారు. ఆ వార్త పత్రికలలో వచ్చింది.

ప్రతిపక్షాలు గొడవ చేశాయి.

న్యాయ విచారణకు ప్రభుత్వం ఆదేశించింది. రిపోర్ట్ వచ్చాక, ఆ ప్రొఫెసర్ అరాచకాలకు, దుశ్చర్యలకు, వ్యక్తిగత దుష్ప్రవర్తనకు అతన్ని సస్పెండ్ చేసింది.

పత్రికలన్నీ ఈ వ్యవహారాలను ఎండకడుతూ వ్యాసాలు వ్రాశాయి. రంగుల్ని నిషేధించమని ప్రదర్శనలు జరిపారు మేధావులు. సామాన్య జనాలకు ఇదేం పట్టలేదు. అందుకే వారి నుద్దేశించి నాయకుడు ప్రసంగిస్తూ, "ఈ రంగుల ఉత్పత్తికి మల్టీ నేషనల్ కంపెనీతో ఒప్పందాలు కుదుర్చుకున్నామని, ఇప్పుడు వీటి మీద నిషేధం విధిస్తే గొడవలు అవుతాయని, అంతర్జాతీయ సంబంధాలు దెబ్బ తింటాయని, దేశ ఆర్థిక వ్యవస్థ విచ్ఛిన్నం అవుతుందనీ, అంతర్జాతీయ సంబంధాలు దెబ్బతిని యుద్ధానికి దారి తీసినా దారి తీయవచ్చని కన్నీరు మున్నీరుగా విలపిస్తూ వివరించాడు. చివరలో తనని నమ్మమని దేవుని మీద, వాళ్ళ అమ్మ మీద, వాళ్ళ అబ్బాయి మీద ప్రమాణం చేశాడు. పనిలో పనిగా అసలే నీరసంగా వున్న ప్రతిపక్షాలను తిట్టి పోశాడు. క్యూల దగ్గర, నీళ్ళకుళాయిల దగ్గర రోజూ బూతులు తిట్టుకునే స్త్రీలు ఆ తిట్లకు దిమ్మదిరిగి పోయారు. మనం నేర్చుకోవాల్సింది ఇంకా చాలా వుంది అనుకున్నారు.

ఈ నేపథ్యంలో ఓ అస్మదీయుడు ఓ వ్యాసం వ్రాశాడు. ఈ కలర్స్ ఎంతో మంచివని. దీనివల్ల మనుషులకు ఎంతో మంచి జరుగుతుందని. ఆహారం ఆకర్షణీయంగా మంచి రంగుల్లో వుండడంవల్ల అంతా ఎక్కువ ఆహారం తింటారని, తద్వారా బాగా పుష్టిగా శక్తితో ఏ వ్యాధులు లేకుండా వుంటారని — అయితే ఈ కలర్స్ ప్రమాదకరమైనవని జరిగే ప్రచారం వల్లే ఎక్కువ ప్రమాదం అని, దీనివల్ల వాళ్ళు మానసికంగా దెబ్బతిని తద్వారా శారీరక ఆరోగ్యాన్ని పాడుచేసుకుంటున్నారని, కాబట్టి వెంటనే వీటిమీద చెలరేగే విమర్శలను నిషేధించాలని" వ్రాశాడు.

నాయకుడికి ఈ వ్యాసం భలే నచ్చింది.

తన ఉపన్యాసానికి, ఈ వ్యాసాన్ని జతచేసి, తన ఫోటోతో సహా విపరీతంగా ప్రచారం చేశాడు, కొన్ని కోట్లు ఖర్చు పెట్టి.

ప్రజలు ఆనంద పడ్డారు.

వ్యాసం వ్రాసిన వ్యక్తికి ఆ సంవత్సరం ఓ గొప్ప అవార్డు నిచ్చారు. అతని సేవలు దేశానికి చాలా అవసరమని అదేదో పెద్ద పదవినిచ్చారు.

# ఆత్మహత్య

-యం.యస్.మణి



రాత్రి! క్లబ్‌లో గడియారం 'పది' సూచిస్తోంది.

''త్వరగా ఇంటికి రండి!'' మూడు రోజుల్నించి సుధీర చెప్తోంది.

పెళ్ళయిన కొత్తలో అతను ఆఫీసు నుంచి త్వరగా ఇంటికి వచ్చేవాడు. సాయంత్రం ఇద్దరూ కలిసి సినిమాకో, మార్కెట్‌కో, స్నేహితుల ఇళ్ళకో వెళ్ళేవారు.

ఇప్పుడు సుధీర జాబ్ చేస్తోంది. ఇద్దరు పిల్లలు. వంట, హోమ్ వర్క్ పనులతో సుధీరకి రోజూ సాయంత్రం బయట తిరగడానికి వెళ్ళడం ఇష్టం వుండదు. ఆనంద్ ఆఫీసు నుంచి వచ్చాక స్నేహితుల ఇళ్ళకో, క్లబ్‌కో వెళ్ళి వస్తాడు. అతడిని ఎక్కడికీ వెళ్ళొద్దు అనలేదు సుధీర. ఇంటికి త్వరగా రమ్మంటుంది.

''అట్లాగే'' అంటాడు నవ్వుతూ. ఆలశ్యంగా వస్తాడు. సుధీరకి కోపం పెరిగిపోతోంది.

''మీరు త్వరగా రాకపోతే ఆత్మహత్య చేసుకుంటాను'' అంది మొన్న పొద్దున్న. నిన్నరాత్రి కూడా ఆలశ్యంగానే వచ్చాడు. వెంటనే తలుపు తియ్యలేదు సుధీర. అతడికి భయం వేసింది. నిజంగా ఆత్మహత్య చేసుకోలేదు కదా! అనుకున్నాడు. తలుపు తీశాక మాత్రం సుధీర ప్రవర్తన మామూలుగానే వుంది. ఉత్సాహం లేదు అంతే.

"ఉత్సాహం ఎక్కడ వుంటోంది! ఈ మధ్య! హు. ఆత్మహత్య! అంత తేలికా? సాయంత్రం ఇంట్లో వుండాలంటే బోరు ... పిల్లల చదువు ... ఆడవాళ్ళే చూసుకోవాలి'' అనుకున్నాడు.



ఇవేళ సాయంత్రం కాఫీ తాగి బయటికి వెడుతుంటే -

''త్వరగా రండి ... లేకపోతే...'' అని ఆగిపోయింది సుధీర.

''ఏం చేస్తావ్!'' అన్నట్లు ఒక నిర్లక్ష్యపు చూపు విసిరి వచ్చేశాడు క్లబ్‌కి. ఇప్పుడు పది దాటిపోయింది. ఇంటికి బయల్దేరాడు.

ఇంటి మెట్లు ఎక్కుతుంటే అతడికి అకస్మాత్తుగా భయం వేసింది. గుండె దడదడా కొట్టుకుంది.

''ఐనా నాకు బుద్ధి లేదు. ఇట్లాగ కబుర్లతో కాలక్షేపం చెయ్యకపోతే త్వరగా ఇంటికి వచ్చెయ్యకూడదూ! పిల్లలు పెద్ద వాళ్ళవుతున్నారు. వాళ్ళతో గడపడం అలవాటు చేసుకోవాలి'' అనుకున్నాడు. నిశ్చయానికి వచ్చినట్లు.

కాలింగ్ బెల్ నొక్కాడు. ఒకటి ... రెండు నిమిషాలు గడిచాయి. తలుపు తెరుచుకోలేదు.

మళ్ళీ నొక్కాడు. గుండె వేగం హెచ్చుతోంది ... ఇంకొక పక్క ''ఆ ... ఏం ఫర్వాలేదు. ఏం చేస్తుందిలే'' అని మనసు సర్దుబాటు చేస్తోంది. తలుపు ఇంకా తెరుచుకోలేదు.

తలుపు విరగ్గొట్టాలేమో! మళ్ళీ కాలింగ్ బెల్ నొక్కబోతున్నాడు.

తలుపు తెరుచుకుంది.

నిర్ఘాంతపోయాడు.

సుధీర నవ్వుతోంది. గెలిచిన నవ్వు.

తెలుపు ప్రింటెడ్ చీర కట్టు ... బొట్టు మామూలుగానే వున్నాయి కానీ భుజాల దాకా కత్తిరించిన జుట్టు ఎగురుతోంది.

మొహంలో ఇదివరకు ఎప్పుడూ చూడని క్రూరత్వం!

సుధీర అంటే తను ప్రేమించి వెంటపడి పెళ్ళిచేసుకున్న పొడుగు జడ అమ్మాయి. ఒక అడుగులో లోపలికి దూకి

''ఏం పని చేశావు సుధీరా!'' అన్నాడు తల మీద చేయివేసి. ఆ చేతిని తోసేసి, ''ఆత్మహత్య చేసుకున్నాను.. ఇంక మీకు నేను లేను. ఎప్పుడైనా రండి. ఏమైనా చెయ్యండి. మిమ్మల్ని నేను అడగను. శాసించను. మీ ఇష్టం మీది ... నా ఇష్టం నాది'' అని లోపలికి వెళ్ళిపోయింది.

*

*Discover the fashion advantage .....*



*Presenting exclusive, imported 22kt gold jewellry at competitive prices*





Bangles, Sets, Jhumkas, Earings, Rings, ETC.

*A new experience awaits you at....*

# GALAXY JEWELERS

**A-8, Newport Center Mall**
**30, Mall Drive West**
**Jersey City, NJ 07310**
**(201) 626-6200**

**34-33, 75th Street,**
**Jackson Heights,**
**NY 113722**
**(718) 429-5230**

We do repairs at nominal prices

Free steam cleaning for all customers

Flyer: CompuGrafix International
Mahesh (718) 446-9478

Youth Forum K.V.Rao

## TELUGU JYOTHI'S 20 QUESTIONS OF THE MONTH

In this forum, every month, Telugu Jyothi publishes twety questions and their answers. These are semi-educative as well as informative and sometimes challenging your versatility of knowledge.
Last month, T J published "Postal Systems-Part I"; We will conclude that in this issue. Communication is the key-note for all 'brainy' animals God created, whether by sonic waves or by ultrasonic waves. Man has stepped up higher with his comprehension of writing. The need for privacy led to the Postal system.
Here are the questions for Part II of Postal Systems :

1. What is Delitology ?
2. Who issued, when and what colored postage stamps first ?
3. Which is the largest postage stamp ever issued ?
4. Which is the smallest postage stamp ever issued ?
5. Which are the highest and lowest valued postage stamps ever issued ?
6. Which is the highest priced stamp ever ?
7. Britain's stamps are usually of their kings and queens with crown on their heads. When did Britain print 'crownless' kings' stamps and why ?
8. Name some of the rarest stamps.
9. What was the color of the postal vehicles in the past ?
10. Can we, now in 1990, use unfranked stamps printed in 1900 for equal value?
11. What are Official First Day Covers and what is their importance ?
12. What is ZIP code ? When did India go for PIN code ?
13. Why is USA making ZIP code into 9 numbers now ?
14. Is there any separate air mail postage in India/USA/other countries ?
15. Who decides what stamps to print in USA ?
16. Which king is considered as the poineer of the postal system in India ?
17. Who revived the Indian postal system to the present state ?
18. Bulk of Indian mail is transported by .....?
19. India has a very good air mail system. True or not ?
20. Why does it take longer time for ordinary US mail delivery, than in India?

Answers on page no.....37...

Rated "One of the Best" Indian Restaurants in New Jersey by the *New York Times* & "Very Good" by the *Star Ledger*

**CHAND PALACE**

**79 Washington Street (Rt. 24 W.) Morristown**

**539-7433**

FINE EXOTIC INDIAN CUISINE
A MAGICAL DINING EXPERIENCE
Featuring Seafood • Vegetarian • Meat Dishes
Prepared With Mild, Medium Or Hot Spices
Discover & Enjoy The Exotic New Flavors From Our Tandoor (Clay) Oven

Open For Dinner 7 Days
Open For Lunch Mon-Sat 11:30am - 2:30pm
We Arrange For Private Parties, Birthdays, Weddings
Full-Service On & Off-Premise Catering
Parties & Corporate Functions - All Occasions
Complete Take-Out Service




**50% OFF**
**Second Dinner of Equal or Lesser Value (Minimum 2 Dinners)**
With This Coupon • Limit One Per Table
Not To Be Combined With Other Offers
Expires 7-7-90

**$3 OFF**
**Any Luncheon Check of $10 or More. Buffet Excluded**
With This Coupon • Limit One Per Table
Not To Be Combined With Other Offers
Expires 7-7-90

**$3 OFF**
**Any Take-Out Order of $10 or More**
With This Coupon • Limit One Per Table
Not To Be Combined With Other Offers
Expires 7-7-90

# Dine in Elegance

We Extend This Invitation To Try

## THE FINEST INDIAN RESTAURANT

**Excellent Reviews & Recommendations**

**The New York Times**
**Asbury Park Press**
**Tri-Town News**

* Exotic Appetizers * Fresh Baked Breads * Soups

* Tandoori Specialities *

Vegetarian and Non-Vegetarian Cuisine
Catering For All Occasions & Full Take Out Service Available

Palace of India
Royal Indian Cuisine

Pine Valley Plaza, 76 Highway 34, Matawan/Old Bridge, NJ




**(201) 583-0500**

Open 7 Days, Lunch 11:30 AM - 2.30 PM
Dinner 5:00 PM - 10:00 PM, Weekdays & Sunday
Dinner 5:00 PM - 10.30 PM, Friday & Saturday

**$5.00 OFF Any Dinner for 2**
Good Mon thru Fri.
Cannot be combined with any other offer.
Exp.8/15/90

# అగ్గిపుల్ల

మోహన్

మామూలుగా చూస్తే పుల్లలా వుండే అప్పారావు తలపై బొగ్గు తట్టున్నప్పుడు అగ్గిపుల్లలా కనిపిస్తాడు.

అగ్గిపుల్లకీ, సిగరెట్టుకీ ఎంత సంబంధముందో అప్పారావుకీ, మా ఊర్లో వెలిగే లైట్లకీ అంతే సంబంధముంది.

అయినా లైటు వెలిగితే మెడలోని వెంకటేశ్వరుడి బిళ్ళని కళ్ళకద్దుకునేవాళ్ళెవరికీ అప్పారావు గురించి తెలీదు. టేబిల్ లైట్ వెలుగులో నన్ను ప్రేమించని నా ప్రియురాలిపై అర్ధరాత్రివరకూ కవితలు రాసుకుంటున్న నాకూ మా 'పవర్ హౌస్'లో అడుగెట్టనంతవరకూ అప్పారావు గురించి తెలీలేదు.

మా ఊరి పవర్ హౌసంటే – దేశంలో అతి పెద్ద జాతీయ కార్ఖానాకీ, దాని చుట్టూ ఏర్పడ్డ నగరానికీ కావలసిన విద్యుత్తును స్వంతంగా తయారుచేసే 'థర్మల్ స్టేషన్'. వేగన్ల కొద్దీ బొగ్గుని మింగి తీగెల్లోంచి వెలుగులు చిమ్మే జంక్షన్.

బొగ్గు భగ్గుమంటేనే కానీ నీరు ఆవిరి కాదు. నీరావిరైతేనే కానీ చక్రం తిరగదు, చక్రం తిరిగితేనేకానీ విద్యుత్తు వెలుగు చిమ్మదు. వెలుగుకి ఇంత 'డార్క్' ఫ్లాష్‌బాక్ వుంది. ఆ డార్క్ ఫ్లాష్‌బాక్‌లో ఒక డార్క్ పాత్ర అప్పారావు. టన్నుల కొద్దీ బొగ్గుని తట్టలకెత్తి, నెత్తిపై మోసుకెళ్ళి బాయిలర్లలో నింపే లేబర్లలో అప్పారావు ఒకడు. చీకటి రాశుల్లాంటి బొగ్గు మేటల మధ్య కోల్ బిన్‌కీ, బాయిలర్‌కీ కండెలా తిరిగే అప్పారావుని చూస్తే కష్టజీవులు కండలు తిరిగుంటారనే సినిమా భ్రమ వెలుగు సోకిన చీకటిలా కరిగిపోతుంది. సోడా సీసాలాంటి అప్పారావు మెడపై అరవై కేజీల బరువు తట్ట — వేలాడే హౌరా బ్రిడ్జి కంటే ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది.

నెత్తికెక్కడానికి ఎటెన్షన్‌లో వున్న నిండుచూలాల్లాంటి అరవై కేజీల తట్ట ముందు మొట్టమొదటసారి నిల్చున్న అల్పజీవి అప్పారావు — ఎద్దుబండి తోలుకున్నోడి చేతికి విమానం ఇచ్చేసినట్టు బెంబేలుపడిపోయాడు. ఇదెత్తుకోడం సాధ్యమేనా అనుకున్నాడు. ఇది సాధ్యంకాకపోతే తన బతుకు బండి సాగడం అసాధ్యం అని కూడా అనుకున్నాడు. అతనికి తెలుసు, శ్రీకృష్ణుడు గోవర్ధనగిరి ఎత్తకపోతే గోకులానికెంత అనర్థం జరిగిపోయేదో... బొగ్గు తట్టెత్తుకోకపోతే తన కుటుంబానికి అంతే అనర్థం జరిగిపోతుందని. ఆ బొగ్గుతట్ట ముందునిల్చున్న అప్పారావుకి బోలెడు గతముంది.

అప్పారావు తండ్రి అతని తండ్రి ముట్టజెప్పిన పొలం, కట్టబెట్టిన పెళ్ళాంతో వ్యవసాయం ప్రారంభించి పదేళ్ళలో ఎకరానికి మరో ఎకరంతోపాటు కుటుంబానికి ముగ్గురు ఆడ, ఒక మగ సంతానాన్ని కూడా జోడించగలిగేడు. ఆడపిల్లలు ఎరువేసిన పిచ్చిమొక్కల్లా గుండెలవరకూ ఎదిగొచ్చినాటికి నీరు లేని వరి మొక్కలా వంగిపోయాడు అప్పారావు తండ్రి.

అప్పారావు తల్లి పుష్కరాల స్నానం చేసొచ్చిన ఏడాది, గంగమ్మతల్లి పరవశించిపోయి ఆ ఊర్ని పలుకరించిపోవడంతో పంట ఏట్లోకీ, పొలం తాకట్లోకి వెళ్ళిపోయేయి. ఎకరం పొలం అమ్మితేగానీ వున్న ఎకరం తాకట్లోంచి బైటపడలేదు. అయితే అది కూడా ఎంతోకాలం బైట వుండలేదు. గుండెల మీద మండుతున్న మూడు కుంపట్లలో ఒకదాని బరువైనా దించుకుందామనే కోరికతో అప్పారావు తండ్రి మళ్ళీ పొలం తాకట్టు పెట్టి మైకుల సిమ్మాద్రికి కట్టబెట్టాడు పెద్ద కుంపట్ని.

ఉత్తప్పుడు కాయగూరలమ్ముతూ సీజన్లో సినిమా పాటలకి శ్రీదేవి స్టెప్పులేసే బుల్లెమ్మ బుట్టలో పడిపోయేడు నవరాత్రి సంబరాలలో రికార్డులేయడానికి వెళ్ళిన సింహాద్రి. బుల్లెమ్మక్కడ స్టేజి మీద స్టెప్పు లేస్తుంటే ఇక్కడ తెరచాటున రికార్డులేస్తున్న సిమ్మాద్రి గుండెల మీద ముద్రలు పడ్డాయి. స్టెప్పుల బుల్లెమ్మతో మైకు సెట్టు సమేతంగా సిమ్మాద్రి ఉడాయించడంతో- ఏడాది తిరగకుండానే పెద్ద కుంపటి ఆర్నెల్ల కడుపుతో పుట్టింటికి తిరిగొచ్చింది.

నడిపి కుంపటి అప్పటికే బాగా రాజుకొని, తమలపాకులా నవనవలాడుతున్న యవ్వనాన్ని, కోర్కెల నక్కలేపి, చిలకచుట్టి అరిచేతిలో పెట్టుకుని అందుకునే వాడికోసం ఆత్రంగా ఎదురుచూస్తోంది.

అప్పుడే విప్పందుకుంటున్న చిన్న కుంపటి, చిన్నక్క వదిలేసిన రవికల్లో ఇమడలేకపోతూ పెద్దక్క వదిలేసిన సినిమా బొమ్మల పుస్తకంలో విహరిస్తోంది.

ఇప్పుడు అప్పారావు తండ్రి కూడా రాత్రి పొద్దుపోయేవరకూ నులక మంచంలో పక్కలు మారుస్తూ తల బద్దలుకొట్టుకోవడం లేదు. శివాలయంలో గంజాయి దమ్ము కలిగిస్తున్న భక్తిపారవశ్యంతో కీర్తనలు పాడుకుంటున్నాడు.

అప్పారావు తల్లి నుదుటన తెలకపిండి ఒడియమంత బొట్టు దిద్దుకొని, చిల్లులుపడిన పట్టుపంచె చుట్టబెట్టుకొని పెరట్లో 'తులసమ్మతల్లి' చుట్టూ ప్రదక్షిణలు చేస్తోంది. 'తల్లి మాలచ్చివే' ఎప్పటికైనా తనని ఒడ్డు చేరుస్తాదని ఆమె నమ్మకం.

అప్పారావు నూనూగు మీసాల నూత్న యవ్వనంలోకి అడుగుపెట్టేనాటికి ఇదీ అతని ఇంటి పరిస్థితి. పట్నం వెళ్ళి సినిమాలు చూసి పిందుకున్న జ్ఞానంతో ఆలోచించిన అప్పారావుకి - ఇంకోడి పొలం దున్నడం కంటే పట్నంపోయి చిన్నదో, చితకదో 'నౌకరీ' సంపాదించుకోడం మేలనిపించింది. సరిగ్గా అలాంటప్పుడే, పండుగకొచ్చిన పెద్ద రైతు అల్లుడు పరమశివంతో పరిచయం అయింది.

పరమశివం ఖరగ్‌పూర్‌లో రైలు పెట్టెల కార్ఖానాలో ఉద్యోగి. మామ గారింటి మంచి అప్పనంగా వచ్చిన ఆవు నెయ్యి, జీడిపప్పు ఇచ్చి ఆఫీసర్లతో సంపాదించుకొన్న చనువుతో, తనకు తెలిసినవార్ని 'కాజువల్ లేబర్లు'గా, కళాసీలుగా ఉద్యోగాలేయిస్తుంటాడు. పార్టీల దగ్గర పుచ్చుకొన్న లంచాల్ని ఆఫీసర్లకి ఏ విధమైన రిస్కు లేకుండా వాళ్ళ ఎకౌంట్‌లలో జమ కడుతున్నందుకు అతనికి కమిషన్ కూడా వుంటుంది.

అప్పారావు పోరు పడలేక అతని తండ్రి పరమశివంతో ప్రైవేట్‌గా మాట్లాడి, తనకాలో వున్న పొలాన్ని అమ్మేసి వడ్డీకి పోగా మిగిలిన మొత్తాన్ని అప్పారావు చేతుల్ని పరమశివం చేతుల్లో పెట్టాడు.

ఆర్నెల్లు తిరక్కుండానే అప్పారావు ఖరగ్‌పూర్‌లో టెంపరరీ కళాసీగా చేరిపోవడంతో అతని కుటుంబం మొత్తం గొడ్డూ గొంపా అమ్ముకుని వున్న పల్లె

> 'పవర్ హౌస్'లో పవర్‌లో వున్నవాళ్ళు పనిచేయకపోయినాసరే వాళ్ళ 'హౌస్'లో పగలే వెన్నెల! వాళ్ళకు యీ జగమే ఊయెల! బొగ్గు బతుకుల రేకుల షెడ్డు గూళ్ళలో గూడు కట్టిన చీకటి గోడు. అక్కడ పవర్‌ని 'కట్' చేసేవాళ్ళూ లేరు, ఇక్కడ 'పవర్ కట్'ని ఆపేవాళ్ళూ లేరు!




నాదిలేసి ఖరగ్‌పూర్ చేరుకున్నారు. రైల్వే క్రాసింగ్‌కి అవతల లేబర్ల షెడ్ల పక్కన మట్టిగోడలపై రేకు కప్పుతో ఓ కొంపేసుకున్నారు. అప్పారావు తల్లి మళ్ళీ కొత్త తులసిమొక్క నాటుకుంది.

దసరాకి గొట్టం ఫేంటుతో సొంత ఊరికెళ్ళిన అప్పారావుని చూసి ఎంతైనా 'అదుట్టమంతుడు' అనుకున్నారు ఊరివాళ్ళు. కాఫీకొట్టు ఈరిగాడు పరమశివానికి కమిషనిచ్చి అతనిచే అప్పారావుని, తన కూతుర్ని మనువాడ్డానికి ఒప్పించాడు. పరమశివం అప్పారావుకి కూడా కట్నంతోపాటు సైకిలూ, వాచీ ఇప్పించాడు. పవర్ హౌస్‌లో బొగ్గులు మోసే ఖలాసీగా పర్మనెంట్ అయ్యే నాటికి తండ్రి కూడా అయ్యాడు అప్పారావు.

నెత్తికెక్కి కూర్చున్న ఇన్ని బాధ్యతల బరువు తెలీకుండా వుండాలంటే తట్ట బరువు మోయడం తప్పనిసరి. అటువంటి గత్యంతరం లేని పరిస్థితిలోంచే తట్టెత్తుకోడానికి కావలసిన సత్తువొచ్చింది. కండల్లోంచి కాదు. మొదట్లో అతనికా పని చాలా కష్టమనిపించేది. ట్రిప్పుకి ముప్పై, నలభై తట్టల లెక్క ఏడెనిమిది ట్రిప్పులు బాయిలర్ లోడ్ చేసేక, ఇంటికెళ్ళడానికి కాళ్ళూ, చేతులు భుజాన వేసుకుపోవలసివచ్చేది. కాలిపడిన బొగ్గును బయటకు లాగే డ్యూటీ పడిన రోజు శరీరం కాల్చిన కబాబ్ పుల్లలా మాడిపోయేది. నైట్ డ్యూటీలో ప్రపంచమంతా ప్రశాంతంగా నిద్రపోతున్న తరుణం, నెత్తిపై తట్ట కంటే కంటి రెప్పపై నిద్రే బరువుగా తోచేది అలసిన శరీరానికి. క్రమంగా కాయం కష్టానికి అలవడ్డంతో తట్ట తేలికయింది. మనసుకి కావలసిన ధైర్యం కలిగించాడు 'గాలి కవి'. గాలికవి అసలు పేరు రాజులు. బాయిలర్లకు గాలి సరఫరా చూడ్డం అతని వృత్తి. అతనూ ఒకప్పుడు బొగ్గుల ఖలాసీగా పనిచేసినవాడే. అప్పుడతను కవిత్వం రాసేవాడు. కవిత్వానికి ప్రయోజనం వుండితీరాలని నమ్మేవాడు. తన జీవితంలోని కష్టాన్నంతా కుమ్మరించి రాసిన 'చీకట్లో కాలిపోతున్న వెలుగు' కవితని 'పురుడు' అన్న పత్రిక అతని ఫోటోతో సహా అచ్చేసింది. అది చూసిన తెలుగు ఆఫీసరు భార్య ఆంధ్ర మహిళా సంఘం వార్షికోత్సవానికి మహిళల నాటకం రాసిపెట్టమంది. నాటకంలో ఒక గొప్ప విప్లవకారిణి పాత్ర పెట్టి, అది ఆమె గురించే ప్రత్యేకంగా రూపొందించానని ఒప్పించి ఆమెతో వేయించాడు రాజులు. నాటకం వేసొచ్చిన రాత్రి రాజుల్ని ప్రమోట్ చేయమని ఆర్డరు వేసింది ఆఫీసర్ భార్య. ''యూనియన్ ఒప్పుకోదేమో...'' అంటూ నసిగాడు ఆఫీసరు. అది నేను చూసుకుంటానంది. చూసుకుంది. రాజులు ఎయిర్‌వాల్ ఆపరేటరయ్యాడు. దాంతో సాహిత్య ప్రయోజనం సిద్ధాంతాన్ని మరింత దృఢంగా నమ్మసాగేడు. వృత్తిలో బరువు తగ్గి గాలాడ్డంతో కవిత్వపు హోరు పెరిగింది. 'గాలి కవి'గా నలుగురి నోట్లో నానిపోయేడు.

తన బతుకిలా భారమైపోయిందని బాధపడే అప్పారావుని చూసి 'గాలి కవి' అతనికి గీతోపదేశం చేశాడు. ''చూడప్పారావూ! చికెన్ పులావు తిన్నోడి దిక్కు
చూసి చింతపడేకంటే, చద్దన్నానికి కూడా నోచుకోనోడి దిక్కు చూసి తృప్తి చెందాల... ఈ బొగ్గులు చూడు – భూమిలోంచి తవ్వి తీస్తారిట్నే. భూమిలోకి దూరి బొగ్గు తవ్వడంతోనే బుగ్గయిపోతాది ఆల్ల బతుకు – ఆల్లకి నీలాగ పక్కా నౌకిరీ లేదు, రిటైర్‌మెంట్ లేదు, పింఛను లేదు ... ఇరుకు సందుల్లోకి దూరి తవ్వడానికి తమ పిల్లల్ని కూడా పన్లోపెడ్తారు. ఆల్లకంటే నువ్వెంతో తక్‌దీర్ గలోడివి'' గాలి కవి బోధనతో గుల్లలోకి నత్త ఇమిడిపోయినట్టుగా 'కొయిలా ఖలాసీ' జీవితంలోకి అప్పారావు ఎడ్జెస్ట్ అయిపోయాడు.

* * *

ఆ వేళ అప్పారావు రోజూకంటే ఉత్సాహంగా వున్నాడు. మూడ్రోడ్డుల జంక్షన్‌లో పెద్ద బత్తీలా వెలిగిపోతోంది అతని మొహం. 'జోడీదారు' తట్టనింపి తలకెత్తడమే తడవు సర్రున దూసుకుపోయి ఇంకో తట్ట నింపకుండానే తిరిగొచ్చేస్తున్నాడు. అదే చివరి లోడు. ఈ సారి బాయిలర్ నింపేస్తే డ్యూటీ ముగిసిపోతుంది. ఆ తరువాత ఇంటికే. అయితే ఈరోజు అతను తిరిగి వెళ్ళేదిరోజూ వెళ్ళే క్రాసింగ్ అవతలున్న ఇంటికి కాదు ... ఖలాసీలకు కంపెనీ ఎలాట్ చేసిన కొత్త ఇంటికి.

ఆ కార్ఖానాలో ఖలాసీలు వేలకొలదీ వున్నా వారి కొరకు కేటాయించబడిన క్వార్టర్ల సంఖ్య మాత్రం వందల్లోనే వుంది. కంపెనీ పనికంటె కంపెనీ అధికార్ల స్వంత పనే ఎక్కువ శ్రద్ధతో చేసి, వారి మెప్పులు పొందేవారికీ, హౌసింగ్ శాఖ ఉద్యోగులకు ముడుపులు చెల్లించేవారికీ మాత్రమే అవి లభిస్తుంటాయి. క్వార్టర్ల ఎలాట్‌మెంట్ విషయంలో అవినీతిని అరికట్టాలని, పచ్చ జెండా యూనియనూ, ఎర్ర జెండా యూనియన్ ఉమ్మడిగా ఉద్యమించడంతో ప్రభుత్వం రెండు యూనియన్లనీ కాక్‌టైల్ చేసి వర్కర్లని రిప్రెజెంట్ చేసే క్వార్టర్ కమిటీని ఏర్పరిచింది. అప్పటి నుంచి ఆశ్రితజన పక్షపాతం రెండింతలుగా, ముడుపులు మొత్తం మూడింతలుగా అభివృద్ధి చెందింది.

క్రాసింగ్‌కవతల రేకు కప్పు కింద తలదాచుకుంటున్న అప్పారావు ఎలాగైనా కంపెనీ క్వార్టర్ సంపాదించాలని పట్టుపట్టి 'పరమశివం'తో కలిశాడు. పరమశివం అప్పారావుని క్వార్టర్ కమిటీ మెంబరొకరికి చూపించి 'మనవాడే' అని సర్టిఫికెట్ ఇచ్చాడు. అతను ''సరే చూద్దాం వస్తాండు'' అన్నాడు. ఆ తరువాత అతని యూనియన్ చేసే ప్రతీ 'డెమాన్‌స్ట్రేషన్'లో జెండా పట్టుకుని, అర్థంకాకపోయినా, నోరు తిరక్కపోయినా వాళ్ళు చెప్పే స్లోగన్స్ ఇస్తూ తిరిగాడు. అతను అడిగిన చందాలన్నీ ఇస్తూ తిరిగి రసీదులడగలేదు. ఓ రోజు

# తెలుగు రుబాయీలు - తిరుమల శ్రీనివాసాచార్య

— హైదరాబాదు- ఆం.ప్ర

సలిలముంటే తరగలకేం తక్కువ ?
మబ్బులుంటే మెరపులకేం తక్కువ ?
విద్యుత్తొకటుంటే మరి వెలుగే వెలుగు !
ప్రతిభ ఉంటే సృష్టికి ఏం తక్కువ ?

*

తెలుగు గుండెలో దూకే జలపాతం
తెలుగు నాల్కపై కరిగే నవనీతం
అన్నా ! పోతన్నా ! అది ఏమిటో తెలుసా ?
తెలుగులోన వ్రాసిన నీ భాగవతం.

*

నిన్నుగని పులకించిం దీబమ్మెర
నిన్ను తాకి పులకించిం దీతెమ్మెర
ఆంధ్రామరభాషల్లో పోతనా !
అందరినీ మెప్పించుట నీ సొమ్మర !

*

నీ శబ్దంలో ఉన్నది కవితావ్యూహం
నీ హృదయంలో ఉన్నది తీరని దాహం
పోతనా ! నీ పద్యం రాని తెలుగువాడు
కలడు కలండంటే - అది సందేహం.

*

అందాలను చందాలను గుప్పించావు
అందరినీ ఎంతెంతో మెప్పించావు
నీభక్తిని చాటుటకే పోతన్నా !
రాముణ్ణే తెలుగుకవిగ రప్పించావు.

*

ప్రహ్లాదుని భక్తిలోను నీవేలే
గజరాజు ఆర్తిలోను నీవేలే
వామన సంవృద్ధివోలె అంతంతై
పోతనా! పెరిగిన కవి నీవేలే.

*

తేనె, పంచదార, పండ్లు, పాలున్నా
సుగంధాలు మరందాలు ఎన్నున్నా
నీ కవితామాధురులను పోతన్నా!
దేనితోను పోల్చలేకపోతున్నా.

*

వస్తుంది వెలుగు మనకు పైనుంచే
వస్తుంది నీరు మనకు పైనుంచే
నీటిధార పారేది దిగువకే
నీతి అమలు జరగాలి పైనుంచే.

*

ఈ దేశం నా బడి
హిమాలయం నా గుడి
కొండవాగు నైపోతా
కోటి ఏళ్ళ తరబడి.

*

ఉత్తరాన హిమాలయం ఉన్నది
దక్షిణాన పెనుసంద్రం ఉన్నది
వీటి నడుమ వికసించిన నా దేశం
ఎగురుతున్న జెండాలో ఉన్నది.

*

పదవీ వ్యామోహాలను నిర్జించండి
చీట్లాటలు పోట్లాటలు వర్జించండి
దారిద్ర్య హిరణ్యకశిపుడేడీ అంటూ
వీరనారసింహులై గర్జించండి.

*

భువిమీదికి దిగుతారు సురలంతా
దివికి ఆశపడతారు నరులంతా
ఈ లోకం ఆ లోకానికి కొత్త
కొత్తదనం కోసమె గద పరుగంతా.

*

లోలోపలి చీకట్లను చంపేస్తాయి
స్వర్గాలను భూమిపైకి దింపేస్తాయి
వాడిపోని పువ్వులురా గ్రంథాలు!
తరతరాల పరిమళాలు నింపేస్తాయి.

*

పల్లవాన్ని బల్లెంగా మలిచేస్తుంది
కన్నీటిని ఖడ్గంగా మలిచేస్తుంది
లోకంలో ఒకే ఒకటి-పుస్తకమే
జడతను విప్లవంగా మలిచేస్తుంది.

*

అర్ధరాత్రి సూర్యుణ్ని చూడాలంటే
అమవస నిశిలో శశిని చూడాలంటే
గ్రంథాలయమునకు వెళ్ళిపోవాలి
ఎడారిలో సెలయేటిని చూడాలంటే.

*

మాట్లాడే పక్షులను చూడాలంటే
పరుగెత్తే వృక్షాలను చూడాలంటే
గ్రంథాలయమునకు వెళ్ళిపోవాలి
పాడే నక్షత్రాలను చూడాలంటే

*

అతని ఇంటికి బరువైన జేబుతో వెళ్ళి తన ఇరుకింటి ఇక్కట్ల గురించి మొరపెట్టుకున్నాడు. ఇంకో రోజు అటుగా వెడుతున్న మెంబర్ని పిలిచి ఇంటికి తీసుకెళ్ళి టీ, టిఫెన్లు పెట్టి "ఇలాంటి ఇంటిలో పెళ్ళికావలసిన ఆడపిల్లలతో ఎంత కష్టమో చూడండి సార్" అన్నాడు. మెంబరు ఇంటికంటే అప్పారావు అక్కచెల్లెళ్ళనే ఎక్కువ పరీక్షగా చూశాడు.

చివరికి అప్పారావు చేతికి క్వార్టర్ అలాట్‌మెంట్ పేపరందింది. బంపర్ లాట్రీ ప్రైజందుకున్నవాడిలా అతన్ని అభినందించారు జోడీదారులు, లోన అసూయపడుతూనే.

ఇంటందరూ రిక్షాలలో వెళ్ళి ఇల్లు చూసుకున్నారు. పెద్ద గదితోపాటు ముందునో చిన్న గది, వెనక్కో చిన్న కిచెన్‌లాంటిది కూడా వున్నాయి. అన్నిటికంటే అప్పారావుని ఆనందపరిచిన విషయం ఆ ఇంటికి కరెంటుండడం. కంపెనీ మెయిన్ గదికే 'బత్తి' ఇచ్చినందుకు అతనేమంత చింతించలేదు. లాలా మేస్త్రీని పిలిచి అందరిలాగే ముందు గదికీ, వెనక గదికీ స్వంతంగా లైన్ తీసుకోవచ్చు అనుకున్నాడు. అప్పారావు భార్య "ముందు గదిలో మన మంచం వేసుకుందాం" అని భర్త చెవిలో చెప్పింది. పెరటివైపు దడి కట్టుకొని తులసికోట వేసుకోవచ్చని ప్లానేసుకొంది అప్పారావు తల్లి. పెద్ద గది కిటికీ విప్పితే మెయిన్ రోడ్డుపై వచ్చిపోయేవారు చక్కగా కనిపిస్తున్నారు. అక్కడ తన కుట్టుమిషను పెట్టుకోవాలని నిర్ణయించుకొంది చిన్నక్క. అప్పారావు తండ్రి స్వయంగా దగ్గరుండి సున్నం కొట్టించేడు. రిక్షాలు కట్టించి సామాన్లు చేరవేశాడు. ఆ రోజు మంచిదని అంతా కొత్త ఇంట్లోకి చేరిపోయి పాలు పొంగించారు. అప్పారావుని డ్యూటీ ముగిసేక కొత్తింటికే వచ్చీమని చెప్పారు.

అందుకే అప్పారావు ఆ వేళ అంత ఉత్సాహంగా వున్నాడు. ఆఖరి తట్ట విసురుగా తిరగేసి తలకు కట్టిన గావంచా విప్పి ఒళ్ళు దులుపుకున్నాడు. అప్పటికే నైట్ షిఫ్ట్ ఖలాసీలు వచ్చి బొగ్గు మేటలపై కూర్చొని బీడీ దమ్ములు కొడుతున్నారు. అప్పారావు ఈల వేస్తూ కాళ్ళూ, చేతులు కడుక్కునేందుకు కొళాయి దగ్గరకెళ్ళి దాన్ని తిప్పాడు. గరగరమని ఒకింత చప్పుడుచేసి నాలుగు కన్నీటి బొట్లు రాల్చింది కొళాయి. "[illegible]వ! దీవాలి" అని ఓ తిట్టుతో ఆ కార్యక్రమాన్ని ఉపసంహరించుకొని సైకిలెక్కి ఇంటిదారి పట్టేడు ఈల వేసుకుంటూ.

ఇల్లు చేరుకున్న అప్పారావు ఈలపాట ఆగిపోయింది. ద్వారం నుండీ, కిటికీల నుండీ వెలుగు చేతులు చాపి ఆహ్వానిస్తుందనుకున్న ఇల్లు - చీకట్లో మునిగి పోయింది. సైకిల్ స్టాండేసి ఇంట్లో అడుగుపెట్టాడు అప్పారావు. లోన చీకటి. భార్య ఏడుస్తున్న కొడుకుపై విసుక్కుంటోంది. "లైటేటయిందే" అంటూ తడుముకుంటూ వెళ్ళి స్విచ్చిని టక్‌టక్ లాడించేడు. "లైటూ లేదూ... పల్లకాడూ లేదు... పందేల నుంచీ ఎలగే లేదు..." విసుగు నిండిన భార్య జవాబు వినిపించింది.

అప్పారావు అయోమయంగా పైకొచ్చాడు. రిటైర్ అయినాక కంపెనీ నుంచీ, కోడలొచ్చాక ఇంటి నుంచీ గెంటబడి అరుగు మీదే కాలక్షేపం చేస్తున్న పక్కింటి ముసలాడ్ని విషయం కనుక్కున్నాడు.

ముసిలాడు దగ్గొచ్చినంతగా నవ్వేడు... "ఒరే బేటా... కలబడి బత్తీలేయించుకోగానే కాదు, అయ్యేలగడానికి కరెంటుండాలి కరెంటు ... అదేటి మన కంపెనీ కాడ సాలినంత వుందేటి - లేదు... ముందు కంపెనీ పనిక్కావాల, కంపెనీ సాబ్‌లు, బడాబాబులు దర్జాగా బతకడానికి ఆలిల్లల్లో బోల్డు బోల్డు కావాల కరెంటు ... ఒక్క పిటం కూడా బందవడానికి ఈలు లేదు ... ఆపైన మిగిలితే మన లేబర్ కాలనీకి, లేకపోతే పవర్ కట్. కరెంట్ కరువంతా మన కాలనీయే భరించాలి" పణగడానికి విషయం దొరికిన ముసిలోడు మరి ఆగడం లేదు.

అప్పారావు నీరసంగా ఇంట్లోకి తిరిగొచ్చాడు. అంతవరకూ పాత సామాన్ల బుట్టలో పడేసిన లాంతరు కోసం వెతుకుతున్న అప్పారావు పెళ్ళాం ... అది చేతికి తగలడంతో "ఇదిగో ఇదెలిగించు" అని కేకేసింది. ఇక అవసరం పడదని పడేయడంతో చిమ్నీ పగిలిపోయింది. అప్పారావు లాంతరు ఆడించి చూసి కాస్త నూనె వుందని నిర్ధారించుకున్నాడు. ఒత్తి సరిచేసి అగ్గిపుల్ల గీశాడు. భగ్గున మండింది అగ్గిపుల్ల. లాంతరు ముట్టించి అగ్గిపుల్ల విసిరేశాడు. ఒక్క క్షణం వెలిగి కన్ను మూసింది. అంతే... అగ్గిపుల్లలు వెలిగిస్తాయి, వెలగవు. ●

PROFESSIONAL QUALITY CONVERSION OF VIDEO CASSETTE THROUGH:

**DIGITAL SYSTEM**

PAL to NTSC, NTSC to PAL, SECAM to NTSC, VHS, BETA, U-MATIC (3/4")

ASK FOR BELANI

**R.K. VIDEO DUB, INC.**

60-15 ROOSEVELT AVE., WOODSIDE, N.Y. 11377
(718) 639-2881 • (1-800) 851-8514

We have made it more convenient for you now. Just drop off your tape at SAM & RAJ in Jackson Heights. We will collect it, convert it and leave it at SAM & RAJ for you to pick up.



DIGITAL COMPUTERIZED MACHINE

ASK FOR LILU **SAM AND RAJ (718) 803-1013**

WE DO VIDEO COVERAGE OF WEDDINGS
$35 — ½ Hour (min. 3 Hrs.)

***SPECIAL OFFER***

**GET $5 OFF**

Regular Price of $39.95 per tape up to 3 hours
WITH THIS COUPON

(Limit 1 coupon per conversion. Offer expires 7/31/88.)

EXTRA COPY $15 ONLY

## LAKSHMI PALACE

*********************************

HOUSE OF QUALITY PRODUCTS
103 ROUTE 46 WEST, FAIRFIELD, NJ 07006
NEAR THE PARKING LOT OF DISCOUNT LIQUOR

- ★ SAREES
- ★ GROCERIES
- ★ COSTUME JEWELREY & SEMI-PRECIOUS STONES
- ★ 110 / 220 VOLTS SMALL APPLIANCES

VIDEO MOVIE RENTAL IN HINDI, TELUGU, TAMIL,MALAYALAM, KANNADA, PUNJABI, GUJRATI & BENGALI

VIDEO RENTAL OF MOVIES BY MAIL

24 kt GOLD BARS, BANGLES, COINS & CHAINS

STORE HOURS: WEEKDAYS 5 - 8 P.M., SAT. 12 - 6 P.M.
SUN. 12 - 5 P.M

(201) 227-3564

## Livingston Pediatrics

(Limited to infants, children & adolescents)

RAMALAKSHMI YERRAMILLI M.D.

*****************************************
VISIT OUR NEW OFFICE IN EAST BRUNSWICK, NJ
*****************************************

BY APPOINTMENT

| | |
|---|---|
| 345 LIVINGSTON AVE. | 85 BRUNSWICK WOOD DR. |
| NEW BRUNSIWCK | EAST BRUNSWICK |
| NJ 08901 | NJ 08816 |
| (201) 246-7171 | (201) 238-6644 |

WEEKEND AND EVENING HOURS AVAILABLE

## KAMALA ENTERPRISES

INDIAN GROCERY STORE

(ROUTE 27)
251 FRENCH STREET
NEW BRUNSWICK, N.J.
08901

(201) 246-8262

Y.S. MURTHY

*Full line of Indo-Pak & West Indies Grocery
*Jewelry (Semi-Precious Stones, Crystals etc.
*Sarees, *Video Movies, Telugu, Tamil, Hindi, Malayalam, English - Rent from $1.00 a day
*Fresh Vegetables every week including

$$ CHECK SALE PRICES ON SELECTED ITEMS $$

OPEN SEVEN DAYS A WEEK
RAIN OR SHINE
STORE HOURS:
8:00 A.M. TO 8:30 P.M.




పాతికేళ్ళ వయసున్న బెంగాలీ అమ్మడు మాకు ఆఫీసులో హిందీ పాఠాలు చెప్పడానికి వచ్చింది. ఒకరోజు నేను వ్రాసిన పది వాక్యాలు దిద్ది, లైనుకు రెండు తప్పులు చూపించి నన్ను గట్టిగా దులిపేసింది.

"భూమి స్త్రీ లింగం, ఆకాశం పుల్లింగం, కాగితం పుల్లింగం, కలం స్త్రీ లింగం, పాలు పుల్లింగం, చాయ్ (టీ) స్త్రీ లింగం. ప్రతీ నామవాచకమూ ఏ లింగమో తెలియకుండా వాక్యంలో ఉపయోగిస్తే క్రియా రూపం తప్పయి వాక్యం చెడిపోతుంది" అని కళ్ళు వింతగా తిప్పుతూ భయ పెట్టేసింది.'ఎంచక్కా తెనుగు భాషలో ఈ బాధ లేదు కదా! చాయ్, కాఫీ, రాయీ, రప్పా, అగ్గి పెట్టె, సబ్బుబిళ్ళా అన్నిటినీ ఒకే విధంగా గౌరవించ వచ్చు'అనుకున్నాను మనసులో.

ఆ సాయంత్రం ఇంటికి వచ్చాను. నా టేబుల్ మీద ఒక కార్డు వుంది. "అన్నీ సీరియస్ కథలే వ్రాయకపోతే కాస్త తేలిక కథలు వ్రాయకూడదా మాష్టారూ!" అని ముగించిన ఉత్తరంలో చివర "మీ అభిమాని -రత్నం" అని క్లుప్తంగా వుంది. నాకు వేడి టీ తెస్తూ నా భార్య రేవతి "మీ అభిమానుల్లో రత్నాలూ, మాణిక్యాలు వున్నట్లు నాకు తెలియదే మేష్టారూ" అని ఎదురైంది. కార్డు ఎక్కడ నుండి వచ్చిందో అని చూశాను. మా ఊరునుండే. తేలికగా నవ్వి "నేను మా ఊరి హైస్కూల్లో ఒక ఏడాది టీచరుగా వెలగబెట్టాను. రత్నం అంటే రత్నాకర్రావుగాడు. నా శిష్యుడు. వాడికి నేనంటే వెర్రి అభిమానం" అన్నాను. రేవతి నా మాట నమ్మిందో లేదో నాకు తెలియదు కానీ అప్పుడు నాకు స్ఫురించింది– తెనుగువాళ్ళు పెట్టుకునే పేర్లు కూడా కొన్ని ఏ లింగమో చెప్పకుండా తికమక పెడ్తాయని! పైడి తల్లి, నాయుడమ్మ, రత్నం ఇలాంటివే.

ఆ తరువాత ఏదో ఆఫీసు పని మీద మద్రాసులో రెండు రోజులూ, బొంబాయిలో మూడు రోజులూ వుండి హైదరాబాద్ వచ్చాను. మద్రాసులో ఒక రోజు సిటీ బస్సు ఎక్కి బస్సుకి ఎడమ వైపు వరుసలోని ఒక సీట్లో కూర్చున్నాను. నా వెనక వరుసలో ఒక మహిళ నన్ను వింతగా చూసింది. ఇంతలో కుడి వేపు వరుసలో కూర్చున్న ఒక పెద్దమనిషి అచ్చ తెలుగులో "మద్రాసుకి కొత్తవారులా వున్నారు. ఇటురండి. ఆ సీట్లు ఆడవారికి ప్రత్యేకం" అన్నాడు. ఈ అనుభవంతో నేను బొంబాయి వెళ్ళి సిటీ బస్సు ఎక్కినప్పుడు కాస్త సందేహించి నిలబడ్డాను. "దారి కడ్డుగా నిలబడడం దేనికీ- అక్కడ సీటు ఖాళీగా వుంది కూర్చోరాదూ" అన్నాడు కండక్టరు హిందీలో విసుగ్గా. ఆ ఖాళీ సీటు ప్రక్కనున్న స్త్రీని చూస్తూ బిక్కుబిక్కుమని సందేహిస్తూ కూర్చున్నాను. ఆమె స్నేహ పూర్వకంగా "మీది హైదరాబాద్ అనుకుంటాను. ఇక్కడ స్త్రీలకు ప్రత్యేకంగా సీట్లు లేవు" అని నా సందేహాన్ని అర్థం చేసుకొని నెమ్మదిగా చెప్పింది. ఆమెకు కృతజ్ఞత చెప్పుకుంటూ 'సెక్స్ ఈజ్ జాగ్రాఫికల్' అన్న బెర్ట్రండ్ రస్సెల్ వాక్యం జ్ఞాపకం చేసుకున్నాను. ఎందుకంటే హైదరాబాద్‌లో నేను పొరపాటునైనా మొదటి ఐదు వరుసల్లో కూర్చుని ఎరగను. కాసేంత పరాకుపడి ఖాళీగా వుందని కూర్చుంటే ఏ కాలేజీ అమ్మాయో తరువాత నిలబెట్టి క్లాసు తీసుకుంటుంది. లేదా ఏ ఇన్‌స్పెక్టరో వచ్చి బస్సు దింపి ఫైన్ కట్టిస్తాడు.

ఇలా వుండగా మొన్న ఆటోల స్ట్రైక్ రోజునే నా మరదలు రాకరాక భాగ్యనగరం చూస్తానని వచ్చింది. నేనూ, రేవతీ సిటీ బస్సు ఎక్కించి నాంపల్లి నుండి ఇంటికి తీసుకుని వస్తున్నాం. బస్సు రద్దీగా వున్నా లేడీస్ సీట్లున్న ఒక వరుసలో కిటికీ దగ్గర ఒక శాల్తీ మాత్రమే తలనిండా పూలు ముడుచుకుని కూర్చుంది. ప్రక్కన రెండు సీట్లు ఖాళీగా వున్నాయి. వెంటనే రేవతినీ, మరదల్నీ కూర్చోమని అన్నాను. వాళ్ళు కూర్చోబోయి సందేహించి ముసి ముసి నవ్వులతో నిలుచుండి పోయారు. నాకు చిరాకు వేసింది. పోనీ ఇంకెవ్వరూ కూడా కూర్చోరెందుకూ అన్న అనుమానంతో అటు నిశితంగా చూశాను. సీటులో కూర్చున్న శాల్తీ [illegible] తగా సిగరెట్ తాగుతున్నాది (డు). అప్పుడర్థమైంది ఆడా మగా కూడా ఆ వ్యక్తిని ఎందుకు అంతగా గౌరవిస్తున్నారో. హిందీ పాఠం గుర్తుకు వచ్చింది.

ఆర్.టీ.సీ. నియమావళిలో ఈ శాల్తీ ఏ వర్గానికి చెందుతుందో మరి! "చూడవలసిన వింతల్లో ఒకటి నా చెల్లెలు మొదటి రోజే చూసేసింది" అన్నది రేవతి బస్సు దిగుతూ నా చెవిలో.

●

సాహిత్యం కేవలం మనోరంజనానికే పరిమితంగా వున్నంత వరకు, జోల పాటలు పాడి నిద్రపుచ్చడానికి ప్రయత్నించినంత వరకు కన్నీళ్ళు ప్రవహింపచేసి హృదయాన్ని తేలికపరచగలిగినంత వరకు క్రియాశక్తి అవసరం వుండదు. అది ఒక ఉన్మాదం లాంటిది. అయితే దాని ఫలితం మరొకరు అనుభవిస్తారు. కాని మనము సాహిత్యం కేవలం మనోరంజనానికి, విలాసానికి అని అనుకోవడం లేదు. మన గీటురాయి మీద సాహిత్యానికి మెరుగు పెట్టాలి. దానిలో ఉన్నత భావాలు, స్వతంత్ర ఆలోచనలు, సౌందర్యారాధన, ఆత్మవికాసము, జీవితపు యదార్థ ఘటనలు నిండి వుంటాయి. అవే మనలో ఉత్తేజాన్ని, సంఘర్షణలను, ఆదర్శాలను సృష్టించుతాయి. అవి ఎప్పుడూ మనలను నిద్రింప చేయడానికి ప్రయత్నించకూడదు. అసలు ఎక్కువగా నిద్రించడము మృత్యువుతో సమానము కదా!

— ప్రేమ్‌చంద్

సేకరణ: తవుటు నాగభూషణం

# కొత్తకాపరం

## విజయశ్రీ

ప్రసాదు గారింట్లో ఈవేళ పార్టీ. ఏడున్నరకల్లా గెస్టులందరు వచ్చేస్తే బాగుంటుందని రెండుసార్లు పిలిచి చెప్పింది ప్రసాదుగారిభార్య వసుంధర. కుమార్ ఇంకా ఇంటికి రాలేదు. రాధ మరొకసారి చూసింది డిజిటల్‌క్లాక్‌కేసి. అప్పుడే ఆరునలభై అయింది. రాధకి పిల్లలని తీసుకెడదామా వద్దా అని సంకోచం కలిగింది. శ్యామలగారికి ఫోనుచేసింది.

"ఈవేళ పార్టీకి పిల్లలని తీసుకురావచ్చునా, శ్యామలగారూ?" అని నెమ్మదిగా అడిగింది.

"ఏమిటమ్మా రాధమ్మతల్లీ నీకిలాంటి అనుమానాలు వచ్చాయి. వాళ్ళింట్లో పార్టీలకి ఇంటిల్లపాదిని పిలుస్తారు ఎప్పుడూను." అంటూ గుక్క తిప్పుకోకుండా జవాబిచ్చిందావిడ.

"సర్‌ప్రైజ్ యానివర్సరీపార్టీ గదా. అందరూ పిల్లల్ని తీసుకొస్తారో లేదో అని అనుమానం వచ్చింది."

"మీపిల్లలు బంగారుబొమ్మలు. అనుమానాలు మానేసి తీసుకురండి. నేనింకాషాపింగ్‌కి వెళ్ళాలమ్మా.ఏదయినా గిఫ్టు పట్టుకెళ్ళకపోతే బాగుంటుందా మరి."అంటూ ఫోనుపెట్టేసింది అదృష్టవశాత్తు. ఖాళీగాఉంటే ఒకగంటసేపయినా వదలకుండా మాట్లాడేది.

ప్రసాదుగారింట్లో పార్టీలకి వెళ్ళడంఅంటేనే కుమార్‌కి ఎంతోనిరుత్సాహం పుట్టుకొస్తుంది. వాళ్ళు పిలిచే గెస్టులెవరూ టైముకి రారు. తీరావచ్చాక గబగబ తిండితినేసి బేసిమెంటులోకి వెళ్ళిపోయి పేకాట మొదలెడతారు. అందుకనే వాళ్ళింట్లో పార్టీ అనగానే ఏదోవంకపెట్టి తప్పించుకోటానికి ప్రయత్నిస్తాడు. ఈసారి రాధ గట్టిగాచెప్పింది,"ఎలాగోలాగ వీలుచేసుకుని వెళ్ళి కాస్సేపు కూర్చుని వచ్చేద్దాం. ఇది స్పెషలకేషన్" అని.

కారువచ్చి ఆగినచప్పుడయింది. కిశోర్ గబగబవెళ్ళి గరాజ్ డోర్ తెరిచాడు. బ్రీఫ్‌కేస్‌పట్టుకుని కిచెన్‌లోకి ప్రవేసిస్తూనే 'రాధా' అని పిలిచాడు. "మామీ ఫోనులో ఉంది" అన్నాడు వెనకాలే నడుస్తూ కిశోర్. "వేర్ ఆర్ మైస్టాంప్సు డాడీ?" అడిగాడు వెంటనే.

" ఓ...ఐయామ్ సారీ, రేపుపట్టుకొస్తాను" అన్నాడు ముందుకి నడుస్తూ. డాడీ మాటవినగానే సురేఖ పరుగెత్తుకు వచ్చింది తనకి స్కూల్‌లో ఈవేళ యిచ్చిన గుడ్‌సిటిజన్ షిప్ యవార్డు చూపిస్తూ. ఆ సర్టిఫికేట్ పూర్తిగాచదివి ఒకసారి సురేఖకేసిచూసి చిరునవ్వునవ్వి "దటీజ్ వెరీగుడ్" అన్నాడు.

"ఎన్నియవార్డులు వస్తే అన్ని సర్‌ప్రైజులు ఇస్తానన్నావుగా, జాపకంఉంచుకో. ఇదిమొదటిబాకీ."ఒకే ఒకే అంటూ డెన్‌లోంచి కారిడార్‌లోకి నడిచి బెడ్‌రూమ్‌కేసి తిరిగాడు. ఓరగిలా తీసిఉన్న తలుపుతోసుకుంటూ ముందుతలదూర్చి ఇటూఅటూచూశాడు.గోడవైపుతిరిగి చీరకట్టుకోటానికి సిద్ధమవుతున్నరాధ ఉలిక్కిపడి వెనక్కితిరిగిచూసి, "యూస్కేర్డ్‌మి. యూ ఆల్వేవ్స్ డూదట్" అంటూపక్కనున్న బాత్‌రూమ్‌లోకి చటుక్కున వెళ్ళి తలుపు వేసుకుంది. నవ్వుకుంటూ లోపలికిప్రవేశించాడు కుమార్. "ఫోనులో ఎవరితోటో మాట్లాడుతున్నావని చెప్పాడుకిశోర్" అన్నాడుగట్టిగా రాధకి వినిపించేలా.

"అవును, ఇప్పుడే సుమిత్ర పిలిచింది. కొంచం త్వరగా రమ్మనమని."

"పిల్లలని వాళ్ళింటిదగ్గర వదులుతున్నామా?"

"లేదు వాళ్ళుకూడా పార్టీకి వస్తున్నారుట."

"మధ్యాహ్నం కాంతారావుతో మాట్లాడాను పార్టీకి వస్తున్నట్లు చెప్పలేదే"

* * * * * *

కాంతారావు ఇండియావెళ్ళి పెళ్ళిచేసుకొచ్చి ఏడాది అయింది.వెళ్ళముందు అక్కడపేపర్లలో ప్రకటనలు వేయించుకున్నాడు తనకి పెళ్ళికూతురుకావాలని. ఆమెతల్లితండ్రులు ఈసంబంధంకంటె మంచిది మరొకటి దొరకదని అతని కోరికలన్నీతీర్చి పెళ్ళికి ఒప్పుకున్నారు.కట్నం పేర కాకపోయినా బహుమతులరూపంలో అత్తవారిదగ్గరనుంచి చాలాముట్టాయి. రాధ,కుమార్ల సంసారం చూస్తే సుమిత్రకి ఎంతో ముచ్చటవేసింది. రాధతో స్నేహం చేసుకుంది. ఏదోమిషతో అస్తమానూరాధతో ఫోనులోమాట్లాడుతోఉంటుంది.

* * * * * *

కాంతారావుఎపార్టుమెంటుముందు కారుఆపి ఇంజనుఆపకుండా సీటుబెల్టు వదలించుకుని బయటకుకాలుపెడుతున్నకుమార్‌ని కూతురుసురేఖ మందలించింది,"పార్కింగ్ బ్రేక్‌వెయ్యండి డాడీ" అంటూ. బ్రేక్‌నొక్కి, డోర్ శ్లామ్ చేసి రెండుగంతులేసి గుమ్మందగ్గర నిలబడి డోర్‌బెల్ కొట్టాడు. తలుపుతెరిచి కాంతారావు, "ఒన్‌మినిట్, వుయార్ ఆల్మోస్టురెడీ" అని మళ్ళీలోపలికివెళ్ళాడు.ఒకనిమిషంతపటాయించి కుమార్‌వచ్చి కారులో కూర్చున్నాడు. మరోనిమిషంలో కాంతారావు, సుమిత్ర వచ్చారు. ఖాళీగాఉన్న ఫ్రంటుసీటులో కూర్చున్నాడు కాంతారావు. వెనుకసీటులోకూర్చున్నరాధ తనవైపుడోర్ తెరిచి సుమిత్రకి చోటుచూపిస్తూసైగచేసింది.సుమిత్ర కారులోకి ప్రవేసిస్తూంటేరాధకళ్ళపడింది ఆమె మెడమీద ఎర్రగా కందినమచ్చ.మరొకరెండునిమిషాలలోకారుఎపార్టుమెంటుకాంప్లెక్సు వదలి హైవేమీదకి జేరింది. ఈమధ్యనేకొత్తగాకొన్నమెర్సిడెస్ నిశ్శబ్దంగా నడుస్తోంది.

చివరికి పట్టలేక అడిగింది రాధ, "అదేమిటిసుమిత్రా మెడమీద అంతఎర్రగాకందింది నీకు. ఎలర్జీ ఏమయినా వుందా?" వెనక్కితిరిగిచూశాడు వెంటనే సుమిత్రకేసికాంతారావు.

అతనికేసిచూస్తూ,"ఏమీలేదు,ఎందుకలాఅయిందోతెలీదు" అంది సుమిత్ర.

"మరి మీడాక్టరుని పిలిచి అడక్కపోయావా?"అంది రాధ. ఈసంభాషణవింటున్న కుమార్ కాంతారావు కేసితిరిగి, "మీకు ఫామిలీడాక్టరు ఎవరయినా తెలుసా?" అనిఅడిగాడు. తన ప్రశ్నకివెంటనే సమాధానం యివ్వటానికి సందేహిస్తున్న కాంతారావుకేసి తిన్నగాచూసి,"లేకపోతే నాకుతెలిసినఎలర్జిస్టు

ఒకాయన ఉన్నాడు. మనఇండియనే. ఆయనఫోనునంబరు యిస్తాను.పిలవండి" అన్నాడు.

రాధ మరొకసారి గాయంలాకనిపిస్తున్న ఎర్రగాకందిన సుమిత్రమెడకేసిచూసింది. తన మనస్సులో అనేకరకాలఆలోచనలు బయలుదేరాయి. పైకి ఏమనాలో తెలియక నిశ్శబ్దంగా కూర్చుంది. కారు ఈలోపుగా ప్రసాదుగారింటిదగ్గర ఆగింది.

* * * * * *

పార్టీకివందమందికిపైగా వచ్చారు. తొమ్మిదింటికిభోజనాలవగానే కొంతమంది బేసుమెంటులో దుప్పట్లుపరిచేసి పేకాట ప్రారంభించారు. కుమార్ బేసిమెంటువైపు వెళ్ళలేదు. పైనబాల్కనీలో కబుర్లుచెబుతూ కూర్చున్నాడు.మధ్యలో కేక్‌కట్ చేస్తున్నాం అంటే పార్టీరూమ్‌లోకికాసేపువచ్చి మళ్ళీబాల్కనీలోకి వెళ్ళిపోయాడు. కాంతారావు పేకాటగ్రూపులో కలిసిపోయాడు.కేక్ తినడానికికూడా పైకిరాలేదు. సుమిత్ర రాధపక్కనే తిరుగుతూ గడిపేసింది. ఎవరయినా పలకరించినా ముక్తసరిగా జవాబిస్తూ తిరిగేసింది.

పదకొండుగంటలకి ఒకరి తర్వాత ఒకరు బైబైలు చెపుతూ వెళ్ళిపోవటం ప్రారంభించారు.రాధ బాల్కనీలోకి వెళ్ళి ఇకఇంటికెడదామన్నట్లు సంజ్ఞచేసింది. ప్రాణంలేచివచ్చినట్లు అమ్మయ్య అనుకుంటూ లేచాడు కుమార్.

సుమిత్రవైపు తిరిగి, "మీఆయన్ని పిలుస్తావావెడదాం" అంది రాధ.

"చెప్పానండి. తను ఇంకాకొంచంసేపు పేకాడి సత్యనారాయణ గారి కారులో వస్తారుట. మిమ్మలని నన్నుమాయింటిదగ్గర డ్రాపుచేసి వెళ్ళమన్నారు"అంది సుమిత్ర.

"నువ్వు మరి ఒంటరిగా ఉండగలవా సుమిత్రా రాత్రిపూట" అంది రాధ

"ఐడోంట్ థింక్ దట్ ఈజ్ ఎ గుడ్ ఐడియా. మనయింటికి తీసుకెడదాం సుమిత్రని ముందు. అతనువచ్చాకమనంతీసుకువెళ్ళి దిగబెడదాం."అన్నాడు కుమార్.

"సుమిత్రా ఈజ్ దట్ ఓకే" అని అడిగింది రాధ. ఆమె సరేనంది తలఊపుతూ. వెంటనే కుమార్ ఆవిషయం కాంతారావుతో చెప్పివచ్చాడు.ఈలోపుగా రాధ గుమ్మందగ్గర నిలబడ్డ వసుంధర, ప్రసాదులకి థాంక్యూ చెప్పి బైబై చెప్పింది.

* * * * * *

గరాజ్‌లోంచి కిచెన్‌డోర్‌ఓపెన్‌చేసుకుని ఒకరితర్వాతఒకరు లోపలికి ప్రవేశించారు. చిన్నపుచ్చుకున్న ముఖంతో కుమార్ కుటుంబంతోసహా సుమిత్ర లోపలికిఅడుగుపెట్టింది.ఎదురుగుండా కిచెన్‌టేబిల్‌మీద రెండురోజులక్రితం రాధ లైబ్రరీనుంచితెచ్చుకున్న "ది బెటర్ వైఫ్" అనే పుస్తకంమీద సుమిత్రకళ్ళు పడ్డాయి. క్షణంలో చెమ్మగిలిన ఆమెకళ్ళకేసి చూసినరాధ ఆమెబుజంమీదచెయ్యివేసి, "యూకెన్‌టెల్‌మి ఎనీథింగ్ యూవాంట్" అంటూ తనబెడ్‌రూములోకి తీసుకెళ్ళింది.

పిల్లలు పైకి వెళ్ళి నిద్రపోయారు. కుమార్ చాలాసేపు కాంతారావు ఫోనుచేస్తాడేమోనని వెయిట్‌చేసి సోఫాలో నిద్రపోయాడు. రాధ, సుమిత్రలు మాట్లాడుకుంటున్నగదిలో రాత్రితెల్లవార్లూ లైటువెలుగుతూనేవుంది. * * * * * * *

# జలపాతస్నానం

## జయప్రభ

కోమలం కాదు
మలయపవనరాగం కాదు
హాయికాదు ఆహ్లాదమూకాదు
అయినా ఆనందమే!!
శత్రువుతో ముఖాముఖీ తలపడినట్టు
మెరుపునీ మేరువునీ
ఉరుమునీ ఉద్రేకాన్నీ కౌగిటనదిమినట్టు
మేఘమై గర్జించినట్టు
మంచుయువకుడిని మోహించినట్టు
భూమిలా కంపించినట్టు
నీటివాలుని సవాలు చేసినట్టు
అది ఖడ్గచాలనం!
జలపాతస్నానం!
ఉచ్ఛ్వాస నిశ్వాసాలమధ్య
యౌవనోద్రేకం జలపాతస్నానం!!
కష్టించి పనిచేయటం జలపాతస్నానం!!
కొండలమధ్య
సూర్యుణ్ణిసైతం బంధించగల అడవులమధ్య
గుహాముఖాన చీకటిలోచందమామ జలపాతం!
కానీ కోమలం కాదు
మలయపవనరాగం కాదు
హాయి కాదు, ఆహ్లాదమూ కాదు
అయినా ఆనందమే!
శీతగాలి
సన్నగా శరీరాన్ని వణికిస్తూంటే
పైటని బిగదీసి చుట్టి
అమాంతం రెండు చేతులూ చాచి
ప్రియుని మెడచుట్టూ వేసినట్టు
ఆగని నీటివరదలో కలిసి
నేను నీరై .. నీరు నేనై
ప్రవహించటం!
విశ్వమోహనం!!
విశ్వమోహనం! అది ఖడ్గచాలనం!!
జలపాతస్నానం! జలపాతస్నానం!!




- **22 kt. GOLD SETS**

EXCLUSIVELY DESIGNED
With.

- Precious & Semi Precious Stones
- Ear Rings, Rings, Bangles,
- Bracelets, Pendants, etc.
- Both South & North Indian Designs.

**24 kt. GOLD BANGLES,**

- **CHAINS, COINS etc.**
- **PEARLS • CORAL**
- **JADE • GARNET**
- **CRYSTALS etc.**
- **FASHION JEWELRY SETS**

(Gold Plated) In Semi Precious Stones, For All Occasions.

**CORAL & JADE NOVELTY INC.**
80-35 159th STREET, JAMAICA N.Y. 11432
CALL SHANTA BHAT • 718-591-5154

# A Message From The Bank Non-Resident Indians Like To Call Their Own....

## Watch Your NRI Deposits In India Grow Fast With Our Highly Competitive Interest Rates!

EARN:

**Upto 17.92% Per Annum On Your Non-Resident Rupee (NRE) Deposits**
(Yield for a 5-year deposit with reinvestment plan)

**Upto 11.34% Per Annum On Foreign Currency Non-Resident (FCNR) Deposits**
(Yield for a 3-year deposit with reinvestment plan)

Your Deposits Are:

**REPATRIABLE.**
**FREE** of income tax and wealth tax in India.
**FREE** of gift tax for gifts to close relatives.

With our **Personalized Service** we can provide you with details on many more attractive schemes to suit your particular needs. Just contact any of our nearest overseas branches, or one of the 1900 branches in India.

**Current Effective FCNR Rates (In US$)**

| PERIOD | SIMPLE INTEREST | EFFECTIVE ANNUAL YIELD |
|---|---|---|
| 6 Months | 9.50% | 9.50% |
| 1 Year | 9.75% | 9.99% |
| 2 Years | 10.00% | 10.77% |
| 3 Years | 10.00% | 11.34% |

**बैंक ऑफ़ इंडिया**
(भारत सरकार का उपक्रम)

**Bank of India**
(Government of India Undertaking)

**HEAD OFFICE:** Express Towers, Nariman Point, Bombay 400021, India
**NEW YORK BRANCH:** 277 Park Avenue, New York, NY 10172 • (212) 753-6100
**SAN FRANCISCO AGENCY:** 555 California Street, Suite #4444, San Francisco, CA 94104 • (415) 956-6326
**WEST INDIES BRANCH:** P.O. Box 694, Grand Cayman, Cayman Islands, West Indies

FOR FDIC INSURED LOCAL DEPOSITS & NON-RESIDENT INDIAN DEPOSITS
PLEASE CALL OUR TOLL-FREE NO: **1-800-232-2828**

**M9009122:** Telugu Dravida parents invite alliance from Tall, good looking, well educated Non-Bharadwajasa Gotra girls fro their son, 28 yrs. 5'11 1/2", finishing Ph.D. in Computer Sciences by Dec. 90 at Cambridge and would be working in US. Please call sister at (516) 331-6562

**F9009162:** For A Telugu Brahmin Girl, 38 yrs. 5'4", PR, never married, well educated and employed as a soft ware developer from well settled men. Pl.w.r.t. to the following address.

**F9001172:** Suitable immigrant or citizen boy needed for fair, traditional Telugu Girl, 20, in pre-med. Caste no bar. Pl. Contact (415) 956-9757.

******************************

Matrimonial Enquiries & Info. TFAS-MS, 1 Woodlake Dr. Piscataway, NJ 08854. When responding to this address please respond with particulars of the respondent so that we can forward them to the advertiser. **Please note that neither TFAS, Telugu Jyothi nor any of its members are responsible for any consequences resulting out of this column.**

******************************

PR=Permanent Resident
CT=Citizen of US

------------------------------

For Members of TFAS, the matrimonial ad will appear for three times only. If they would like us to continue the ad for 3 more times a written request is to be made. For non-members, the ad donation is $5/per insert.

******************************

## ధూమపానం:

మీ భారతంలో స్త్రీలు
సిగరెట్లు కాల్చరా!
అని అడిగి, లేదంటే
వెక్కిర్వ పోతున్నారా?
కాల్చకేం! మాదేశపు స్త్రీలు
చుట్టను నోటిలో
పెట్టుకుని పొగవదిలెదరు
మీకు చేతవచ్చునా?
అని నేను ప్రశ్నించగా
ఓమ్మో! మాకొద్దు ఆ
ప్రగతి
చెప్పకు ఆ సంగతి
అన్నాడా మిత్రుడు..

—— సిరా

FLUSHING, N.Y.




## మంచుశిల

నువ్వొక శిలవనుకుని
నిన్నొక శిల్పంగా మార్చుదామనుకున్నా
కానీ,
ఇప్పుడే తెలుసుకున్నా
నువ్వొక
"మంచుశిల"వని.

—కురుమద్దాలి పద్మావతి





# ప్రేక్షకులను అలరించిన జ్యోత్స్న నృత్యం

(ఆంధ్ర జ్యోతి) - ఆగష్టు 13, 1990

ఏ కళ పరమార్థమైనా ఆ దేవదేవుని స్తుతించడమే అన్న సూక్తిని అక్షరాలా నిజం చేసి రసికుల చేత భేష్ అనిపించుకోగా పామర ప్రేక్షకుల చేత సెహభాష్ అనిపించుకున్న ఘనత చిరు ప్రాయపు నృత్యకారిణి కుమారి జ్యోత్స్న సోమయాజులకి లభించింది.

అమెరికా కొలరాడోస్ప్రింగ్స్‌లో స్థిరపడే సంపతిరావు సోమయాజులు-శ్రీమతి శైలజల ముద్దుల తనయ కుమారి జ్యోత్స్న ప్రస్తుతం పదవ తరగతి చదువుతోంది. పద్మశ్రీ రాజా రెడ్డి-రాధారెడ్డిల వద్ద నృత్యాన్ని అభ్యసించిన కుమారి జ్యోత్స్న 'రంగప్రవేశం' పేరిట ఇచ్చిన స్టేజ్ నృత్య ప్రదర్శన ఎంతో అద్భుతంగా ఎటువంటి తొట్రుపాటులు లేకుండా సజావుగా సాఫీగా సాగి ప్రేక్షకులను రంజింప చేసింది.

ఆదితాళం-గౌళరాగంలో ప్రారంభించిన శ్రీ గణపతి వందన, రాగమాలికా రాగంలో నృత్యించిన శ్రీరామ పట్టాభిషేకం, శ్రీ బాలమురళీకృష్ణ రూపొందించిన రాగమాలికా రాగంలో 'తిల్లానా' ఆదితాళం, ఆరభి రాగంలో అభినయించిన 'రసశబ్దం' మొదలైన నృత్యాంశాలను కుమారి జ్యోత్స్న ఎంతో రసమయంగా ప్రదర్శించింది.

'తిల్లానా'లో జ్యోత్స్న చూపిన హస్త ముద్రికా విన్యాసాలు కనుల కదలికలు, దేహ భంగిమలు ఎంతో ఆకర్షణీయంగా వుండి కళా పిపాస వున్న ఫోటోగ్రాఫర్ల కెమేరాలకు విశ్రాంతి లేకుండా చేశాయి అంటే అతిశయోక్తి కాదేమో!

కళ్యాణిరాగంలో ప్రారంభం అయిన ఈ తిల్లానా స్టైలులోని బేసిక్ నోట్సును మార్చుకుంటూ కానడ, హిందోళ రాగాలకు సాగి చివరకు మళ్ళీ కళ్యాణిరాగంలోకి వచ్చి అంతమయ్యే తీరును జ్యోత్స్న బాగానే ప్రదర్శించింది.

కృష్ణశబ్దం అనే అంశంలో జీవాత్మా-పరమాత్మా ఐక్యం కావడాన్ని జ్యోత్స్న ఎంతో రసమయంగా అభినయించి చూపింది.

అందానికీ-ఆశీర్వాదాలకు మరో రూపంగా చెప్పే కృష్ణుని స్తుతించే రసశబ్దం(కృష్ణ గానం) అనే అంశంలోని జతి-సాహిత్య-స్వరా లకు అనుగుణంగా జ్యోత్స్న ఎంతో లయ బద్ధంగా స్పందించి చిమల చిందైన పదఘట్టనాలతో మృదంగ శబ్దాలకు సరిగ్గా అతికే విధంగా నృత్యించింది.

శ్రీరామ పట్టాభిషేకంలో శ్రీరాముడు సాక్షాత్తు ఆ శ్రీ మహావిష్ణువు అవతారమేనని చెబుతూ నృత్యకారిణి అభినయించిన హావ భావాలు ప్రేక్షకులను ముగ్ధులను చేశాయి. జ్యోత్స్న 'రంగప్రవేశం' ప్రదర్శనను దృష్టిలో వుంచుకుని శ్రీ రాజారెడ్డి(గురువు) ఈ ప్రత్యేక అంశాన్ని రూపొందించారు.

తొలుత పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి వైజయంతి మాలాబాలి ప్రసంగిస్తూ అమెరికాలో స్థిరపడినప్పటికిని భారతీయ నృత్యరీతులను మర్చిపోకుండా విదేశాల్లో మన నృత్యానికి వున్న ఘనతను చాటి చెప్పడానికి జ్యోత్స్న లాంటి యువ నృత్యకారిణులు ముందుకు రావాలని అన్నారు.

కుమారి జ్యోత్స్న ప్రదర్శించిన అన్ని అంశాలూ ఎంతో రమ్యంగా వున్నాయని ఆమె ప్రశంసించారు.

రాజాలక్ష్మి ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ రమణయ్యరాజా కుమారి జ్యోత్స్నను ఆశీర్వదించి పట్టుశాలువతో సత్కరించారు.

స్పాట్ న్యూస్, మద్రాసు

# American girl's brilliant Koochipoodi

(FROM INDIAN EXPRESS, AUGUST 12, 1990)

Fifteen-year old Jyotsna Somayajula is an American girl of striking beauty. She happened to see a Koochipoodi recital of the famous dancers, Raja and Reddy, when they toured the U.S. in 1983. She was struck by the graceful dance of Radha, and the vigorous dance of Raja. She decided then and there to learn Koochipoodi from these great artists.

Since then she has been coming to India every year during the summer vacation, and Raja and Radha have taught her with individual attention at their Natya Tarangam in Delhi. After six years of learning and practice, Jyotsna made her Ranga Pravesam at the India International Centre on Saturday.

The piece de resistance of the evening was Sri Rama Pattabhishekam in Ragamalika, which tells the story of Ramayana in some detail. It is a test of stamina, of the prowess of Abhinaya, of the rhythmical command and of one's dramatic power. Jyotsna came off with flying colours in every one of these aspects.

## The episodes

Some of the episodes were: Viswamitra's call to Rama and Lakshmana to protect his Yagna from the Rakshasas, their presence at the Swayamvar of Sita, Rama breaking the bow of Shiva and winning the hand of Sita, the banishment of Rama to the forests, the golden deer episode, the abduction of Sita by Ravana, the fight of Ravana with Jatayu, the bird-king, the friendship pact with Sugreeva and Hanuman, the expedition to Ravana's kingdom, and the destruction of Ravana, the return of Rama to Ayodhya with Sita, and the coronation of Sri Rama. It was a marathon performance on the part of Jyotsna.

Jyotsna then negotiated a difficult and complicated Tillana in Ragamalika, composed by the great Carnatic vocalist, Mangalampali Balamurali Krishna. Krishan Sabdam was then gone through briskly. Jyotsna concluded the programme with Oothakadu Venkatasubbaiah's Rasa Sabdam, which included a breath-taking passage in which the young danseuse danced on the rim of a brass-platter. She executed fine rhythmical footwork while balancing herself on the platter. This brought the house down.

Vyjayanthimala Bali, the famous danseuse and Parliamentarian, was the chief guest. She praised the work of Raja and Radha Reddy in the field of Koochippodi, and commended the young performer of the evening, Jyotsna Somayajula. The chief guest also appreciated the fine accompanists.

---

(చి. జ్యోత్స్న మన సంఘ సభ్యులు, హిత వరులు, సోమయాజుల దంపతుల కుమార్తె.

---

వార్తలు: మన సంఘపు రెండవ అధ్యక్షులు, శ్రీ రామకృష్ణ; విజయ దంపతుల వివాహ రజతోత్సవం సెప్టెంబరు 29, 1990 న శ్రీ దుర్గాప్రసాద్ చలికొండ ఇంట్లో వైభవంగా జరిగింది. తె.క.స. విజయ, రామకృష్ణులకు శుభాకాంక్షలు తెలుపుతున్నది.

The 25th Silver Wedding Anniversary of Sri Ramakrishna and Vijaya Chalikonda has been celebrated with all gaiety on September 29, 1990. TFAS Congratulates both of them

---

2. మన సంఘ సభ్యులు, మాజీ ఉపాధ్యక్షులు శ్రీ రామ్మోహన్ అమ్మనమంచి సహోదరి గిరిజ వివాహం, చి. రవితో సెప్టెంబరు 30 వ తేదీన న్యూయార్క్ హిందూ దేవాలయములో సర్వాంగ సుందరంగా జరిగింది. తె.క.స. నూతన వధూవరులకు శుభాకాంక్షలను తెలుపుతున్నది.

Our ex VP Ram Ammanamanchi sister chi Girija's wedding with chi Ravi was celebrated on Sep 30, 1990 in NY with Pomp & show.

## PRESIDENT'S CORNER

Dear Members/Friends,

As I mentioned in the September issue of Telugu Jyothi, we are planning an exhibit on Telugus on our Deepavali function, October 20, 1990. It was an emotional experience when I started looking through the material on the history, literature, temples, music and dance of Telugu people. While concentrating on my profession and the day-to-day activities all these years, I could not pay much attention to our past glory and I must admit that I felt somewhat ashamed. Significant literary work started in the 11th century. Sixteenth centruy produced music by Annamacharya. We are attempting to show the highlights of this glorious past in a limited-budget exhibit on October 20. This is just a beginning and we hope to see our children build on it in the future and find their "roots".

We look forward to seeing you with families on our Deepavali function (wear a Telugu outfit if you can). We have the Telugu exhibit, dinner and drama-dance entertainment by Gollapudi Maruthi Rao and party. After considerable thought, we decided to have this party from India to provide entertainment on our Deepavali day and not to have a separate Deepavali function with entertainment by our own members. I hope we did not disappoint our drama groups, singers and dancers. Please continue your practice and get ready for the Ugadi day in March 1991! **Thanks!!!**

- Murty P. Bhavaraju

TRAVEL TO INDIA

FOR COLLEGE CREDIT

January 2, 1991 thru January 24, 1991

Undergraduate students receive 3 credits for the Course. Adults are also welcome to travel for pleasure. You will cover 14 cities -- New Delhi, Agra, Jaipur, Calcutta, Bhubaneswar, Puri, Hyderabad, Bangalore, Mysore, Madras, Cochin, Goa, Pune, and Bombay.

Cost per person of $3,450 will cover economy air fare from New York to India and back, air fare for <u>ALL</u> domestic flights in India, accommodation in 5-Star hotels based on double occupancy, three <u>FULL</u> meals a day, costs of excursions by motor coach and motor boat, and <u>ALL</u> entrance fees to monuments, museums, cultural events, baggage handling and porterage.

For further information, please write to Professor Anand Mohan, AC[illegible] Program, QUEENS COLLEGE, City University of New York, Flushing, New York 11367 or call him at home (718) 723-4641.

**The Trustees of Raja Lakshmi Foundation, Madras** and the **Trustees of TFAS** request your presence at the 1990 Raja Lakshmi award presentation ceremonies to **Ms. Lata Mangeshkar** on November 19, 1990 in Madras. Raja Lakshmi Literary Award 1990 and MAN-MAP awards will be presented to **Mr. Ramavarapu Krishnamurthy Sastri**. Please call Dr. K.V. Rao, (718) 886-4647 or Mr. Ramanaiah Raja, 011 91 44 453138 for arrangements to receive you.

రాజాలక్ష్మీ ఫౌండేషన్, తె.క.స, మద్రాసులో నవంబరు 19న జరుపబోయే రాజాలక్ష్మీ అవార్డు (ఈ సంవత్సరం గాయని లతా మంగేష్కర్), లిటరరీ అవార్డు (ఈ సంవత్సరం శ్రీ రామవరపు కృష్ణమూర్తి శాస్త్రి) కార్యక్రమములకు మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాము. వివరములకు Dr. KVRao (718)886-4647 గారిని సంప్రదించండి.

## WOMAN'S ROLE AS A TEACHER

The satisfaction derived from the discharge of any avocation is primarily dependant on the interest evinced in handling it. for this end one should be equipped with the required skills (qualifications).

The above is all the more important in the proper discharge of the work of a teacher. Teaching is a very noble profession as acknowledged by the wise over the ages. It is perhaps the only profession which gives to the teacher the sublime satisfactin of imparting knowledge to a growing generation, and watch with a feeling of fulfillment the flowering of the taught as yearly roll by. For such a roll a woman is best suited with her innate qualities of patience, quite often perseverence in the face of casual response by the pupils, and above all her capacity for forbearance of indiscipline. That is how we find more and more women taking to teaching from village school level to advanced portals of learning and research in many fields.

It is imperative for a teacher to understand the mental capacities, natural inclinations, varied interests of the present day students in contrast to the students of a decade or two. India is fast advancing (all round) to keep pace with the developed and developing nations around us. Convenient modern modes of travel has brought about stunning national integration, i.e. easy an free intermingling of people from Himalayas to Cape Comorin. Factors like radio, TV, cinema, national sports competitions etc. has brought about new awareness, enlightenment at all levels of society, and more so the student community.

The students of today have a wider perspective of life and enlarged horizons of aspirations. From the foregoing it could be seen the present day student is shaping up to be a dynamic, volatile, well informed entity. As such he requires highly planned, sagacious handling and guidance by the teacher to successfully harness and guide their energies to fruition. This is a responsible and exciting role.

**Swami Vivekananda has said - "No ne can be a teacher to another, at the most one can guide another (or impart knowledge he has)".** Woman who is considered in India the embodiment of universal mother, is best suited to the role of a teacher (specially in the earlier stages) for her inherent qualities mentioned above. Even according to our age old culture - "Man is the protector and provider, and woman, the Gruhalakshmi, the upbringer of progeny.

- S. Ramachandran, Edison, NJ

# MADRAS PALACE

## RESTAURANT

NEW JERSEY'S FINEST
AUTHENTIC SOUTH INDIAN
VEGETARIAN CUISINE

**Catering Available for all Occasions**
**Private Party Room Available**

1380 OAK TREE ROAD
NEXT TO GREEN FARMS
ISELIN/NORTH EDISON, N.J.
(201) 283-1515



# రాళ్ళు

ఏల్చూరి విజయ రాఘవరావు

తాసీల్దారుగారి బంగళా.

బంగళాలో వెనక వైపు దొడ్లో బ్రహ్మాండమైన పూల తోట. తోట మధ్య, తరాలుగా యెదిగి ఎన్నెన్ని పకులలకో జీవ నాధారంగా నిలుస్తూ, తన ఛత్రచ్ఛాయల కింద కాలక్షేపం చెయ్యదలుచుకున్న ప్రతివాడికీ - వాడి మంచీ చెడులతో ప్రమేయం లేకుండా - చల్లటి నీడ ననవరతం ప్రసాదిస్తున్న వటవృక్షం. ఎంత మంది పిల్ల లాడుకున్నారో, అక్కడ! తన నీడలో కార్యకలాపాలెన్ని జరి గాయో! - తనకే జ్ఞాపకం లేదు...

కానీ-

మొన్న మొన్ననే జరిగిన తాసీల్దారుగారబ్బాయి తాలూకు వివాహ మహోత్సవపు విందు మాత్రం మ[illegible]లేదు. ఆ తాగుడు పార్టీలో లక్షలు ఖర్చు [illegible] తగిలిన షాంపేన్ బాటిళ్ళ ముక్కలింకా గుచ్చుకుంటుంటే సహించలేక భూగర్భంలోకి చొచ్చుకుపోయి దాక్కున్నట్టున్నాయి వటవృక్షపు వేళ్ళు! ఇంట్లో జరిగే తంతంతా దశాబ్దాలుగా కళ్ళారా పరికించిందీ వృక్షం! తాసీల్దారుగారి తాత గారు, మనవడి వుపనయనం చేస్తూ వెయ్యికిపైగా బీదవాళ్ళకు కడుపునిండా భోజనం పెట్టినవాడు తానెంతో మురిసిపోయింది! సాయంత్ర మయ్యేప్ప టికి సన్నాయివాళ్ళు తియ్యగా మంగళవాద్యం వాయి స్తుంటే పెరటి గోడ కిటికీ పక్కన లాంఛనంగా వుంచిన దేవుడి మంటపం ముందు వటువుగా యజ్ఞోపవీతం... యత్రీమంత్రం వల్లిస్తుంటే, గోధూళి సమయానికి పూలన్నీ హర్షిత వదనారవిందాలతో తమను గిలి గింతలు పెట్టే చిన్నారి పకులతో సరస సల్లా పాలాడుతుంటే తన కళ్ళకు పండుగైంది!

మరి... ఈమధ్య కథ మారింది.

తాసీల్దారుగారి హయాముచ్చినప్పటి మంచీ కన్నీళ్ళే! కన్నీళ్ళు తన వారసత్వమైనట్టు బాధ!!

ఎందుకంటారా??

దేవుడి మంటపం పక్కన కిటికీలో కూచుని, ఎన్నిసార్లు పనివాళ్ళు శుభ్రం చేసినా, వాళ్ళచేతి కందకుండా కిటికీ చువ్వల్లోంచి ఇంట్లో జరిగే తతంగమంతా చూస్తున్న ఆ రెండు నాపరాళ్ళ ముక్కలమా అడగండి!

రోజూ ఆ రాళ్ళ సంభాషణ ఇలా-

"ఈ కాలం మనిషి గుండెలను మనతో పోలు స్తారు కవులు! ఎంత అన్యాయం! మనకన్నా కర్క శంగా మానవులు తయారయ్యారన్న కించిత్తు ఇంగితజ్ఞానం వాళ్ళకుండక్కర్లా?"

రెండో రాయి జవాబిస్తుంది-

"రాతి గుండెలు ... రాతి గుండెలని - రాస్తూ పోవడం అలవాటులే. కానీ... ఈ కాలపు బ్రతు కుల్లో, కనీసం మన రాళ్ళకున్న నిజాయితీ కూడా మనుషులకు లేదని - ఆ సన్నాసుల కేం తెలుసు గనక! కమ్మటి సంగీతం వినరాక వినరాక మన చెవిన బడితే - మనమే అస్తిత్వాన్ని మరిచిపోయి కరిగి పోతాం! మరి ఈ కాలపు మనుషులా!!- సొంత తల్లినీ, కడుపున పుట్టిన బిడ్డల్నీ పిట్టల్లా కాల్చి పారేస్తూనే, కొంచెమైనా పాపభీతి లేకుండా, మను షుల్లాగే చలామణీ అవుతున్నారు చూడు మరి!!"

"పోనీ మనకెందుకులే ఈ రాద్ధాంతమంతా ... ఇంతకీ వారం - రెండు వారాల నుంచీ, నీ వాలకం చూస్తున్నా. కిటికీలోంచి మహామహా తొంగిచూస్తు న్నావ్!! ఏవిటి సంగతి?"

"నీకు తెలీనట్టు నాటక మాడకు. ఈ ఇంట్లో రోజూ జరిగే "రామాయణం" చూడకుండా కళ్ళు మూసుకుని ఎందాకా కూర్చుంటాం మరి?"

"ఆ కథేనా! - నిన్న దొడ్లో మర్రి చెట్టు మామతో పూసగుచ్చినట్టు చెబుతున్నావ్?"

"నువ్వూ చూశావుగా-ఈ తాసీల్దారుగారబ్బాయి తంతూ! - వాడికి దయ్యాలు పట్టి [illegible]కుతు న్నాయేమో! పెళ్ళై పట్టుమని పది రోజులైనా కాలా ... రోజుకో కొత్త అమ్మాయిని వెంటేసుకొచ్చి, తల్లీ పెళ్ళాం ముందరే తందనాలాడుతున్నాడు!! ఛీ !! అంచాలు తింటూ రాత్రింబవళ్ళూ భ్రష్ట జీవిత పద్మవ్యూహంలో మునిగి తేలుతున్న తాసీల్దారు గారికీ సంగతే పట్టదు! తల్లి చెప్పి చెప్పి తల ప్రగలకొట్టుకున్నా అబ్బాయి వినడు! పాపం! ఎంత నెమ్మదస్తురాలో కొత్తగా కాపురానికొచ్చిన ఆ సాధ్వి!- భరిస్తూ భరిస్తూ పెదిమకదపలే దీనాటివరకూ!"

మొదటి రాయంటుంది దిగులుగా-

"అందుకే - ఆ అబ్బాయిది రాతిగుండె అని వర్ణిస్తారేమో కవులుగాని, అల్లాంటి నీచుణ్ణి మనతో పోలిస్తే నాకూ వొళ్ళు మండుకొస్తూనే వుంది..."

రెండో రాయి-

"నిన్న రాత్రి జరిగిన దారుణం వటవృక్షం మామతో వర్ణిస్తూ వర్ణిస్తూనే తెల్లారింది... ఇవ్వాళ పూర్తిజేస్తా... ఎటూ ఆ పోలీసుల గొడవ తగ్గితే గదా..."

"నిన్న కాస్త వానొచ్చి, కమ్మటి నిద్రలో కన్ను మూత పడింది నాకు. పూర్తిగా గమనించలా - అసలేం జరిగిందేమిటి?"

"ఆ అబ్బాయి ఫుల్‌గా తాగొచ్చాడు! ఇంట్లో రభసంతా మామూలేగా ... నిన్న కొంచెం కొత్త గొడవ! వరదలొచ్చి పంటలు సరిగ్గా పండక కొంప మునిగిన రైతు రామలింగం తాసీల్దారుగారి కాళ్ళ మీద పడి ప్రాధేయపడ్డాడు నిన్న మధ్యాహ్నం- పూర్తి సమ్మకట్టే తాహతు లేదనీ, క్షమించి మరి ఆ రాక్షసుడు - వాళ్ళబ్బాయ్ - ఏం "జబర్దస్తీ ఘూటాలా" చేశాడో మరి - రామలింగానికి పెళ్ళి గావాల్సిన పిల్ల వుంది కదా-ఆ పడుచుని వెంటేసు కొచ్చాడు రాత్రి! వెయ్యి విధాల తల్లి నచ్చ జెప్పింది... వినల... ఇక భరించలేక కొత్త పెళ్ళి కూతురు కూడా వాడి కాళ్ళమీదపడి ఇలా చెయ్యొ ద్దనీ, ఇంత అన్యాయం తమ భరించలేవనీ మొక్కు కుంది. తీర్చని కట్నదాహం అదివరకే వీడి నరాల్లో చిచ్చు పెట్టిందేమో ఒక్క పరుగున వెళ్ళి కారు లోంచి పెట్రోల్ తెచ్చి ఆ అమ్మాయిపై నిలువునా పోశాడు!! నే నే నివ్వెరపోయి చూస్తూనే వున్నా. ఇంకేముంది-తల్లీ, పెళ్ళాం కేకలుపెడుతూ పారి పోతున్నకొద్దీ యింకా యింకా రెచ్చిపోతూ, తాళి బొట్టు పచ్చలారని పెళ్ళాం చీరకి అగ్గిపుల్ల ముట్టించి, చేతిలో రివాల్వర్ ఝుళిపిస్తూ రామ లింగం కూతుర్ని రెక్కబట్టి లాక్కుంటూ ఎటో మాయమయ్యాడా ద్రోహుడు!"

(తరువాయి 35వ పేజీలో)

# Viswam Financial Services

*Thoga Viswam*

826 Inman Avenue<br>Edison, NJ 08820

201-396-4860<br>201-530-9312

25 Mechanic Street<br>Red Bank, NJ 07701

*Our Financial Services Team* is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer ) quality **Professional, Financial, Investment and Insurance** Services.

We are associated with the **Northwestern Mutual Life** and a large number of other *Quality* Insurance Carriers and Investment Firms.

**INSURANCE PRODUCTS**

*Life Insurance
*Insured Savings Plan
*Disability Income Plan
*Children's Education Plan
*Health Insurance Plan
*Visitors' Medical Insurance

**INVESTMENT PRODUCTS**

*Money Market Funds
*Stocks & Bonds
*Mutual Funds
*Zero Coupon Bonds
*C.Ds

**RETIREMENT PLANS**

*IRA and Keogh Plans
*Pension Plan
*Profit Sharing Plan
*401(k) Plan
**Annuities**
*Funding Options*
- Securities and CDs

- **You can call us with complete confidence that you are getting the best.**
- **Our mission is to enhance the overall financial well-being of our clients.**

# The Fastest Way For Your Savings To Grow...

## Earn highest interest

We pay the highest interest rates allowed by law on money deposited in India. No bank can pay higher rates on Foreign Currency Non Resident (FCNR – US dollars or pounds sterling) or Non Resident External (NRE – rupee) accounts.

## Fast, efficient service

You are a valued customer at SBI, not an account number on a computer screen. Our employees give you fast, efficient service with up-to-date account information. Deposit your money in India and get personal banking service with all the benefits of modern banking technology. Our computerized services are spreading in India to continually improve our services for you.

## It's easy to bank with SBI

Open and operate your accounts by mail. Or call us toll free to get current interest and exchange rates, account application forms or for information about your personal banking needs.

## You can benefit by banking with SBI

* No income, wealth or gift tax in India
* Low minimum balances; no service charges to maintain account
* Deposits fully repatriable in dollars
* Loans freely available against fixed deposits
* Earn interest from day of deposit

CALL TOLL-FREE 1-800-227-4309

**STATE BANK OF INDIA** where your money grows fast

**NEW YORK:** 460 PARK AVE. (57TH ST.) NEW YORK, NY 10022 • (212) 735-9600
42-08 MAIN STREET, FLUSHING, NY 11355 • (718) 445-3900
**LOS ANGELES:** 707 WILSHIRE BLVD., SUITE 1995, LOS ANGELES, CA 90017 • (213) 623-725(
**CHICAGO:** 19 LASALLE STREET, SUITE 200, CHICAGO, IL 60603 • (312) 621-1200




కె. సరోజ

(TORONTO, CANADA)

పగలంతా వడగాడ్పులు వీచి వీచి సొమ్మసిల్లిన సూర్యభగవానుడు ప్రజలకు వీడ్కోలు చెప్పి, తనకు అప్పుడే వెళ్ళటం అంతగా ఇష్టం లేనట్లు వెనక్కు తిరిగి చూస్తూ నెమ్మదిగా పడమట దిక్కుకు ప్రయాణం సాగించాడు.

అలా వెళ్ళి వెళ్ళి... అయినా ఎంతసేపులే తెల్లవారీ తెల్లవారక ముందే నా తడాఖా చూపించనా అని మురుసుకుంటూ ... మిత్రులు వాయు దేవుడూ, సముద్రుడూ కొద్దిసేపైనా ఈ జన సమూహాన్ని ఆనందంలో పరవశింప చేస్తార్లే... దయ తలుద్దాం. ఇప్పటి వరకూ వాయుదేవుడు తనతో చేతులు గలిపి... ఇప్పుడిక ఎంత చల్లని గాలి అనే ప్రజాకోటి ప్రశంసలకు పాత్రుడౌతాడు.

అయినా మిత్రుడి కంటే శత్రువునే ఎక్కువగా తల్చుకున్నట్లు తనొస్తున్నాడీ రోహిణీ కార్తెలో అంటే సింహస్వప్నం ముఖ్యంగా ఆంధ్ర దేశంలో ... అని తన గొప్పదనానికి తానే గర్విస్తూ కనుమరుగైనాడు.

ఉదయం నుంచి గంగ వెర్రులెత్తించిన ఆ వాతావరణం ఆ ఊరంతా కూడా సాయంత్రం కాగానే సంగానిలా చల్లని పిల్లగాలి వీస్తూ...

అసలీరోజు చెమట పట్టిందా! అని తనను తాము ప్రశ్నించుకునేలా ఆహ్లాదంగా వుంది.

బీచ్‌లోగాలి మరింత చల్లగా వుండి సేద దీర్చుతోంది. రోడ్డు కిరువైపుల నీలిరంగు నియాన్ లైట్లు తళుకు లీనుతూ ఆ ప్రాంతానికి శోభనిస్తున్నాయి. శాస్త్రీయ సంగీతానికి లయబద్ధంగా తాళం వేస్తున్న సంగీత రసజ్ఞుడిలా తలలూపుతున్నాయి కొంత దూరంలో వున్న ఆకుపచ్చని చెట్లు. పిల్లలుఇసుకలో పిచ్చుక గూళ్ళు కడుతూ కొందరూ, "చుక్క చుక్క పుల్ల" ఆట ఆడుతూ కొందరూ నవ్వుకుంటూ సరదా పడుతూ మధ్య మధ్య ఇసుక గుప్పెళ్ళలో తీసి ఒకళ్ళ మీద ఒకళ్ళు చల్లుకోవటం చేస్తున్నారు. అప్పటి వరకూ ముద్దుగా వీళ్ళను చూస్తున్న పెద్దలందరూ.

"అయ్యో! అయ్యో!

ఇసక, కళ్ళు పోతయ్యరా! రండినతలకు" అంటూ ఇంగారుగా కేకలు పెట్టసాగారు. ఇంతలో కళ్ళలో ఇసక పడిందంటూ గట్టిగా ఏడుస్తూ తల్లి దగ్గర కొచ్చాడో పిల్లవాడు.

"ఇక్కడికొస్తే సరి ఇదే గోల! పగలు ఆ ఎండకు చల్లుల్లా మాడిపోతున్నామని సాయంత్రం ఇక్కడికి వస్తే ఈ వెధవలు వట్టి ఆకతాయి వెధవలు" అంటూ ఆ పిల్లవాణ్ణి, వాడితో పాటు ఆడుకుంటున్న పెద్దవాణ్ణి నాలుగు బాది, బరబరా ఈడ్చుకు వెళ్ళిందా తల్లి.

"నన్నెందుకమ్మా కొంతావ్! తమ్ముడి కంట్లో నేను ఇసక పోయలేదుగా!" అంటూ వాడు యింకా ఏడవటం మొదలు పెట్టాడు.

మరికొంత దూరంలో ప్రేమికులు జంటలు జంటలుగా కూర్చుని గుసగుసలాడుతున్నారు. అది వారికి సంకేత స్థలం మరి.

తన ధోరణిలో తనున్నాడు. వేరుసెనక్కాయలూ, బజ్జీలూ అమ్మే కుర్రవాడు.

"అమ్మగారూ! మల్లెపూలూ! కదంబం" అంటూ ప్రతి స్త్రీ దగ్గర ఆగుతూ తను ఎంత కళాత్మకంగా మాల కట్టిందో! అవి పెట్టుకుంటే ఏ అతివ అందం ఎన్నింతలు ఇనుమడిస్తుందో వర్ణిస్తూ పూలుకొనమని ప్రేరేపిస్తోంది ఒక పడుచు. ఆ పిల్ల వాక్చాతుర్యానికి అబ్బురపడి కొనేవాళ్ళు కొందరైతే,

ఎవరూ కొనకపోతే ఎట్లా అని కొనేవారు కొందరు, నిజంగానే పూలు కావాలనే కాంక్షతో కొందరూ కనీసం ఒక్కరోజైనా భర్త అమరాగంగా చూస్తే బాగుండుననే ఆశతో కొందరూ

తమకు అవసరం లేకపోయినా పూలుకొనే నిమిత్తం ఆమెతో మాటలు కలిపి ... మరి ఇంత సేపు మాట్లాడాం కదా! అని మత్తుగా ఆమె కళ్ళల్లోకి చూస్తూ కొద్దిగా పూలు తీసుకుని ... "ఎక్కడుంటావ్ నువ్వు?" అని రహస్యంగా అడుగుతూ ఆమె వేలివేళ్ళు స్పృశించే ముసలి పురుషులూ.

తమ కళ్ళతోనే ఆ జవ్వని యవ్వనాన్ని గ్రోలుతూ "రోజూ ఇక్కడికే వస్తావా?" అంటూ వాడియైన చేప చూపులు చూస్తూ ... రోజూ యిక్కడికేరా అంటూ సొంజ్ఞలు చేసే యువకులూ.

రెండు మూరల మల్లెపూలకు నాలుగు మూరల డబ్బిచ్చి ..." వుంచు నీ దగ్గర" అంటూ కోతి చేష్టలు చేస్తూ ఇకిలించే జల్సారాయుళ్ళూ... అందరూ ఏకమై మొత్తానికి ఆ పిల్ల దగ్గరున్న పూల మాలన్నీ కొనేశారు.

ఇటువంటివన్నీ తనకు సర్వసామాన్యమేనని, అలవాటేనని చెబుతున్నట్లు ... వీళ్ళందర్నీ ఉద్దేశించి ఓ చిరునవ్వు విసిరి ... సదుస్తూనే ... పూలుకడుతూ మల్లెమాలలు అని కేకవేస్తూ వెళ్ళి పోయిందా అమ్మాయి.

ప్రకృతి - ఆ పరిసరాలూ ఎంత ఆహ్లాదకరంగా వున్నా ... వీటన్నిటితో తనకేం సంబంధం లేనట్టు... మాటి మాటికీ వచ్చే మనుష్యుల వంక తేరిపార చూస్తూ ... అయ్యో ... అనుకుంటూ నిరాశగా నిట్టూరుస్తోంది కీర్తి.

సమయం తొమ్మిది గంటలు కావస్తోంది. బాగా పొద్దుపోయింది. ఇంక శేషాద్రి రాడేమో!

ఎలాగైనా తల్లిదండ్రులను ఒప్పించి తనను పెళ్ళాడతానని అంత గట్టిగా - నమ్మకంగా చెప్పాడు. తన నిర్ణయం ఇక్కడ తెలియజేస్తానన్నాడు. ఎందుకు రాలేదబ్బా! ఒప్పుకోకపోతే... వాళ్ళ వాళ్ళ నెదిరించి తనను పెళ్ళాడతాడా అతను!

లేకపోతే ... లేకపోతే...

తనుఈ సాగరంలో సంగమమైపోవాలి.

ఆమె కళ్ళు వర్షించాయి.

"హల్లో! సిస్టర్ కీర్తి!" వెనుక నుంచి ఎవరో పిల్చారు. ఉలిక్కిపడి ... కళ్ళు తుడుచుకుని అటు తిరిగింది. ఆ ముఖం వెంటనే గుర్తుకురాకపోయినా హల్లో అంటూ పలుకరించింది.

"ఈ పిల్ల మీరు కాన్పు చేసిన పిల్లే" అంటూ బొద్దుగా - ముద్దుగా వున్న పిల్లను తీసుకుని కీర్తికి దగ్గరగాకొంచెం సేపుకూర్చుని...

"మావారు పిలుస్తున్నారు" అంటూ వెళ్ళి పోయిందామె.

"శనగ గుగ్గిళ్ళూ - బజ్జీలూ, చక్కిరాలు" అంటూ ఓ కుర్రాడు మనుష్యుల చుట్టూ తిరుగుతూనే వున్నాడు. ఎటో చూస్తూ నిర్లిప్తంగా వున్న కీర్తి దగ్గరకి వచ్చి... "అమ్మగారూ! వేడి వేడి బజ్జీలు" అంటూ పొట్లాం అందించాడు. అన్యమనస్కంగా (శేషాద్రి మనస్కం) వున్న కీర్తి యథాలాపంగా ఆ పొట్లాం అందుకుని రెండు రూపాయిలు ఆ కుర్రాడికి ఇచ్చింది. రెండు రూపాయిలా! అంటూ అవతలికెళ్ళి చిల్లర పట్టుకొచ్చి...

"అమ్మగారూ ఈ యేల మీదే బోణీ!" అంటూ చిరునవ్వు నవ్వుతూ వెళ్ళిపోయాడు. ఏదో ఆ కుర్రవాడు అందించాడని కొన్నదే కానీ అవి తినాలనే కోర్కె ఆమెలో ఏ మాత్రం లేదు. ఆ పొట్లాం హేండ్ బ్యాగ్‌లో పడేసి తిరిగి ఆలోచనలో నిమగ్నమైంది కీర్తి.

తొమ్మిదిన్నర కావస్తున్నా కనుచూపు మేరలో శేషాద్రి జాడ లేదు. బీచ్‌లో జనసమ్మర్దం కొంచెం కొంచెం తగ్గసాగింది. ఒక్కొక్క క్షణం గడిచే కొద్దీ... మేఘావృతమైన ఆకాశంలా కీర్తి ముఖంలో నీలినీడలు చోటుచేసుకోసాగాయి. అట్లా మరికొంతసేపు గడిచింది.

చేసేది లేక... ముఖమంతా విషాదచ్ఛాయలు అలముకోగా... లేచి నిలబడి... హేండ్ బ్యాగ్ అందుకుని నడవసాగింది.

అలా ఆమె పది అడుగులు వేసిందో లేదో... ఎదురుగా... చెమటలు కారుతూ - రొప్పుకుంటూ రొజుకుంటూ ఇంగారుగా అడుగులు వేస్తున్న శేషాద్రి దర్శనమిచ్చాడు.

సంజీవనీ మంత్ర ప్రభావంతో మూర్ఛ నుంచి తేరుకున్న లక్ష్మణుడిలాగా...

ఒక్క రెప్పపాటు కాలం అతని వంక తదేకంగా చూసి చిరునవ్వు నవ్వి... అతని వెనుకే నడిచింది.

"ఇంత ఆలస్యమైపోయింది. నువ్వు వెళ్ళిపోయావేమో అని ఇంగారు పడ్డాను."

నుదుట పట్టిన చెమట కర్చీఫ్‌తో తుడుచుకుంటూ ఇసుకలో కూర్చుంటూ భావగర్భితంగా నవ్వుతూ అన్నాడు శేషాద్రి.

"ఇంకొక్క రెండు నిమిషాలు ఆలస్యమైతే మనమీ పూట కలుసుకోలేకపోయే వాళ్ళం మీరింక రారేమో! ఏమైందో! ఏమో అని ఇందాకట్నుంచి తెగ వర్రీ అయిపోతున్నాను" అన్నది కీర్తి.

"సముద్రంలో కాళ్ళు కడుక్కుని వద్దాం రా" అంటూ తన్మయత్వంతో ఆమెకు చేయి అందించాడు.

ఇద్దరూ చెట్టా-పట్టాలు వేసుకుని సముద్రంలో కాళ్ళ కడుక్కుని కాళ్ళ ఆరే వరకు ఇక్కడే నిలబడి సముద్రపు అలలను చూసి మురిసిపోయారు. తరువాత తిరిగి వెళ్ళి ఇసుకలో కూర్చున్నారు.

కొంతసేపు ఇద్దరి మధ్యా భరించలేని నిశ్శబ్దం. ఆ నిశ్శబ్దాన్ని ఛేదిస్తూ ముందు తనే మాట్లాడింది కీర్తి.

"ఇంతకీ మీ అమ్మా నాన్నా ఏమన్నారు?"

"అనడానికేముంది. సర్వత్ర సర్వనాశనం... వాళ్ల అంగీకారంతో మన పెళ్లి జరగడం అసంభవమని తేలిపోయింది. ... "

తిరిగి అతనే అన్నాడు.

"అయినా మడి-తడి-ఆచారం గీచారం అంటూ నిప్పూ-నీళ్లూ-కడుగుతూ అన్నమానం తడిబట్టలతో వుండే అమ్మ.. పురాణాలూ-శాస్త్రాలూ, సంప్రదాయం-పట్టుబండలూ, కులం, మతం అంటూ తరచైనాలుగు గంటలూ ఉపన్యాసాలు దంచే నాన్నా తమ కొడుకు ఒక నర్సుని అందులోనూ ఒక క్రైస్తవుడి కూతుర్ని పెళ్లాడతానంటే అందుకు సుముఖంగా వుంటారనుకోవడం కేవలం నా అవివేకం. అయినా నా ప్రయత్నం నేను చేశాను. ఫలితం లేకపోయింది. అది నా తప్పు కాదుగా.

ఇంక రిజిస్టర్ మేరేజ్ ఒకటే మనకు శరణ్యం. పెళ్లి తంతు ముగిశాక ఎవరు మాత్రం ఏం చేయగలరు. పోతే కొంత కాలం పాటు మన పెళ్లి విషయం గోప్యంగా వుంచాలి."

మళ్ళీ అతనే మాట్లాడాడు.

"మరి మీ నాన్నా-అమ్మా మాటేమిటి?"

"మా నాన్న తనతో పాటు సముద్రం మీదకెళ్ళి చేపలు పట్టే అంజిగాణ్ని పెళ్లాడమని ఒకటే గోల. అతనూ చిన్నప్పుడు మా పాలెంలోని బడిలో నాతోపాటే చదువుకునేవాడు. అయిదవ క్లాసు పాసు కాగానే వాళ్ల నాన్న వృత్తి చేపట్టాడు. నేను మటుకు పట్టుదలగా చదువుకుని తర్వాత ఈ నర్సింగ్ కోర్సు చేశాను. నాకసలు రాను రాను మా పల్లెపాలెం వాతావరణం ఆ చేపల కంపూ ఏమిటో వెగటుగా, రోత కల్గిస్తోంది.

ఏది ఎలా వున్నా మన విషయం ఇప్పుడే ఇంట్లో చెప్పదల్చుకోలేదు. ఇకపోతే మీరన్నట్లే పెళ్లయ్యాక ఏం చెయ్యలేరుగా"

చిన్నగా నిట్టూర్చింది కీర్తి. తనకు వున్నంతలో కీర్తిని అపురూపంగా చూశాడు. గారాబంగా పెంచాడు తండ్రి మల్లయ్య.

తండ్రి మాట నిలబెట్టలేకపోతున్నందుకు కొద్దిగా బాధపడింది కీర్తి. ఆ బాధ క్షణికం. తను కోరుకున్నది పొందబోతున్న ఆనందం స్పష్టంగా ఆమె కళ్లలో కదలాడుతోంది.

* * *

రిజిస్ట్రార్ ఆఫీసు అక్కడ్డ సిబ్బందితోనూ వచ్చేపోయే ప్రజలతోనూ కోలాహలంగా వుంది. అప్పుడే ఆగిన ఆటోలోనుంచి కీర్తి, శేషాద్రి దిగి లోపలికి వచ్చారు.

సామాన్యంగా వుండే కీర్తి... ముదురాకుపచ్చ నైలెక్సు చీరా, మాచింగ్ బొట్టూ తలలో మల్లెల మాలతో కొద్దిగా వచ్చిన పెళ్లికళతో ఆకర్షణీయంగా వుంది.

అసలే అందగాడూ, ఆజానుబాహువు అయిన శేషాద్రి తెల్లని సఫారీ సూటులో మెరిసిపోతున్నాడు. రిజిస్ట్రార్ ఇద్దర్నీ అభినందించాడు. వాళ్లిద్దరి మనసులూ ఎంత ఆనందంతో ఉప్పొంగుతున్నా ఎక్కడో కొద్దిగా బాధగానే వుంది ఇద్దరికీను. అందరూ వుండి ఎవరూ లేని వాళ్లలా అయిపోయామే అనే దిగులు ఇద్దరి కళ్లలోనూ కనిపించింది. కానీ అది కొన్ని క్షణాలు మాత్రమే. ఆనందంగా కరచాలనం చేసుకుంటూ, పరవశంగా మత్తుగా ఇద్దరూ చూపులు కలుపుతూ చిత్తరువుల్లా నిలబడిపోయారు.

అట్లా ఎంత సమయం గడిచిందో వారికే తెలియదు. "మీరింక వెళ్లవచ్చు" అన్న రిజిస్ట్రార్ హెచ్చరికతో సిగ్గుపడి... మనస్ఫూర్తిగా ఆయనకు మరోసారి కృతజ్ఞతలు తెలుపుకుని, క్రిందకు వెళ్లి ఆటో ఎక్కారు.

"ఆటోలో నెమ్మదిగా వెళ్తే ఊరేగింపులా వుంటుంది కదూ!" అంటూ నవ్వాడు శేషాద్రి.

తనూ నవ్వింది కీర్తి.

"ఏమిటో ఆటో ఇంత వేగంగా పోతోంది" అంటూ తన కుడి చేతితో ఆమె నడుమును పొదివిపట్టుకుని క్రీగంట చూస్తున్నాడు. ఆటో ఎంత నెమ్మదిగా వెళ్తున్నా తొందరగా వెళ్తున్నట్టే వుందతనికి.

కీర్తికి ఎన్నడూ రాని సిగ్గు దొంతరలుగా ఆవహించింది. సిగ్గుల మొగ్గై గువ్వలా ఒదిగి కూర్చుంది.

"ఏమిటోయ్ రాజకుమారీ ఈ నును సిగ్గు. ఈ సిగ్గు నీకు మరింత అందాన్ని ఇచ్చింది సుమా!" అంటూ చిలిపిగా నవ్వాడు.

ఆ మాటకు మరింత సిగ్గుపడసాగిందామె.

అట్లా వెళ్లిన వారిద్దరూ... శారదా లంచ్ హోమ్‌కు వెళ్లి విందు భోజనం చేసి, మ్యాట్నీ చూసి... చీకటిపడే వేళకు ఇంటి ముఖం పట్టారు.

ఆమెను బెస్తపాలెం వీధి చివర్న దింపి అతను వెళ్లిపోయాడు.

* * *

మధ్యాహ్నం రెండు గంటల సమయం. సూర్యుడు నడినెత్తికెక్కి ప్రజల్ని భరత నాట్యం చేయిస్తున్నాడు.

గెస్ట్ హౌస్‌లోని రేడియోలో వాతావరణ సూచన ఇంగువ వినిపిస్తోంది.

జాలరులకు ప్రత్యేక సూచన.

ఈ రోజు సముద్రంలో సుడి గుండం రావచ్చు. కనుక జాలరులు సముద్రం మీదకి వెళ్ళక పోవడమే శ్రేయస్కరం.

అయినా మల్లయ్య ఆ సూచనని లెక్క చేయకుండా వల తీసుకుని తను బయల్దేరాడు. ఎంత బతిమాలినా రానన్నాడు అంజిగాడు. అంతేకాదు "నా పేణాలు నాకు తీపి మల్లి మామో. నాయమ్మకు నేనొక్కణ్ణే" అంటూ శోకాలు పెట్టసాగాడు.

మల్లయ్యది పెద్ద కుటుంబం.

నలుగురు ఆడపిల్లలూ, నలుగురు మగ పిల్లలూ. అంతేకాక వృద్ధులైన అతని తల్లి దండ్రులు రెక్కాడితే కాని డొక్కాడని పరిస్థితి. పెద్ద పిల్ల కీర్తి నర్సు ఉద్యోగం ప్రారంభించాక ఏదో వేన్నీళ్లకు చన్నీళ్ళు ఆధారంగా కాస్త రెండు పూటలా తిండి తింటున్నారు.

అతని భార్య రంగి కూడా ఊళ్ళో కెళ్ళి పచ్చి చేపలూ, ఎండు చేపలూ, ఉప్పు చేపలు - రొయ్యలూ అమ్ముకొస్తుంటుంది.

పిల్లందర్నీ గవర్నమెంట్ స్కూల్‌కి పంపిస్తాడు. అట్లా పంపించడంలో కేవలం చదువే కాకుండా గవర్నమెంటు వాళ్ళు పెట్టే గోధుమ రవ్వ ఉప్మా తిని, వాళ్ళిచ్చే పాలు త్రాగితే ఆ పూటకు ఆ పసివాళ్ళ కడుపు నిండుతుంది. బతికి బాగుంటే... పెద్ద పిల్లలాగా నాలుగక్షరం ముక్కలొస్తే వాళ్ళ బతుకు వాళ్ళు బతుకుతారనుకుంటాడు మల్లన్న.

కీర్తి పుట్టినప్పుడు అక్కడున్న పంచాయితీ సమితి డాక్టరమ్మ పేరు కీర్తి. అందుకోసం మల్లన్న తన కూతురికా పేరు పెట్టుకున్నాడు.

కీర్తిని అంజిగాడికిచ్చి పెళ్ళి చేస్తే, తన బరువు బాధ్యతలు తీరతాయని, అంజిగాడు తనకు చేదోడు వాదోడుగా వుంటాడని కూతురూ అల్లుడూ తన కళ్ళ ముందు చిలకా గోరింకల్లా వుండాలని మల్లన్న కోరిక.

కానీ తానొకటి తలిస్తే దైవం మరొకటి తలచినట్టు...

కీర్తికి ఆ చేపల కంపూ - ఆ మనుష్యులు - వాతావరణం... ఆడవాళ్ళు కూడా చుట్టలు కాలుస్తూ తుపుక్కు తుపుక్కున ఉమ్మేయడం అసహ్యమేస్తోంది.

వాళ్ళంటే ఒకవైపు సానుభూతి

మరోవైపు జుగుప్స.

అప్పుడప్పుడూ తల్లిని చూసి కూడా వాంతి చేసుకుంటోంది మధ్య.

అందుకే శేషాద్రితో ప్రేమ వ్యవహారం పెళ్ళి వరకూ రావడం ఆమెకు అమితానందాన్నిచ్చింది. కీర్తి వయస్సు ఇరవై రెండు. శేషాద్రి ఇరవై నాలుగు వసంతాలు నిండిన వాడు.

స్ఫురద్రూపి. శ్రోత్రియ బ్రాహ్మణ కుటుంబంలో నిప్పులు కడిగే వంశంలో, నిష్ఠల వారింట్లో జన్మించాడు. డిప్లొమా పాసై ఒక ప్రైవేట్ సంస్థలో, జూనియర్ ఇంజనీర్‌గా పని చేస్తున్నాడు. అతనికి పదేళ్ళప్పుడే ఉపనయనం జరిగింది. అటువంటి కుటుంబంలో జన్మించినా... కుల మత భేదాలుండ కూడదని అతని ఆశయం.

అతనేనాడో గాయత్రీ మంత్రానికి తిలోదకాలొదిలాడు. తండ్రి బలవంతం మీద యజ్ఞోపవీతం మాత్రం ధరిస్తున్నాడు. వాళ్ళ కుటుంబంలో అతనే జ్యేష్ఠుడు.

అతని తరువాత ఇద్దరు ఆడపిల్లలు, ఒక మగ పిల్లవాడు అందరూ శ్రద్ధగా చదువుకుంటున్నారు. నిష్ఠల శాస్త్రిగారు మరీ శ్రీమంతులు కాకపోయినా... పర్వాలేదు శ్రీమంతుల జాబితాలోనే అనే పేరు కూడా వుంది ఆ ఊళ్ళో. శాస్త్రిగారికి చేలో సేద్యం, గుళ్ళో నైవేద్యం, ఊళ్ళో వైద్యం అన్నీ వున్నాయి.

ఆ మధ్య శేషాద్రికి పచ్చకామెర్లు కావడం, తరువాత జ్వరం రావడంతో మూడు వారాలు హాస్పిటల్లో వున్నాడు. అప్పటి పరిచయమే కీర్తి. మొదటి చూపులోనే అతన్ని అమితంగా ఆకర్షించింది కీర్తి. అందుకే పర్యవసానం గురించి అంతగా పట్టించుకోలేదతను.

ట్రాన్సిస్టర్‌లో వాతావరణ సూచన విన్న కీర్తి మనస్సులోనే బాధపడసాగింది. తండ్రి ఈ వేళ సముద్రం మీదకు వెళ్ళకుండా వుంటే బాగుండేది. తను ఎంత కాళ్ళా వేళ్ళా పడినా ఆయన పట్టుదల ఆయనదే. వినే రకం కాదు. ఆయనకి బాధ తగ్గిద్దామంటే తనకొచ్చే జీతం ఏపాటి గనక? వచ్చే దాన్లో చేతనైంది చేస్తూనే వుందామె!

చిన్నగా నిట్టూర్చింది.

జాలరులకు ప్రమాద సూచనలు — సుడిగుండాలూ వాయుగుండాలు అంటూ గంటకోసారి ఆకాశవాణి హెచ్చరికలు.

అతి కష్టం మీద బయట పడగలిగాడు మల్లన్న

అతని తోటి జాలరులెవ్వరూ రాలేదు.

అయినా అతని అదృష్టం బాగానే వుంది.

చేపలు చాలానే పడ్డాయి. చేపలతో నిండిన బరువైన వల ప్రయాసతో ఒడ్డుకు మోసుకు వచ్చి అలసటగా వుండడం వల్ల గెస్ట్‌హౌస్ వరండాలో పది నిమిషాలు విశ్రాంతి తీసుకుని తన గుడిసెల వైపు నడక సాగించాడు.

సాయంత్రం కీర్తి ఇంటికి వచ్చేసరికి మంచ మండపం మీద కూర్చుని చుట్ట కాలుస్తూ మధ్య మధ్య ఆకాశం కేసి చూస్తున్న తండ్రి కనిపించాడు. సముద్ర కెరటాల్లాగా ఆనందంతో ఎగిసి పడిందామె గుండె.

రెండు నెలలు గడిచాయి.

ఓ రోజు ప్రొద్దునే హాస్పిటల్‌కొచ్చాడు శేషాద్రి.

ఇంక ఒంటరిగా గడపడం దుర్లభం. ఈ రోజే నిన్ను మా ఇంటికి తీసుకువెళ్తాను. సాయంత్రం ఆరున్నరకి రెడీగా వుండు. ఇంటికి వెళ్ళగానే మీ ఇంట్లో వాళ్ళకి విషయం చెప్పేసెయ్" అన్నాడు.

మౌనంగా తన అంగీకారం తెల్పింది కీర్తి. గువ్వలు అలజడి చేస్తూ గూళ్ళకు పోతున్నాయి. బస్తీకెళ్ళి చేపలు అమ్మి వచ్చిన రంగి చేటలో బియ్యం పోసుకుని ఏరుతూ కూర్చుంది. మల్లన్న చుట్ట కాలుస్తూ మట్టి అరుగు మీద కూర్చున్నాడు. చిన్న పిల్లలంతా ఆడుకుంటున్నారు.

అక్కడే ఎదురుగా వున్న ఇంకొక అరుగు మీద కూర్చుని తన బట్టలు మడత పెట్టుకుంటోంది కీర్తి. అంజిగాడు ధుమధుమలాడుతూ నా ఓలి నాకిచ్చెయ్ అంటూ... మధ్య మధ్యలో దీనికంతటికీ కారకురాలివి నువ్వేగా అన్నట్లు కీర్తిని కొరకొరా చూస్తున్నాడు.

"సరే అయిపోయిందేదో అయిపోయింది..ఇప్పుడేమంటావ్‌రా అంజిగా" అడిగాడు మల్లన్న.

"అన్దానికేముంది మామా! కీర్తి ఆ బాపనాయన్ని ఒగ్గేసి వస్తే... నేను మనువాడతా... నాకేం పర్లేదు" తానేదో సాంఘిక పునరుద్ధరణ చేస్తున్న వాడిలా పోజు పెట్టి మీసాలు మెలేశాడు అంజిగాడు. తిరిగి అతనే మాట్లాడాడు.

"లేదంటే నా ఓలి పైసలు నాకిప్పుడే కక్కాలంటున్నాను గందా!"

"ఓయ్ అంజీ, మాటలుసరిగ్గా రానీ... ఒగ్గెయ్... గిగ్గెయ్ అన్నావంటే జాగ్రత్త" చికాకు పడింది కీర్తి.

"అవున్రా అంజిగా! కీర్తి బంగారు తల్లి. పైగా చదువుకుంది. దాన్ని అడగకుండా నీ దగ్గర ఓలి తీసుకోవడం నా తప్పు."

"నీ డబ్బు నీ మొహాన పడేస్తాంలే" విసుక్కుంది కీర్తి.

"యిహ పడెయ్యిప్పుడే"

ఉక్రోషంగా అన్నాడు అంజిగాడు.

"ఇప్పుడికిప్పుడు ఇయ్యమంటే ఏడ్నుంచి తెస్తుద్దిరా అంజిగా?"

దిగులుగా అన్నది రంగి.

"ఏడ్నుంచి తెస్తర్దో నాకు తెలవదహె" కీర్తి తనకు దక్కలేదన్న బాధ అంజిగాడిలో కోపాన్ని రేపింది.

"ఇస్తానన్నాను గదా! ఇంక సన్నాయి నొక్కులు... నేను బయల్దేరాలి. ఆయన వచ్చే టైమైంది.

కీర్తి మాటలకు అగ్నిలో ఆజ్యం పోసినట్టు మరింత రెచ్చిపోయాడు అంజిగాడు.

"ఆయన వచ్చాడా బాపనోడు. అంత రోసమున్నదానివి అల్లే అడిగా నా అయిదువేలునాకిప్పుడే ఇచ్చెయ్యమనుగందా!" వాడింకా ఏదో వాగుతూనే వున్నాడు. ఇంతలోనే స్కూటరాగటం... తీవిగా శేషాద్రి ఇవతలకు రావటం జరగడంతో... గూడెంలోని పెద్దలు అంజిగాణ్ణి అవతలికి లాక్కెళ్ళారు.

"ఈయనే..."

ఆనందంగా తల్లిదండ్రులకు చెప్పింది కీర్తి.

"దొరకబుచ్చుకున్నావ్. మా యమ్మాయి అదృష్టం" పొగిడింది తల్లి.

మల్లన్న సంతోషించినా మౌనం వహించాడు.

"మరియాద చెయ్యడానికి... ఏదోళ్ళం బాబూ!" సిగ్గుపడుతూనే అతన్ని కూర్చోమని నులక మంచం వాల్చింది రంగి.

నవ్వుతూ కూర్చున్నాడు శేషాద్రి.

తను తెచ్చిన బట్టలు రంగికీ, మల్లన్నకూ ఇచ్చాడు.

పిల్లలకు చాక్లెట్లు, బిస్కెట్లూ ఇచ్చాడు. వాళ్ళంతా మొహమాటపడుతూనే తీసుకున్నారు. పది నిముషాల్లో ఒక సత్తు గ్లాసులో కాఫీ తెచ్చింది రంగి. సభ్యత కోసం నోటి దగ్గర పెట్టుకున్న శేషాద్రికి రొయ్యల వాసన వచ్చింది. ఉప్పు చేపలు కాల్చుతున్న వాసన కూడా వచ్చింది.

భళ్ళున వాంతి చేసుకున్నాడు.

"ఎందుకిచ్చావా కాఫీ"

భార్యను మందలించాడు మల్లన్న.

"ఓటేలు నించి తెప్పించినా"

బాధపడుతూనే చెప్పింది రంగి.

"ఫర్వాలేదు. నాకు బానే వుందిప్పుడు" నవ్వేడు శేషాద్రి.

కీర్తికి వీడ్కోలివ్వడానికి గూడెం అంతా గుంపుగా వచ్చింది, ఒక్క అంజిగాడు తప్ప. కూతుర్ని కౌగలించుకుని కన్నీళ్ళు పెట్టుకుంది రంగి "ఏంటమ్మా ఈ పిచ్చి"

కీర్తి మాటకు రంగికి మరింత దుఃఖం వచ్చింది. "మమ్మల్ని మరిసిపోబాకమ్మ" అంటూ వెక్కి వెక్కి ఏడ్చింది.

"ఎందుకమ్మా ఈ ఏడుపు! నేను వస్తానే వుంటాగా!"

తల్లిని ఓదార్చింది కీర్తి.

తమ్ముళ్ళూ - చెల్లెళ్ళూ అక్క వెళ్ళి పోతున్నందుకు దిగులుగా వున్నారు.

అందరూ వీధి చివరి వరకూ వచ్చి సాగనంపారు. ఎంత వద్దనుకున్నా కీర్తికి కూడా దుఃఖం ఆగలేదు.

"ఏమిటే నారస్తం! కళ్ళు తుడుచుకో ముందు. ఇంక ముందు కూడా నువ్విప్పటిలాగే సహాయపడవచ్చు మీ వాళ్ళకి. నీకు రావాలనిపించినప్పుడల్లా రావచ్చు. మనమేమీ దేశం వదలి వెళ్ళటం లేదు గదా!"

ఆమె భుజం తట్టి ధైర్యం చెప్పాడు శేషాద్రి. స్కూటర్ కనుమరుగయ్యే వరకూ అక్కడే నిలబడి భారంగా తమ గుడిసెలకు వెళ్ళిపోయారు బెస్తపాలెం వాళ్ళు.

* * *

"ఓరి అప్రాచ్యుడా! ముందు దాన్ని వదిలేసి రారా."

ఖంగుమంది శాస్త్రిగారి స్వరం.

"నాన్నా, మీ కిష్టం లేకపోతే ఇద్దరమూ వెళ్ళిపోతాం. అంతేగానీ ఆమెను వదిలెయ్యడం అనేది జరగదీ జన్మలో."

నెమ్మదిగా చెప్పినా... ఖచ్చితంగానే చెప్పాడు శేషాద్రి.

ఆ జవాబుకు నిర్ఘాంతపోయిన శాస్త్రి. ఏదో మాట్లాడబోయి మౌనం వహించాడు. ఆయన బుర్ర చురుగ్గా పనిచేసింది. అవును... అందువల్ల తనకు ఒరిగేదేముందీ! జ్యేష్టుడు దూరమైపోతాడు! ఇహ రేపట్నుంచీ ఈ మైల కూడు తినాలిరా దేవుడా... ఏడుస్తూ... కళ్ళు తుడుచుకుంటూ ముక్కు చీదుతూ దీర్ఘాలు తీస్తూ శోకాలు పెడ్తోంది కమలమ్మ.

"ఊరుకోవే కమలం, ఏం చేస్తాం... ఇది మన ఖర్మ. వీడికి సత్సంప్రదాయ కుటుంబంలోని పిల్లను చూసి పెళ్ళి చేద్దామనుకున్నాం.

వీడు కులభ్రష్టుడు.

మత భ్రష్టుడు, ఈ సంగతి తెలిస్తే మన అమ్మాయిల్ని పెళ్ళాడడానికి ముందుకు వస్తాడా ఎవడన్నా...? అసలు వర్ణన చేసుకోవడమేమిటంటా ఖర్మ కాకపోతే, మరో ఉద్యోగం చేసే పిల్లే కరువైనట్టు. ఈ మందుల మారి దాన్ని కట్టుకున్నాడు."

అంత దుఃఖంలోనూ ఏదో మెరుపు మెరిసింది కమలమ్మకు.

"అవునండోయ్, మన వెనక వీధిలో ఖాన్ సాహెబ్ కట్టాగే ఓ వర్ణు మందు పెట్టి మాయ చేసిందట దాని మాట వినేటట్టు

ఏదో ఇంజక్షను కూడా ఇచ్చిందట. ఇది కూడా మన పిచ్చి వెధవకి ఏ ఇంజక్షనో ఇచ్చే వుంటుంది అన్నాడు కామేశ్వర్లొచ్చినప్పుడు.

ఇంకేం దాని వెంట బడ్డాడు. అనలప్పుడు ఆసుపత్రిలో దీని ఇకఇకలూ పకపకలూ చూసినప్పుడే అనుకున్నా ఇదేదో మన కొంపకూల్చేట్టుందని......

ఇంకేం నిలువునా కూల్చేసింది." తప్పంతా కీర్తిదే అయినట్టు మాట్లాడసాగింది కమలమ్మ తిరిగి ఆమే అంది.

"రేపట్నుంచీ జాగ్రత్తగా వుండాలి. ఈ వర్ణు ముట్టుకున్న నచ్చి మంచినీళ్ళు కూడా త్రాగను నేను. అట్లా తాగితే ఎంత అప్రదిష్ట! ఎంత అప్రదిష్ట."

"కులంలో మంచి మనల్ని వెలివేస్తారు ముందు నదే యిలాక ఊరుకో"

భార్యను ఊరడించాడు శాస్త్రి.

ఇదంతా కళ్ళారా చూస్తూ చెవులారా వింటూ కూడా తమను కాదన్నట్టుండి పోయారు కీర్తి శేషాద్రిలు.

"కీర్తి, పెద్దలకు వ్యతిరేకంగా జరిగిన వివాహం కాబట్టి కొన్ని రకాల బాధలు కొంతకాలం వరకూ తప్పవు. ఓర్పు - సహనం ఎంతైనా ముఖ్యం. నా కోసం నువ్వు ఇవన్నీ భరించక తప్పదు." జాలిగా చూశాడు శేషాద్రి.

కాలచక్రంలో రెండు నెలలు గిర్రున తిరిగిపోయాయి. శేషాద్రి చెల్లెలి పెళ్ళికి డబ్బు కూడబెట్టవలసిన అవసరం కొంత ఉండడం వల్ల కీర్తి, ఆమె తల్లిదండ్రులకు కొంత డబ్బు సహాయం చేయడం వల్ల అంజిగాడికి ఇవ్వవలసిన ఐదు వేల రూపాయిల్లో అయిదు వందలు చెల్లించడం కూడా గగనమై పోయింది. దాన్తో అంజిగాడు చేపల బుట్టతో సహా కీర్తి ఇంటికి వచ్చి సీను టపాకాయలా పేలడం ప్రారంభించాడు. అదలా వుండగా

అప్పుడప్పుడూ రంగి రొయ్యల బుట్టతో సహా వచ్చి కీర్తిని పలకరించటం... ఆ బుట్టలోనే కూతురి కోసం తెచ్చిన పళ్ళూ - పూలూ ఇవ్వడం, మిగిలిన పల్లె వాళ్ళందరూ కూడా బెస్తపాలెం నుంచి బస్తీకి వస్తూ పోతూ

"కీర్తమ్మా, కీర్తమ్మా"

అంటూ రావడం కమలమ్మకు పుండు మీద కారం చల్లినట్టుంటోంది.

ఏమైనా అంటే... కొడుకు కోడలికే సత్తాను పలకడంలో కమలమ్మకూ - శాస్త్రికీ పచ్చి వెలక్కాయ గొంతులో అడ్డం పడినట్టుంటోంది.

కీర్తికి కూడా మహా విసుగ్గా వుంటోంది... రావద్దని చెబితే... తనకు గర్వం వచ్చిందని వాళ్ళు బాధపడతారు. ఇవి ఇట్లా జరిగిపోతుండగా

అత్తమామల ఆచారం రోజు రోజుకీ శృతిమించుతోంది. కీర్తి త్రాగే మంచినీళ్ళ గ్లాసు దగ్గర నించీ పదిసార్లు తొలిచేది కమలమ్మ.

ఆమె నడిచినంతమేరా పుణ్యాహవచనంతో పసుపునీళ్ళు చల్లేవాడు శాస్త్రి

భోజనాలయ్యాక శుద్ధి... శుద్ధి... అంటూ మళ్ళీ పసుపు నీళ్ళు చల్లడం.

ఈ శుద్ధి భాగవతాన్ని ఇంతటితో ముగించకుండా దృష్టి కొడుకు మీదకు మళ్ళించారు.

శేషాద్రి మీద కూడా పసుపు నీళ్ళు చల్లడం ప్రారంభించారు.

"ఎందుకు" అని ప్రశ్నిస్తే

శ్రోత్రీయ బ్రాహ్మణుడే మాకు తలకొరివి పెట్టాలి అంటూ ఉపన్యాసం దంచుతున్నారు.

"అంటే కీర్తిని చేసుకున్నందుకు మీ దృష్టిలో అపవిత్రుడనైన నేను ఈ మంత్రాలూ- పసుపు నీళ్ళ వల్ల పవిత్రుడు నౌతానన్నమాట!

ఎంత అవివేకం.

వైద్యులైన మీకు పసుపు ఎందుకు వాడుతారో తెలియదా నాన్నా.

పసుపు ఆరోగ్యప్రదం. ఏంటీసెప్టిక్. అందుకే కూరల్లో పసుపు వాడుతారు. కంటికి ఇంపుగా కూడా వుంటుంది.

స్త్రీలు ముఖానికి పసుపు ఎందుకు వాడుతారు! చర్మ వ్యాధులు రాకుండా.

భోజనాంతరం పసుపునీళ్ళు చల్లడం కూడా ఆరోగ్యప్రదం. అంటే అక్కడున్నటువంటి సూక్ష్మ క్రిములు నాశనమవుతాయి.

మరి ప్రాణమున్న మనిషి మీద ఈ నీళ్ల చల్లడం ఎంత అర్థం లేనటువంటి విషయమో ఆలోచించండి.

'అమ్మా నువ్వు తడిబట్టలతో వంట చేయడం, జ్వరం రావడం ఎన్నిసార్లు జరగలేదూ! స్నానం చేసి వంట చేయడమనేది పరిశుభ్రం. అంతేకాని తడిబట్టలతో తపతపలాడుతూ, వంట ఇల్లంతా రొచ్చు రొచ్చుగా చేసుకుని అది 'మడి' అనడం ఎంత అర్థం లేనటువంటిదో.

ఈ పసుపు నీళ్ళు చల్లడం అనేది కూడా అటువంటిదే. దేనికయినా మితం అంటూ వుంటుంది.

ఇంకా ఎంతో కాలం సాగదీ వ్యవహారం" నచ్చచెప్పబోయాడు శేషాద్రి.

ఆచారం అనే ముసుగు వేసుకుని.. మడి అనే మూర్ఖత్వాన్ని అణువణువునా జీర్ణం చేసుకున్న ఆ దంపతులకు కొడుకు హితబోధ నిమాత్రం నచ్చలేదు.

ఫలితంగా కీర్తి శేషాద్రిలు వేరింటి కాపురం పెట్టదల్చుకున్నారు.

ఎక్కడికి వెళ్లినా ఒకటే సమస్య కులం... మతం.

మంచినీళ్ళ నంపు దగ్గర్నుంచీ చాకలివాడి ఇస్త్రీ షాపు వరకూ.

ఒకటే పాట: రాగం, తానం, పల్లవి లాగా కులం, మతం, గోత్రం. పిచ్చెక్కుతుందేమో అనిపిస్తోంది కూడాను.

దీనికి వంతపాడినట్టు అంజిగాడు పోరు ఎక్కువైతోంది.

ఓ రోజు ఒంటరిగా కనబడిన శేషాద్రి మీదకు పిచ్చికుక్కల్ని ఉసికొల్పాడు అంజిగాడు. మరో రోజు కీర్తిమీద అత్యాచారం చేయవలసిందిగా రౌడీలను నియమించాడు.

మరో రోజు వాళ్ళిద్దర్నీ సున్నంలోకి ఎముకల్లేకుండా చావగొట్టవలసిందిగా గూండాను నియమించాడు. కొన్నిసార్లు భగవంతుడిక్కూడా న్యాయబుద్ధి పుడుతుంటుంది.

అందుకే కీర్తి శేషాద్రిలకు ఎటువంటి ప్రమాదం జరగకుండా ఎవరో ఒకరు రక్షిస్తున్నారు.

* * *

కాలం ఎప్పుడూ ఒకే రీతిగా వుండదు. కొంత కాలం చీకటి, మరికొంత కాలం వెన్నెలా.

ఆ రోజు కీర్తి ఆనందానికి అవధుల్లేవు. ఆ సంతోష వార్తను భర్తకు చెప్పాలనే ఆనందంలో మైమరచి అతని కౌగిలిలో ఒదిగిపోవాలని క్షణమొక యుగంగా అతని కోసం నిరీక్షిస్తోంది. అదేరోజు శేషాద్రి ఆఫీసులోని ఓ అసిస్టెంట్ ఇంజనీర్ పదవీ విరమణ సందర్భంగా ఏర్పాటుచేసిన పార్టీకి వెళ్లడంతో ఇంటికి ఆలస్యంగా వచ్చాడు.

తన ఆనందాన్ని భర్తతో పంచుకుంది కీర్తి. ఆమె నుదుట ముద్దుపెట్టుకుని శుభస్య శీఘ్రం. రేపే డబ్బు ప్రయత్నం చేద్దాం" అన్నాడు శేషాద్రి.

అంతకు మూడు నెలల ముందు కెనడా దేశంలోని నర్సు ఉద్యోగం గురించి తన క్లారిగ్ ద్వారా విని అప్లయి చేసింది కీర్తి. కానీ ఇంత త్వరలో ఉద్యోగానికి పిలుపొస్తుందనీ, తన కష్టాలు గట్టెక్కగలవనీ, ముఖ్యంగా ఈ కుల మతాల ఊబి నుంచి తనకు విమోచనం వుందని ఆమె ఊహ మాత్రంగా కూడా ఊహించలేదు.

మద్రాసు లేడీ వెల్లింగ్టన్ నర్సింగ్ హోమ్‌కి మెడికల్ చెకప్‌కి వెళ్లింది కీర్తి. ఆమె సంపూర్ణ ఆరోగ్యవంతురాలని డాక్టర్ కృష్ణారావ్ సర్టిఫై చేశారు.

కీర్తి కెనడా వెళ్లి కొంత స్థిరపడగానే అప్పు తీర్చే పద్ధతిలో బ్యాంకు లోను తీసుకున్నాడు శేషాద్రి.

తరువాత ఆమె పనిచేసే నర్సింగ్ హోమ్‌లోని డాక్టర్లిద్దరూ కొంత సహాయాన్ని అందించారు. ఆమె ప్రయాణ సన్నాహాలు చురుకుగా సాగాయి. ఆమె కెనడా వెళ్లాక వాలుగైరు సెంటర్లో భర్తని అక్కడికి పిలిపించే ఏర్పాటు చేస్తానంది.

* * *

టొరంటో ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ తెలుగు వెలుగుల కాంతులను వెదజల్లుతోంది దేదీప్యమానంగా. ఎయిర్ ఇండియా ఫ్లైట్ టర్మినల్ నెం ట్వెల్వ్‌లో ఆగింది.

కొత్త దేశం, కొత్త మనుషులు, కొత్త వాతావరణం తను దేశం వదలి రావడం ఇదే ప్రథమం. ఎలా వుంటుందో ఏమో! అనుకుంటూ తన హేండ్ లగేజ్ తీసుకుని ఫ్లైట్ దిగింది కీర్తి.

ఇమ్మిగ్రేషన్ ఫార్మాలిటీసన్నీ పూర్తికాగానే బయటికి వచ్చిన కీర్తిని ఆమె ఉద్యోగం చేయబోయే హాస్పిటల్ వాళ్ళు రిసీవ్ చేసుకున్నారు. కారు వెనుక సీట్లో కూర్చున్న కీర్తి శుచికీ సౌందర్యానికీ ప్రతీకలా వున్న టొరంటో నగర వైభవాన్ని చూసి ముగ్ధురాలైంది.

ఈ అందాల నగరం తన నివాసం అని తెల్సుకున్న కొద్దీ ఆమె మనస్సు సముద్రంలా ఉప్పొంగుతోంది- అనిర్వచనీయమైన ఆనందానికి లోనవుతూ తనలో తనే మురిసిపోతోంది. హాస్పిటల్‌కి సమీపంలోనే తన కోసం కేటాయించబడిన చిన్న అపార్టుమెంటు ఆధునిక సౌకర్యాలు కీర్తిని ఉక్కిరి బిక్కిరి చేశాయి. కొన్ని రోజులు విశ్రాంతి తర్వాత రిఫ్రెషమెంట్ కోర్సు తీసుకుంది. కోర్సు ముగించి ఆమె ఉద్యోగంలో చేరే వరకు కెనడా ప్రభుత్వం ఆర్థిక సహాయాన్నందించింది.

ఎంతో పెద్ద హాస్పిటలూ...టొరంటో జనరల్ అనే ఆ హాస్పిటల్ పేరు-మనుషుల చిరుదరహాసాలు... నిముగూ కోపం అనేవి మచ్చుకైనా లేని తోటి నర్సులూ-డాక్టర్లూ...వృత్తిలో సహాయ సహకారాలూ కీర్తికెంతగానో నచ్చాయి. అతి త్వరలోనే ఆమె ఆ మనుష్యులకూ పరిసర వాతావరణానికీ అలవాటు పడింది.

కారు డ్రైవింగ్ రిటన్ టెస్ట్‌కి ప్రిపేరై వెళ్ళి పాసైంది. లెర్నర్స్ డ్రైవింగ్ లైసెన్స్ తీసుకుని డ్రైవింగ్ స్కూలు ద్వారా డ్రైవింగ్ నేర్చుకుని రోడ్ టెస్ట్‌కి వెళ్ళింది. మొదటిసారి ఫెయిలయింది కానీ రెండవసారి పాసైంది. సెకండ్ హాండ్ షెవర్‌లెట్ ఇంపాలా కారు కొనుక్కుంది. ఆరు నెలలు తిరక్కముందే ఆమె జీవితం పెద్ద మలుపు తిరిగింది.

నెమ్మది నెమ్మదిగా ఇండియాలో వున్న అప్పులన్నీ తీర్చేసింది. భర్తను పిలిపించింది. అపార్టుమెంట్ మారింది. ఇప్పుడు కీర్తికి జీవితంలో ఏ లోటు లేకుండా హాయిగా ఆనందంగా గడిచిపోతోంది. ఆమెకు ఒక వారం నైట్ షిఫ్టూ ఒక వారం మార్నింగ్ షిఫ్టూ. ఇంట్లో వున్నంత సేపు కీర్తి, శేషాద్రిలు కలిసి ఇంటి పనులన్నీ చేసుకుని రకరకాల వంటలు వండుతుంటారు. స్నేహితుల్ని పిలిచి ఎంటర్‌టైన్ చేస్తుంటారు. ఆహా! దాంపత్యం అంటే ఇట్లా వుండాలి అనే పేరు తెచ్చుకున్నారు. అది మేడి పండు చందం కాదు. హాస్పిటల్లో కూడా మంచి పేరు ప్రతిష్ఠలు సంపాదించింది కీర్తి. పేషెంట్లందరు కీర్తిని ఎంతో ఇష్టపడుతున్నారు. ఇండియన్సయితే ఇంక చెప్పనే అక్కర్లేదు.

ఆమె ప్రతి క్షణాన్ని ఎంతో సద్వినియోగపరచుకుంటోంది.

శేషాద్రికి కూడా మంచి ఉద్యోగం లభించింది.

* * * * * * * * *

సమ్మర్ కావడంవల్ల రాత్రి ఎనిమిది గంటలయినా ఇంకా చీకటి పడలేదు. బాల్కనీలో కుండీలలో వున్న ఎరుపురంగు జరేనియాలూ-పసుపు రంగు ముద్దబంతులూ గులాబీరంగు పెట్యూనియాలూ...పసుపు రంగు ట్యూలిప్సూ చిరుగాలికి లయబద్ధంగా నాట్యం చేస్తున్నాయి. ఎక్కణ్ణించో ఎగిరి వచ్చిన పక్షులకు పాప్‌కార్న్ ఒక్కొక్కటిగా విసురుతోంది కీర్తి. ఆమె ఎదురుగా మరో కుర్చీలో కూర్చున్నాడు శేషాద్రి.

"కీర్తీ, నువ్వు నర్సువై వుండి కూడా ఇటువంటి పొరపాటెందుకు చేస్తున్నావో నాకసలు అర్థం కావడంలేదు.

"ఏ పొరపాటు...పక్షులకు పాప్‌కార్న్ వెయ్యటమా?"

"డోన్ట్ బీ సిల్లీ"

కోపంతో ఎరుపెక్కాయి శేషాద్రి కళ్ళు.

"అటు చూడు. ఆ గడ్డి సన్నరవం, ఆ చెట్ల సవ్వరవం ఎంత ఆహ్లాదంగా వుందో"

"కీర్తీ"

అరిచాడు శేషాద్రి.

గత రాత్రి కీర్తి చెప్పిన విషయం శేషాద్రికి ఏ మాత్రం ఇష్టం లేదు. తిరిగి అతనే మాట్లాడాడు.

"అర్థం పర్థం లేని మాటలు కట్టిపెట్టి సూటిగా జవాబు చెప్పు."

"ఎందుకీ నిర్ణయం తీసుకున్నావ్?"

"నీ కర్థం కాలేదని తెలుస్తూనే వుంది కానీ...పొరపాటు జరిగిపోయింది. పిల్స్ వాడడం మర్చిపోయాను."

"అయితే ఇప్పుడేమైంది! అన్నివిధాలా మనం లక్షణంగా వున్నాం. ఒక బాబో, పాపో పుడితే అంతకంటే ఇంకేం కావాలి!"

ప్రశ్నార్థకంగా చూశాడు.

"ఇంకా నయం. అసలు పిల్లలే వద్దన్నాను కదా మనకు! ఈ విషయంలో మటుకు నీతో ఏకీభవించనుగాక ఏకీభవించను."

"అయితే ఇప్పుడు ఎబార్షన్ చేయించుకుంటానంటావ్. అదేగా నీ ఉబలాటం!"

"అవును —

అవును

అవును, ఎన్నిసార్లు చెప్పాలి నీకు.

మొదటే మన ఇద్దరి కులాలూ వేరు... మళ్ళీ ఇండియా వెళ్తే అదే సమస్య.

పిల్లల్ని కంటే ఇప్పుడు హిందువుగా పెంచాలా లేక ఇక్కడి పద్ధతుల ప్రకారం క్రిస్టియన్‌గా పెంచాలా

ఎట్లా తీర్చిదిద్దాలి!

ఆ పిల్లల పెళ్ళికి సమస్యలు.

మరో ప్రాణిని అవస్థ పెట్టడం నాకేమాత్రం ఇష్టం లేదు."

"కులాంతర, మతాంతర, భాషాంతర, దేశాంతర వివాహాలు చేసుకున్న వాళ్ళందరూ ఇలా నీలా మాట్లాడితే అసలు ప్రపంచ జనాభా సగ భాగం తగ్గిపోతుంది.

కుటుంబ నియంత్రణ అవసరం కూడా తగ్గిపోతుంది.

ఎగతాళిగా అన్నాడు శేషాద్రి.

"అందర్నీ నా వద్దనే అనుసరించమని, ఇదే కరెక్టని నేనసలేనే!

నాకు నచ్చిన దారిలో నేను నడుస్తానంటున్నాను. ఇది నా స్వవిషయం. ఇందులో నాకు సర్వహక్కులు వున్నాయ్."

"నీతో వాదన అనవసరం.

మొండివాడు రాజు కంటే బలవంతుడని ఊరికే అనలేదు. నీ ఇష్టమే కానియ్!" బాల్కనీలో నుంచి లోపలికి వెళ్ళిపోయాడు.

"అట్లా అన్నావ్ బాగుంది."

అతనికి వినబడాలని గట్టిగా అన్నది కీర్తి.

* * *

కీర్తికి ఇండియాలో వున్నప్పుడు తక్కువగా వున్న ఆత్మవిశ్వాసం అధికం కాసాగింది. తను ఏ విధంగాను ఎవరికంటేనూ తక్కువ కాదనే ధీమా కూడా కలగసాగింది. దానికి తోడు హాస్పిటల్లోనూ బయట్లా కూడా "యూ లుక్ గ్రేట్" అని ప్రశంసించడంతో మరింత శ్రద్ధగా అలంకరించుకోసాగింది.

ఆమె శరీరానికి కొంచెం మెరుపు ఛాయ కూడా వచ్చింది.

ఇండియాలో ఎంతోమంది తనని అనాకారిగా చిత్రించేవారు. పది మంది నోట అదే మాట వింటే .. అవునేమో అనిపించేది. ఇప్పుడు ఇంత మంది పొగుడుతుంటే — అవుననిపిస్తోంది. అద్దంలో చూసుకుంటున్నప్పుడు అబ్బా! ఎంత బాగున్నానో అనుకుంటుంది. కొద్దిగా వళ్ళు చేసి... హుందాగా కనబడుతోంది. ఇక శేషాద్రి సరేసరి. మిసమిసలాడ్తూ మరింత అందంగా తయారైనాడు కొంచెంగా గర్వ రేఖలు పొడచూపుతున్నాయతని మొహంలో.

కెనడాలోని నాలుగు సీజన్లకూ దేని ప్రత్యేకత దానికి వుందంటూ పరవశించసాగింది కీర్తి. ఫాల్ సీజన్ తన్మయత్వం చెందుతోంది. అప్పటి వరకూ ఆకు పచ్చగా వున్న చెట్ల ఆకులన్నీ పసుపు పచ్చ, కనకాంబరం కుంకుమ రంగులుగా మారడం, ఆహా!

కలయా! వైష్ణవ మాయయా!

ఏమద్భుతం! ఏమద్భుతం అంటుండేది.

శేషాద్రికి పంచరంగుల కంటే హరిత వర్ణమే ఎక్కువ ఇష్టం. అందుకనే అతను సమ్మర్‌నే ఎక్కువగా ఇష్టపడసాగాడు.

ఇంతలో—

తొందరెందుకే సుందరాంగీ ముందు వున్నది ముసళ్ళ పండగ అన్నట్లు

రాకాసిలా వచ్చిపడింది వింటర్.

చూపులకు మాత్రం శ్రీ కృష్ణుణ్ణి ఎత్తుకుపోవడానికి కామరూపం ధరించి వచ్చిన పూతనలా అందంగా వుంది.

కెనడాలో సూర్యభగవానుడికి తీక్షణత లేదు. బహుశా ఈ దేశంలో సూర్యుడికి ఆయన భార్య మీద కోపం రాదేమో! అనుకున్నాడు శేషాద్రి.

* * *

ఊపిరి తీసుకోవడానికి కూడా సమయం చాలదేమో అన్నంత బిజీ జీవితాలు ఉత్తర అమెరికా వాసులవి. ఇండియాలో నిమిషాలు గంటల్లా గడిచే నెమ్మదైన కాలం. కెనడాలో ఉరుకులూ పరుగులతో గంటలు సెకండ్లలా గడుస్తుంటుంది.

పగలనకా, రాత్రనకా అహర్నిశలూ శ్రమపడుతున్నారు కీర్తి శేషాద్రిలు. కాలగర్భంలో పదేళ్ళు కరిగిపోయాయి.

ఆ అనురాగ దంపతులు చక్కటి ఇల్లు కొనుక్కుని, మంచి అభిరుచితో ఆధునికంగా అలంకరించుకున్నారు. ఇంటి ముందు చక్కటి లానూ, రంగురంగుల రకరకాల పూల చెట్లూ బ్యాక్ యార్డ్‌లో యాపిల్ చెట్లు, వంగ, కాకర, సొర పాదులు, గోంగూర, బచ్చలికూర మొదలైన ఆకుకూరలూ శోభాయమానంగా వున్నాయి.

ఇండియాలో కీర్తి వినయం బంగళాలో క్రింద శేషాద్రి కుటుంబం, మొదటి అంతస్థులో కీర్తి కుటుంబం ఆ బంగళాను పరిరక్షిస్తూ వుంటున్నారు. మల్లన్న ఇప్పుడు మల్లిఖార్జునరావుగాను, రంగి రంగనాయకిగాను మారిపోయారు.

వాళ్ళ ఇల్లూ, మనుష్యులూ నవ నాగరికతలకు పెట్టింది పేరుగా వున్నారు.

"ఏమండీ మల్లిఖార్జునరావ్ బావగారూ, ఏమమ్మా రంగనాయకమ్మ అక్కగారూ" అంటూ శాస్త్రిగారు ఆప్యాయంగా పిలుస్తుంటారు.

అన్నయ్యగారూ, వదినగారూ అంటూ అభిమానంగా సంకరించి ప్రేమగా మాట్లాడుతుంటుంది కమలమ్మ.

వియ్యాలవారి సఖ్యత ద్విగుణీకృతమవుతోంది.

కీర్తి చెల్లెళ్ళకూ, శేషాద్రి చెల్లెళ్ళకూ అందరికీ గొప్ప గొప్ప సంబంధాలు చేశారు. ఆ పెళ్ళిళ్ళల్లో ఎవరి నోట విన్నా కీర్తి ఘనకీర్తే.

చెప్పపాలెం వాళ్ళందరికీ అత్తగారూ, మామగార్లతో సహపంక్తిలో వడ్డనలు చేయించింది కీర్తి.

అయినా ఎవరి నోట విన్నా పొగడ్తే కాని విమర్శలు రావేలేదు.

కమలమ్మ సరేసరి. కీర్తి.. కీర్తి బంగారు తల్లి అంటూ కోడలి చెక్కిళ్ళు ముద్దాడడం.

అమ్మాయ్ కీర్తీ అంటూ మామగారు, కీర్తొదినా అంటూ మరుదులూ, ఆడపడుచులూ తన చుట్టూ తిరుగుతుంటే నవ్వొచ్చింది కీర్తికి.

బెస్తపాలెం పల్లె పిల్ల
రొయ్యల కంపు
చేపల కంపు
ఎండ్రకాయల వాసన
నీచు వాసన
కుల హీనం .... అన్నీ ఏ సముద్రంలో కలిసిపోయాయి!
సప్త సముద్రాల్లో ఒక్కొక్కటి కలిసింది కాబోలు!
“జై కెవడా దాంరూ
జోహార్ కెవడా దాంరూ” అనుకుని మరోసారి తనలో తను నవ్వుకుంది కీర్తి.

* * *

“నీ కోర్కెలన్నీ తీరాయి కదా! ఇంక ఇప్పటికైనా కనికరించి నాకో బిడ్డను ప్రసాదించు దేవీ!” నవ్వుతూ చేతులు జోడించాడు శేషాద్రి. “అనుగ్రహించితిని భక్తా. నేటి నుంచి తొమ్మిది మాసముల తొమ్మిది రోజుల తొమ్మిది ఘడియలకు నీ భార్య సవస పండంటి బిడ్డను ప్రసవించుగాక” నాటక ఫక్కీలో నవ్వుతూ అభయహస్తం చూపించింది కీర్తి.

రెండు నెలలు గిరున తిరిగిపోయాయి. ప్రెగ్నెంట్ ఉమెన్ తీసుకోవల్సిన జాగ్రత్తలన్నీ తీసుకుంది కీర్తి. భార్యాభర్త లిద్దరూ క్లాసులకు కూడా హాజరైనారు.

కీర్తి ఆరోగ్యంగా కళకళ్లాడుతూ విందుగా తిరుగుతోంది. నెలలు నిండే కొద్దీ తల్లిదండ్రులకు దూరంగా వున్నారన్న లోటు తప్ప మరే లోపమూ కనబడలేదు. ఆమె హాస్పిటల్లోని తోటి నర్సులందరూ ఆమెకు బేబీ షవర్ ఇచ్చారు. అప్పుడు పుట్టబోయే బిడ్డకు రకరకాల బట్టలూ-దుప్పట్లూ-బొమ్మలూ ఇంకా ఎన్నో ఇచ్చారు.

ఆ శుభ సమయం రానే వచ్చింది.

కాన్పు సమయానికి భర్త లేబర్ రూమ్‌లోకి రావడమనేది నర్సుగా తనకు బాగా తెల్సిన విషయమే అయినప్పటికీ తనకు సంబంధించిన విషయం కనుక లేబర్ రూమ్‌లో భర్తను చూడగానే ఎంతో సంతోషం కల్గిందామెకి.

ఇండియాలో ప్రసవవేదన నిజంగా బాధాకరం అనిపించిందామెకి.

అయినా కన్న తల్లి దగ్గరుండడం మూలంగా ఆ బాధ అంతగా తెలియదు అనుకుంది.

* * *

“పాప పేరేం పెడదాం?” అడిగింది కీర్తి.

“మంచుముక్క, మల్లెమొగ్గ, ఇండో కెవడా బేబీ...”

“శేషూ... ఆ సీరియస్ అటు చూడు.

భూమి మీద ఘనీభవించిన స్నో ఐస్‌గా మారడం. దాని మీద సూర్యరశ్మి పడడం వల్ల ఐస్ కరుగుతూ సముద్రంలాగా వుంది కదూ!

ఆ చెట్ల మీద ఐసు కూడా సూర్యకాంతికి కొద్దిగా కరుగుతున్నట్లుగా వుంది.

మల్లె మొగ్గల్లా లేవూ! అందుకే ఆ పేర్లు చెప్పాను.

“సంతోషించాం తమరి కవిత్వానికి. అవి ఎండమావుల్లాంటివి. కానీ నిజంగా చెప్పండి.”

“ఊ... ఊ...” అంటూ బుర్ర గోక్కుని “దివ్య, నవ్య, కావ్య, అపూర్వ, అమూల్య నీ పేరుతో కలవాలంటే నీతి”

“నీతి బాగుంది”

“ఓ.కె.”

“ఓ.కె.”

‘నీతి’ అక్షరాలా ఇండో కెవడా బేబీయే. కెవడాలోని ఆరోగ్యం... ఇండియాలోని కనుముక్కు తీరూ తండ్రి దేహచ్ఛాయా స్వంతం చేసుకుంది.

(సమాప్తం)

## ఈ నవలకు నాంది

“హల్లో సరోజా!

ఎలా వున్నారు ఇంట్లో అందరూ? మళ్ళీ ఏమైనా కథలు వ్రాస్తున్నారా?” అని అడిగారో రోజు ఉదయం ఫోను చేసిన బలరామన్ అనే మా ఫ్యామిలీ ఫ్రెండ్. “ఏదో వ్రాస్తున్నాను. ‘మంచుపూలు’ అనే కథ అన్నాను.” ఈజిట్ ట్రాజెడీ అన్నారాయన.

“ఎస్” అన్నాన్నేను.

“అన్నీ ట్రాజెడీలేనా! ఈసారి కథను సుఖాంతం చేయండి. నేను ‘క్లూ’ ఇస్తాను” అని అన్నారు. జీవితంలో సంతోషం మాత్రమే చవిచూసిన ఆయన. వారి ప్రేరణతో వ్రాసిన నవలే ఇది. ఈ నవల ఇరవై పేజీలు వ్రాయగానే ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం జరిగింది. అందులో బలరామన్‌గారి భార్య శ్రీమతి శారద, ఆయన కుమారుడు పదిహేనేళ్ళ రాజన్ దుర్మరణం పాలైనారు. దాన్తో నాకీ నవల కొనసాగించాలనిపించలేదు చాలా నెలల వరకూ. విమాన ప్రమాదం గురించి తెలియగానే ఆయనను మేము కల్సి వారి ఇంటికి వెళ్ళిన మాకు అనిపించింది నన్ను విషాద కథలు వ్రాయవద్దని...తాను భరించలేనని...జీవితం ఆనంద భరితమని అంటుండే ఆయనకు. ట్రాజెడీ కథలే వద్దనే వ్యక్తికి మరి ఇంతటి శిక్షా! ఇంతటి విషాదమా అనిపించింది. తరువాత చెప్పానాయనకు. జీవితం సుఖదుఃఖాల సంగమం.

అదొక సమ్మేళనం. కథలన్నీ నిజాలు కాకపోవచ్చు కానీ... నిజాలు కథలు కావచ్చు అని. అందుకే ఈ మల్లె మొగ్గలు శ్రీ బలరామన్‌గారికి అంకితం ఇస్తున్నాను.

రచయిత్రి
కె. సరోజ


**SKYLINE**

**INTERNATIONAL TRAVEL CORPORATION**

307 East 44th Street, Suite 514
New York, NY 10017

ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL
PROMPT & EXCELLENT SERVICE
COMPETITIVE AIR TRAVEL FARES

For More Information Please Call:
Mr. Vivian
Chairman

Tel: (212) 573-9016
(212) 370-9392
Tlx: (ITT) 4941370

Member of IATA

# తస్మాత్! జాగ్రత్త

— మేర్లపాక మురళి

"'జీతాల్లు పెంచమని మీ ఆఫీసులో గొడవ గొడవగా వుందట కదా. సమ్మె చేస్తామని ఎవరైనా సోమరిపోతులు అంటే మీరూ ఓ ప్లేకార్డు పుచ్చుకుని తయారయ్యేరు. మీ పనేదో మీరు చూసుకోండి. అందరికీ కొత్త జీతాలు వస్తే మీకూ వస్తాయి. జాగ్రత్త!..." ఆఫీసుకు బయల్దేరు తుంటే మా ఆవిడ హితోపదేశం మొదలుపెట్టింది.

'జాగ్రత్త' అనే మాట చెవిన పడగానే పెద్ద విస్ఫోటనం జరిగినట్టు మొత్తం మనిషి నంతా కదిలిపోయాను. చిన్నప్పట్నుంచీ ఆ మాట వినీ వినీ విసుగెత్తిపోయాను.

'హోమ్‌వర్క్ చేసుకో! సాయంకాలాలు ఆట లేమిటి? అందరికంటే ఎక్కువ మార్కులు తెచ్చుకోవాలి. జాగ్రత్త!'

'రైల్లో మరచెంబు జాగ్రత్త. ఎవరైనా పట్టుకుపోతే కొంప మునుగుతుంది.'

'ఈ కాలేజీలో కొందరు ఏవేవో మాదకమాత్రలు వేస్కొ యూనియన్‌లోకి లాగుతారు. జాగ్రత్తగా వుండు.'

'నీ చేతిలో పుస్తకం ఏమిటి? చలమా! జాగ్రత్త. అలాంటి పుస్తకాలు చదివితే ఆలికీ, తల్లికీ భేదం తెలియకుండా పోతుంది.'

'భార్యను కంట్రోల్ చేసుకో! నువు మగాడివి. నీదే పై చేయిగా వుండాలి. ఎప్పుడూ పట్టు విడవకు జాగ్రత్త!'

ఇలా హితులూ, సన్నిహితులూ, తల్లిదండ్రులూ, గురువులూ ఎన్ని జాగ్రత్తలు చెప్పారో!

ఇన్ని జాగ్రత్తలు పాటించీ జీవితంలో నేను సాధించిం దేమిటి? గానుగెద్దు జీవితమా? శవాన్ని వుంచిన బండిలా బతుకును లాక్కురావడమా? ఇన్ని జాగ్రత్తలు పాటించకపోతే ఏమై వుండేది?

అసలు ఇంతకీ 'జాగ్రత్త' అంటే ఏమిటి?

ఇలాంటి సమయాల్లో నాకు ఠక్కున మానస గుర్తొస్తుంది. ఈ తిక్క ప్రశ్నలన్నిటికీ తను ఒక్కతే జవాబు చెప్పగలదు. కానీ మానస ఇప్పుడెక్కడుందో, ఏమైందో తెలియదు.

మానస ఎవరో నేనెప్పుడూ నా భార్యకు చెప్పలేదు. చెబితే ఏమౌతుందో తెలుసు కాబట్టి ఆ మాత్రం 'జాగ్రత్త' పడ్డాను.

మానస ఎవరో ఒక్క వాక్యంలో చెప్పమంటే నాకు చేతకాదు. 'మానస ఓ అమ్మాయి' - అని వూరకుండి పోతాను. అంతకంటే చెప్పుకునేందుకు కూడా నాకు ధైర్యం చాలదు.

ఎప్పుడో ఏడెనిమిది సంవత్సరాల క్రితం తనను మొదటిసారిగా చూశాను.

నేను రీసెర్చి స్కాలర్‌గా యూనివర్సిటీలో కొత్త అవతారం ఎత్తిన రోజులు. క్లాస్‌మేట్స్ అంతా ఎవరి వూర్లకు వాళ్ళు వెళ్లిపోవడంతో ఒంటరిగా మిగిలి పోయాను. ఏమీ తోచేది కాదు.

టౌన్‌కు దూరంగా, కొండ ప్రాంతానికి దగ్గరగా వుండడంవల్లో, మెడికల్ లైన్లో వుండే ఆడపిల్లలు చాలా ఈజీగా పడతారనే దుష్ప్రచారం విని వుండడం వల్లో సరిగ్గా తెలియదుగానీ రోజూ సాయంకాలం రూయా హాస్పిటల్ వరకు వెళ్ళి రావడం ప్రారంభించాను.

విస్తారంగా, బిల్డప్ మనిషిలా వుండే రూయా హాస్పిటల్, అతన్ని చూడడానికి వచ్చిన విజిటర్స్‌లా మెడికల్ కాలేజి హాస్టల్స్, ఇంకా సీలు విప్పని మందు సీసాల్లా తళతళ మెరిసిపోయే నర్సులు-స్టెత్‌ను మెడలో తగిలించుకుని, చాలా మంచి ప్రొఫెషనల్ చదువు తున్నామన్న గర్వం తొణికసలాడే మెడికోలు-అలా అన్నిటినీ, అందర్నీ పరిశీలిస్తూ ఆ సన్నటి తారు రోడ్ల మీద నడుస్తూ ఈవెనింగ్స్‌ని ఎంజాయ్ చేసేవాణ్ని.

రోజూ వెళుతుండడంవల్ల కొన్ని ముఖాలు పరిచయ మయ్యాయి. అందరికంటే నన్ను ఆకట్టుకుంది మానస.

మొదట చూడగానే ఆమె చాలా డిఫరెంట్‌గా అనిపించింది. అందర్రి అమ్మాయిల్లా భయం, భయంగా ఒదిగొదిగి ఆమె నడవడంలేదు. ఈ సంఘం మీద తనకే ధ్యాసా లేనట్టు చాలా నిర్లక్ష్యంగా వెళుతుండేది. ఆమె అందం కూడా అలాంటిదే. ఏదో 'సమ్‌థింగ్ స్పెషల్' ఆమె ముఖంలో కనిపించేది.

ఓ రోజు మెడికల్ కాలేజీ ఉమెన్స్ హాస్టల్ వైపు మలుపు తిరిగిన నాకు బాడ్మింటన్ ఆడుతూ కనిపించింది మానస. తనో, నేనో - ఎవరు ముందు చెయ్యెత్తేమో తెలియదుగానీ ఇద్దరం విష్ చేసుకున్నట్టు గాల్లో చేతులు వూపుకున్నాం.

నేనే మొదట అడ్వాన్స్ తీసుకున్నానేమోనని ఆ రాత్రి నిద్రపట్టలేదు. తను గొడవ చేస్తుందేమోనన్న అనుమానం కొద్దీ రెండో రోజు అటు వెళ్ళలేదు.

ఇలా మాటు వేయడం, పొంచి చూడడం, నంగి నంగిగా - ప్రవర్తించడం-ఇవన్నీ కూడా 'జాగ్రత్తపడడం'లో భాగమే.

మూడోరోజు వెళ్ళాను.

చిన్నగా అడుగులేస్తున్న నన్ను ఎవరో చేతులు తట్టి పిలిచినట్టనిపించి ఆగాను.

పక్కకు తిరిగి చూస్తే కాలేజీ క్యాంటీన్‌లో మానస.

తను మెడిసన్ చదువుతున్నట్టు తెలిసిందిగానీ ఏ ఇయరో తెలియదు. బాగా పరిచయమయ్యాక అడగాలని నిర్ణయించుకుని అటు నడిచాను.

ముగ్గురమ్మాయిల మధ్య ఆ సాయం సంధ్యలో మానస మెరిసిపోతోంది.



అంత ఫ్రీగా ఆడపిల్ల నవ్వడం చూడడం అదే మొదటిసారి నాకు. మా ఇంట్లో మా అమ్మ, అక్కలూ, వదినెలూ ఎవరూ ఇలా నవ్వరు. నవ్వడంలో కూడా వాళ్ళు జాగ్రత్తను పాటిస్తారు. పెదవులు విడీ విడకుండా, కణతలు అదర కుండా, బుగ్గలు సొట్టలుపడ కుండా...విరబూస్తున్న పువ్వును బలవంతంగా చిదిమేస్తున్నట్టు నవ్వుతారు.

'రోజూ క్రమం తప్పకుండా కనిపించేవారు. నిన్న ఏమైంది! ఇటొచ్చినట్టు లేరు. బైదిబై... ఏం తీసుకుంటారు? టీ... కాఫీ... ఛాయిస్ మీదే... కాని ఇక్కడ ఏదైనా ఒకలానే వుంటాయి కాబట్టి ఛాయిస్ లెస్ చూజింగ్... మనిషి ముందు ఎప్పుడైనా ఛాయిస్ వుంటుందంటారు. ఎగ్జిస్టెన్షియలిస్ట్‌లు... ఇక్కడ తప్పు" అని నవ్వుతోంది మానస.

అంత ఫ్రీగా ఆడపిల్ల నవ్వడం చూడడం అదే మొదటిసారి నాకు. మా ఇంట్లో మా అమ్మ, అక్కలు, వదినలు ఎవరూ ఇలా నవ్వరు. నవ్వడంలో కూడా వాళ్ళు 'జాగ్రత్త'ను పాటిస్తారు. పెదవులు విడీ విడకుండా,

కనురెప్పలు అదురుతుండగా, బుగ్గలు సొట్టలు పడకుండా, విరబూస్తున్న పువ్వును అతిశయంగా చిదిమేస్తున్నట్లు నవ్వుతారు. మరి ఈమె ఇంత హాయిగా ఎలా నవ్వగలుగుతోంది? ఈమెకు 'జాగ్రత్తలు' చెప్పేవాళ్ళు లేరా? లేక తనే ఆ మాటను డిక్షనరీ నుంచి తుడిచేసిందా?

ఏదిఏమైనా ఇప్పుడు నవ్వింది మా అక్క, మా వదిన, మా అమ్మ కాదు కాబట్టి ఆ నవ్వు చాలా 'రొమాంటిక్'గా వుంది.

సర్వర్‌ను పిలిచి కాఫీ చెప్పింది.

"టీ అంటే కప్పుతోనే తెస్తాడు. కాఫీ అంటే సాసర్ కూడా వుంటుంది. టీకి, కాఫీకి తేడా అదే ఇక్కడ. మీరు వైట్ డ్రెస్‌లో వున్నారు కాబట్టి కాఫీ చెప్పాను" అంది. మళ్లీ అదే నవ్వు... తేనెలో ముంచిన గులాబీ పువ్వు లను నా మీదకు ఎవరో విసురుతున్నట్టుంది.

కాఫీ వచ్చింది.

"ఎవరే ఈయన?" ఓ అమ్మాయి అడిగింది మానసను నన్ను కళ్ళతోనే చూపిస్తూ.

"నాకూ తెలియదు. మన క్యాంపస్‌లో కనిపిస్తు

> ❝
>
> ఆ చీకట్లో మానస మాట్లాడుతుంటే నాకు మాత్రం ఆమెను గట్టిగా హత్తుకోవాలనిపించింది. కానీ, ధైర్యం చాల్లేదు. ఆమె అడ్వాన్స్ తీసుకుంటే తప్ప ముందుకు అడుగు వేసే తెగువ లేక పోయింది నాకు.
>
> ❞

న్నారు రోజూ. అందుకే ఫ్రెండ్‌గా ఫీలై పిలిచాము. పేరు అంత ముఖ్యం కాదనుకుంటాను. అసలు మనిషికి పేరెందుకు వుండాలో నాకు అర్థం కాదు. ఈ బ్యాంక్ లావాదేవీలు, ఈ దస్తావేజులు, ఈ కీర్తి ప్రతిష్టలూ ఇవేమీ లేకపోతే పేరు అవసరమేముంది? ఇవన్నీ వద్దాయి కనుకే ప్లాస్టర్‌లాగా పేరు ముఖానికి తగిలించు కుంటు న్నాం..."

మానస చెప్పుకుపోతోంది.

కాఫీ నాకు మింగుడు పడడం లేదు. ఆడపిల్లలు అలా




మాట్లాడడం నాకు అనుభవంలో లేని విషయం. మా ఇంట్లో ఆడవాళ్ళంతా నీళ్ళ జగ్ మూత సరిగా పడడంలేదనో, గొడుగు మువ్వలు విరిగిపోవడం మీదనో, దేవుడి పటాల మీద దుమ్ము పేరుకుపోవడం మీదనో గంటల తరబడీ మాట్లాడుకునే వాళ్లు. మరి ఈ అమ్మాయి...? మనిషికి పేరు అనవసరమంటోంది.

అలా ప్రారంభమైన మా పరిచయం మరో నెలకు సాయంకాలాలు ఇద్దరం కలుసుకునే వరకూ వచ్చింది.

నే వెళ్ళేసరికి రెడీగా వుండేది మానస.

హాస్పిటల్‌కు దూరంగా అస్పృశ్యుల ఇళ్ళలాగా టీబీ వార్డు, క్యాన్సర్ వార్డూ, పోస్టుమార్టమ్ గదీ వుండేవి. అక్కడి నుంచి అన్ని వైపులకు చిన్న తారు రోడ్లు వుండేవి. ఆ రోడ్ల మధ్య కూర్చునే వాళ్ళం. అక్కడ జన సంచారం చాలా తక్కువగా వుండడం వల్ల ఇబ్బంది వుండేది కాదు.

గంటల తరబడి ఆ రోడ్లలో కూర్చునే వాళ్ళం.

చీకటి పడగానే టౌన్‌లోని దీపాలన్నీ విచ్చుకునేవి.

''ఆ లైట్ల పైన ఆకాశంలో నక్షత్రాలు... మనం రెండు చుక్కల ప్రపంచాల మధ్య కూర్చున్నట్టు లేదూ' అంది మానస ఓ రోజు.

మానస లాంటి ఆడపిల్ల దగ్గర మనం ఏమీ మాట్లాడలేము. మనకు తెలియకుండానే మనం 'జాగ్రత్త' పడతాం. ఆమెకున్న నిష్కల్మషత మనకు వుండదు కనుక, దీన్ని ఆమె ఎక్కడ గుర్తిస్తుందోనన్న భయంలోంచి పుట్టిన 'జాగ్రత్త' అది.

కార్తీక మాసపు వెన్నెల్లో మానసలాంటి ఆడపిల్లతో అలా వూరికి దూరంగా కూర్చున్నప్పుడు నాలో జరిగే రియాక్షన్లు ఎన్నో.

''కాలేజీలో ఏ ఆడపిల్లో ప్రేమా దోమా అని వెంటపడుతుందేమో జాగ్రత్త. ఆడపిల్ల అందం అంతా పెళ్ళి అయిన సంవత్సరం వరకే. ఆ తర్వాత ఏ ఆడపిల్ల అయినా ఒకటే మగాడికి. అనుభవంతో చెబుతున్నాను గుర్తుంచుకో'' అని మా నాన్న ఎప్పుడో హెచ్చరించాడు. లేకుంటే ఈ పాటికి 'మానస మాయ'లో పడిపోయే వాడ్ని.

''ఈ రోజు కాస్త త్వరగా వెళ్ళాలి. అనాటమీ రికార్డు పూర్తి చేయాలి. రాయకపోతే మా అనాటమీ ప్రొఫెసర్ చాలా నొచ్చుకుంటాడు. ప్రొఫెసర్ అంటే ఏ ఏభై ఏళ్ళవాడో అనుకునేవు. జస్ట్ థర్టీఫైవ్. చాలా స్టైల్‌గా వస్తాడు క్లాస్‌కి. అనాటమీ చదివి శరీరం మీద అంత ఆకర్షణ పెంచుకోవడం క్లైట్ కాంట్రడిక్టరీ కదూ.''

ముత్యాలదండ తెగి పాలరాతి గచ్చుమీద చెదిరినట్టు నవ్వుతోంది మానస.

''అందుకే ఆయనంటే నాకెంత లవ్వో'' అంది నవ్వుతూనే.

ఒక్కసారి బిత్తరపోయాను. అంటే ఆ ప్రొఫెసర్‌కీ, మానసకూ ఏదో సంబంధం వుందని గట్టిగా నమ్మి వాళ్ళిద్దర్నీ మంచంలో వూహించుకుంటున్నాను.

ఎదుటి వ్యక్తి మాటల్లో గూఢార్థాలు వెదకడం, ద్వంద్వార్థాలు లాగడం, ఆ వ్యక్తి కంటే నైతికంగా నేను గొప్పవాడినని చంకలు గుద్దుకోవడం చిన్నప్పట్నుంచీ నే పొందిన తర్ఫీదులో భాగం.

ఇవేమీ తెలియని మానస చెబుతోంది. ''మా దూరపు చుట్టం ఒకామె వుంది. పన్నెండు మందిని కన్నది. మా గైనకాలజీ మేడమ్ కంటే ప్రసవం గురించి గొప్పగా చెబుతుంది. అంతమందిని కన్నా ఆమెకు ఒక్కసారీ ప్రసూతి వైరాగ్యం రాలేదట. ఇప్పుడు ఆమెకు డెబ్భై ఏళ్ళు. ఇప్పటికీ ఎంతో ఓపిగ్గా మునిమనమల్ని ఆడించుకుంటూ వుంది. పిల్లలంటే అంత గొప్ప ప్రేమ ఆమెకు... ఐ లవ్ హర్''

మరోసారి దెబ్బతిన్నాను నేను. ఎదుటి మనిషి మీదున్న తన ఇష్టాన్ని 'లవ్' అనే పదంతో వ్యక్తీకరిస్తుం దన్నమాట మానస. ఇంతకు ముందు నేను వూహించు కున్న 'బ్లూఫిల్మ్' అంతా నా పైత్యమేనని తెలిసొచ్చింది.

మానసకు మగా, ఆడా భేదం కూడా తెలియదు. మనిషికి పేరు అనవసరమనే పిల్ల అలాంటి జాగ్రత్తలు పాటిస్తుందనుకోవడం భ్రమే.

ఏ విషయాన్నైనా చాలా ఫ్రీగా, ఫ్రాంక్‌గా మాట్లాడేస్తుంది.

ఆ రోజు ఇద్దరం పోస్ట్‌మార్టమ్ గది వరండాలో కూర్చున్నాం. ఎదురుగా వున్న చెట్టు వెన్నెలను జల్లెడ పడుతోంది. కొండగాలి బద్ధకంగా కిందకు పారుతోంది.

''నిన్నటి నుంచి చిరాకుగా వుంది... మెన్సెస్... ఈ మూడు రోజులూ నరకం. అసలు ఆడపిల్లకు డిప్రెషన్ మొదలయ్యేది దీంతోనే. అందుకు బెస్ట్ ఎంగ్జాంపుల్ నేనే''

నిశ్శబ్దంగా వింటున్నాను.

''అప్పుడు నాకు పధ్నాలుగేళ్ళు. శారీరకంగా ఎదిగానుగానీ మనసు ఇంకా బాల్యం దండానికి వేలాడుతూనే వుంది. అప్పుడు మేము కాళహస్తిలో వుండే వాళ్ళం. ఓ రోజు ఇంటికి పిన్నీవాళ్ళు వచ్చారు. మహా సందడిగా వుంది. సాయంకాలం అందరం గుడికి వెళ్ళా లనుకున్నాం. నేనైతే నాలుగు గంటల నుంచే తయారు కావడం మొదలుపెట్టాను. మేకప్ అంతా అయ్యాక చెప్పుల్లో కాళ్ళు దూర్చుతున్న నాకు పావడా చెమ్మగా తగిలింది. ఏం జరిగిందో మా అమ్మ గుర్తించింది.''

''మరి ఇప్పుడు నువు గుడికి రాకూడదు, ఇంట్లో వుండు'' అని అందరూ వెళ్ళిపోయారు.

''ఒంటరిగా ఇంట్లో వుండిపోయాను. జీవితంలో మొదటిసారిగా నా మీద నాకే జాలేసింది. ఆడపిల్ల మీద ఇంట్లో వాళ్ళే కాక ప్రకృతి కూడా అజమాయిషీ చెలాయిస్తుందని తెలిసిపోయింది. ఆ రాత్రంతా ఏడ్చాను నా నిస్సహాయతను తలచుకుని. ఇలాంటి సంఘటనలే ఆడపిల్లకు ఎక్కడలేని నిరాశా నిస్పృహలు కలిగిస్తాయని పించింది.''

మానస చెప్పిందంతా 'ట్రాష్' అనుకున్నాను.

''డిబోవర్ 'ది సెకండ్ సెక్స్' పుస్తకాన్ని ఆడపిల్ల లందరికీ ఉచితంగా పంచాలనిపిస్తుంది నాకు'' అంది కాసేపాగి.

అలాంటి పుస్తకాలు చదివే మానస చెడిపోయింది. అందుకే మా ఇంట్లో ఆడపిల్లల్ని బొమ్మరిల్లు చదవ డానికి కూడా అనుమతించరు. అదే బెస్ట్ కూడా. ప్రతి ఆడపిల్లా మానసలా తయారైతే ఇంకేమన్నా వుందా? ఈ కుటుంబ వ్యవస్థ కూలిపోదూ!

ఆ చీకట్లో మానస మాట్లాడుతూ వుంటే నాకు మాత్రం ఆమెను గట్టిగా హత్తుకోవాలనిపించింది. కానీ ధైర్యం చాల్లేదు. ఆమె అడ్వాన్స్ తీసుకుంటే తప్ప ముందుకు అడుగువేసే తెగువ లేకపోయిందినాకు. నాలో జరిగే ఈ పరిణామాలను తను గుర్తించలేకపోయింది. అందుకే ఓ రోజు చాలా క్యాజువల్‌గా తన చేతిని నా చేతుల్లో వుంచింది.

ఆ రోజూ యథాప్రకారం క్యాన్సర్ వార్డు నుంచి హాస్పిటల్‌కు వెళ్ళే రోడ్లో కూర్చున్నాం.

వేసవి కాలపు వెన్నెల ఎగ్జయిటింగ్‌గా వుంది.

ఏదో మాట్లాడుతున్న మానస తక్కున ఆగింది.

ఏమిటన్నట్టు నా ముఖాన్ని ప్రశ్నార్థకపు గుర్తులోకి మార్చాను.

''ఈవెనింగ్ బజార్లో ఈ కొత్త ఎలక్ట్రానిక్ వాచ్ కొన్నాను. ఎలా వుంది?'' అని తన ఎడమ చేతిని నా వైపుకు జరిపి తొడమీద ఆనించింది.

అప్పుడు నేనేమైపోయానో ఇప్పటికీ గుర్తే. మనిషి నంతా కదిలిపోయాను. రక్తం రన్నింగ్ రేస్ ప్రారంభిం చింది. కొత్త ఆవిర్లు గుండెచుట్టూ కమ్ముకుంటు న్నాయి.

తను చెప్పుకుపోతోంది ''ఈ బుల్లి వాచ్ ఖరీదు థర్టీఫైవ్ రుపీస్. అనంతమైన కాలాన్ని ఈ చిన్ని పరికరం కొలుస్తుందంటే ఎంత ఆశ్చర్యంగా వుంటు ందో! రాత్రంతా ఈ వాచ్‌ను చూస్తూ గడిపాను. కాలం అంటే ఏమిటి? అని, ప్రారంభమైన ఆలోచన చాలాదార్లు తొక్కి చివరికి నిద్రలో కలిసి పోయింది. కాలం అంటే ఏమిటన్న మౌలిక ప్రశ్నకు కాంట్ చెప్పిన జవాబు గుర్తుకొస్తే భయమేస్తుంది. కాలం, స్థలం... ఇవన్నీ మనసు కల్పించుకున్న భావన అన్నాడు ఆయన. మన అనుభవంలో వున్న అనంతమైన విషయాలను 'ఐడియా'ల కింద కుదిస్తే ఎంత షాకింగ్‌గా వుంటుందో కదా. టైమ్ అయిపోయిందని కాలేజీ గేట్లు మూయించే ప్రిన్సిపాల్, లేట్ రిజిస్టర్‌లో సంతకాలు పెట్టమని సర్క్యులర్ పంపించే ఆఫీసర్, రాహుకాలం లెక్కవేసుకునే పురోహితుడూ... వీళ్ళకు కాంట్ కాలాన్ని నిర్వచించిన విధానం చెబితే ఎలా వుంటు ంది...?''

ఆమె చెబుతున్నది వినిపిస్తున్నదే కానీ అర్థం కావడం లేదు. ఇంకా తన చేయి నా తొడమీదే వుంది.

తనకైతే ఏ స్పృహా లేదు.

తనకి 'వ్యక్తిగతం' లేదు. తన ఆనందాన్నీ, తన విషాదాన్నీ 'యూనివర్సలైజ్' చేసుకుంటుంది. అందుకే ఆమెకు వ్యక్తిగతమైన తాపత్రయం చాలా తక్కువ. ఈ స్థాయివల్లే ఆమె 'రూట్స్' చదివి ప్రపంచంలోని నీగ్రో లందరినీ ప్రేమించగలుగుతుంది. శ్రీశ్రీ ఫావరెట్ డ్రింక్ అని 'రమ్ము'ని ఇష్టపడుతుంది. తన సుఖదుఃఖా లను జనంలో వెదుక్కోగలుగుతుంది. ఇన్నీ తెలుసు కాబట్టే ఆమె చేతిని తాక లేకపోయాను.

మరో ఆర్నెల్లకే మానసకు దూరమయ్యాను.

> ''తనకి 'వ్యక్తిగతం' లేదు. తన ఆనందాన్నీ, విషాదాన్నీ, యూనివర్సలైజ్ చేసుకుంటుంది. అందుకే ఆమెకు వ్యక్తిగత తాపత్రయం తక్కువ. తన సుఖ దుఃఖా లను జనంలో వెతుక్కోగలుగుతుంది.''

చివరిసారి నా వెడ్డింగ్ కార్డ్ పట్టుకుని వెళ్ళాను.

''నీ పెళ్ళా! ఎవరితో?'' చాలా క్యూరియాసిటీతో అడిగింది.

పెళ్ళి పత్రిక అందించాను.

వెన్నెల్లో కవరు మీద రాసిన పసుపును గమనించింది.

''ఇన్విటేషన్స్ మీద ఇలా పసుపు రాస్తే శుభం కలుగుతుందని నువ్వూ నమ్ముతావా? ఇలాంటివన్నీ నాన్సెన్స్‌గా అనిపించవూ? మీ ఇద్దరి మీదా నమ్మకం లేనట్టు ఈ ముహూర్తాలూ, ఈ పసుపు రాయడాలూ చేయడం ఎంత దారుణం? ఇలా చేయడం మిమ్మల్నిద్ద రినీ అవమానించినట్టు కాదూ? పెళ్ళితంతు పేరుతో జరిగే ఇవన్నీ ఎంత వేస్ట్? మనం ఏమీ ప్రశ్నించకుండానే పెద్దలు చెప్పినవన్నీ చేసేస్తుంటాం. ఈ పెళ్ళి పత్రికే చూడు, 'జగతి పితరౌ వందేతో ప్రారంభమై గోల్డెన్ ప్రెస్-పుత్తూరుతో ముగుస్తుంది. ఆ శ్లోకం అర్థం ఏమిటో మనకు తెలియదు... కానీ...''

ఇదంతా వితండ వాదమని, ఇలాంటి వాళ్ళతో 'జా[గత్త'గా వుండమని మా వాళ్ళు ఏప్పుడో హెచ్చరించారు.

అందుకే ఏమీ మాట్లాడకుండా తలదించుకున్నాను.

మరో అరగంట కూర్చున్నాక లేచి వచ్చేశాము.

ఆ తరువాత మానసను ఎప్పుడూ చూల్లేదు.

జీవితం బాగా కుంచించుకుపోయిందని అనిపించినప్పుడంతా మానస మనసులో మెదిలేది. ఈ మధ్య మరీ ఎక్కువగా గుర్తుకొస్తోంది.

ఇన్ని ఏళ్ళ తరువాత నాకు నేనే ప్రశ్నలు వేసుకోవడం మొదలైంది. దిస్ ఈజ్ టూ లేట్.

బతుకు గుడ్డిదే కాదు మూగది కూడా అని ఫీలవుతున్న సమయంలో మా అత్తమ్మ వాళ్ళ దగ్గర్నుంచి ఉత్తరం వచ్చింది.

నేనూ, మా ఆవిడా బయలుదేరి వెళ్లాం.

ముచ్చటగా మూడు రోజులు గడిపాక తిరుగు ప్రయాణం అయ్యాం.

సాయంకాలం ఆరు గంటలకు నెల్లూరులో బయల్దేరిన బస్సు నాయుడుపేటకు వచ్చేసరికి ఎనిమిది దాటింది.

"పది నిమిషాలు ఆగుతుంది బస్సు. మీల్స్ చేసే వాళ్ళుంటే చేయండి" అని కండక్టర్ దిగాడు.

మా ఆవిడకి చెప్పి కాలక్షేపం కోసం కిందకు దిగి, సిగరెట్ వెలిగించాను.

ఎవరో ఓ పిచ్చిది చుట్టూ మూగిన కుక్కలను తప్పించుకుంటూ వుంది.

నా దృష్టి అటు మళ్ళింది.

ఓ క్షణంలో నా రక్తమంతా ఆవిరైపోయినట్టు బలహీనపడిపోయాను.

ఆమె మానస.

చంకన ఏవేవో కాగితాలున్నాయి. భుజానికి ఓ పాత లెదర్ బ్యాగ్ వేలాడుతోంది. ముడుచుకు పోయినట్టు బిగదీసుకుపోయిన చీర మురికిగా వుంది. రెండు మూడు చిరుగులతో వున్న జాకెట్టు భగ్న హృదయంలా వుంది.

కుక్కల్ని తప్పించుకుంటూ మానస కింద పడి వున్న సిగరెట్ పెట్టెల్నీ, చిత్తు కాగితాలనూ ఏరుకుంటోంది.

నా నాలుక తడి ఆరిపోయింది. విపరీతమైన దాహం వేస్తోంది. ఏదో తెలియని బాధ గుండెని కెలికేస్తోంది.

అలా ఎంతసేపున్నానో తెలియదు.

హారన్ వినిపించింది.

మా ఆవిడ విండోలోంచి ముఖం పెట్టి పిలుస్తోంది.

ట్రాన్స్‌లో వున్నట్టు కదిలి బస్సెక్కాను. కండక్టర్ మిగిలిన వాళ్ళకోసం అరుస్తున్నాడు.

"అలా చూడండి" అని మా ఆవిడ డొక్కలో పొడిచింది.

ఆలోచనల గొలుసు తెగింది.

తను వేలుపెట్టి చూపిస్తున్న వేపుకు కళ్ళను తిప్పాను.

డ్రైవర్ పక్కన, పై భాగాన 'దొంగలున్నారు జాగ్రత్త' అని రాసి వుంది.

"చదివారు కదా... మొద్దు నిద్ర పోకుండా మెలకువగా వుండండి" అని కళ్ళు మూసుకుంది మా ఆవిడ.

అదే మానస అయితే "అలా రాయడం బస్సులోని అందర్నీ అనుమానించడం కాదూ" అంటుంది.

మళ్ళీ నాకు ఫండమెంటల్ డౌట్ వచ్చింది.

గబుక్కున మా ఆవిడ్ని లేపాను.

తను విసుక్కున్నట్టు నా వైపు చూసింది.

"అసలు జాగ్రత్త పడడమంటే ఏమిటే?" అని అడిగాను.

ఏమిటీ పిచ్చిప్రశ్న అన్నట్టు మా ఆవిడ నా వైపు విస్మయంతో చూసి "బస్సులో రాసింది చూశారు కదా. మనం తప్ప మిగిలిన వాళ్ళందరూ దొంగలేనని, మన సామాను భద్రపరుచుకోవడమే జీవితంలో జాగ్రత్త పడడమంటే" అంది.

జ్ఞానోదయం అయింది నాకు.

మానసకంటే నేనూ, మా ఆవిడ ఎందుకంత 'సుఖంగా' బతకగలుగుతున్నామో కూడా అర్థమైంది.

●

తెలుగు కళా సమితి (మ్యాకెర్బీ) వారి కార్టూన్ల పోటీలో బహుమతి పొందిన కార్టూన్



# రేపటి...

కథకు-
గంటలూ,
తేదీలూ
రోజులూ లేవు!
వున్నదల్లా ఓ ప్లే!

*    *    *

సమయం తెలియదు
పగలా? రాత్రా?
అంతకంటే తెలియదు!
మరేం తెలుసు?



నాకేం తెలుసో నీ కెందుకు?
మరి, మీరంతా ఎక్కడికెడుతున్నారు?
రా, చూద్దువు గానీ-

*    *    *

అక్కడ-
ఆ గదిలో అంతా చీకటిగా వుంది
ఎక్కడ ఏం వుందో
ఏం లేదో తెలియడం లేదు



ఐనా, ఆ గదంతా సువాసనలతో
మత్తు మత్తుగా వుంది!
ఆ గదిలోకి ఒక్కొక్కరే
అడుగు పెట్టడం తరువాయి
అంతా తెలిసిపోయినట్టే వుంటుంది
బయట పెద్ద క్యూ నిలబడి వుంది.
అందరూ తలో విధంగా వుండి
వివిధ భాషల్లో మాట్లాడుకుంటున్నారు
ఎవరెవరు ఎందుకు ఏం మాట్లాడుకుంటున్నారో తెలియడం లేదు!
ఐనా, మాట్లాడుతూనే వున్నారు.
మధ్య మధ్య ఆ చీకటి గది వేపు
దృష్టి నిలుపుతూనే వున్నారు.
అక్కడున్న వారందరికీ వరుసగా
నెంబర్లు తగిలించి వున్నాయి

ఒకటీ... రెండూ... మూడూ...ఇలా...
ఇంతలో ఎక్కడి నుంచో బహుశా,
ఆ గదిలోంచికావచ్చు గంభీరంగామాటలు
వినిపించసాగాయి.
అందరూ నిశ్శబ్దంగా వినసాగారు
ఎవరికి వారు బుద్ధిమంతుల్లా నిలబడి
తలలూపసాగారు
యస్. నెంబర్ వన్. ఇప్పుడు మీరు
లోపల కెళ్ళొచ్చు
ఆ నెంబర్ వన్ లోపలికి పిలుపురావడమే
గొప్ప పండుగన్నట్టుగా గర్వంగా లోపలికి
అడుగుపెట్టాడు
ఆ చీకటి గదిలో ఎవరూ లేరు
చుట్టూ చూశాడు

ఎవరూ కనిపించలేదు
గొంతెత్తి పిలుద్దామనుకున్నాడు
నోరు పెగల్లేదు
కాళ్ళు కదల్లేదు
కొన్ని క్షణాలు...
ఇంతలో, ఆకాశవాణి నుంచి ఎవరో
మాట్లాడుతున్నట్టుగా వినిపించింది.
"నీ పేరు?"
పేరు వుంటేగదా చెప్పడానికి?
రాజకీయంలో ఎప్పుడో చచ్చిపోయింది!
"నెంబర్ వన్"
"ఏం చేస్తుంటావ్?"



"ఐదొందల ఎకరాల
పొలం వుంది.
దాని మీద వచ్చే
రాబడితో ఏం
చెయ్యాలో
తోచక రాజకీయాల్లోకి దిగాను. తద్వారా
దేశ సేవ చేయాలనుకున్నాను. మీరు
గమక సీటు ఇస్తే సునాయాసంగా
గెలుస్తాను"
"ఇంకా నీ అర్హత లేమిటి?"
"మీరు గనుక దయ తలిస్తే అర్హత
సంపాదిస్తాను"
"సరే, ఇక నువ్వెళ్ళొచ్చు"
"మరి, నా సీటు సంగతి..."
"సీటు నీకే. వెళ్ళి మన పార్టీ తరపున
ప్రచారం చెయ్యి"
"చిత్తం"
నెంబరు వన్ నిష్క్రమించిన మరుక్షణం
నెంబరు టు ప్రవేశం-
"ఏమిటి నీ అర్హతలు"
"క్రితంసారి ఎలక్షన్లో నిలబడి, గెలిచి
అనుభవం సంపాదించాను. దాదాపు
పాతిక లక్షలు సంపాదించాను.
"ఇంకా?"



నెంబర్ రెండు అటూ ఇటూ చూసి
మాట్లాడకుండా వూరుకుండిపోయాడు.
"ఏం మాట్లాడవ్?"
"ప్రత్యర్థి వర్గాలను నా వేపు
తిప్పుకోవడానికి
అనేకం చేయరాని పనులు చేశాను"
"శషభాష్! ఈ సీటు నీకే. వెళ్ళు. వెళ్ళి
ప్రచారం మొదలుపెట్టు"
"నెంబర్ త్రీ"
ఒక్క క్షణం... నిట్టూర్పు!
అమ్మయ్యా లోపలకొచ్చాడు!
"నా పేరు సత్యారావు. నిజాయితీగా

**When you need to make the right move.**



Triveni Gurikar

Sales Representative
1236 Route 46
Parsippany, NJ 07054
201/335-6400 or 201/335-0118



DEGNAN & BOYLE REALTORS

THE SIGN OF EXPERIENCE

ITS

**Independent Travel Services**

We Handle:

Itinerary Planning

Airline, Hotel, and Cruise Reservations
Special Package Tours, Group and Charter Reservations
International and Domestic Tours
Rail Travel, Corporate Travel, Car Rentals
Airport- Hotel Transportation
Visas and Passports

**And Club Med**

**We Determine The Best Rates According to Client Needs**

Personal and Professional Travel Planning
Fully Computerized

**We Also Provide Cruise Videos**

**All Major Charge Cards Accepted**

**Phone (215) 670-2668**

**1111 Independence Ct.**
**West Lawn, PA 19609**
**Prabha V. Maruvada**
Travel Consultant

# Swarna Jewelers

284 Queen Anne Road, Teaneck, NJ 07666

**Phone: (201) 836 - 8802 Fax : (201) 836 - 4640**

*Dealers in*

**22 Kt / 24 Kt Jewelery & Gold**

Bangles — Coins
Chains — Bars
Rings — Kadas
Necklaces

We specialize in

**MAIL ORDER AND EXHIBITION SALES**

*Call for details on venue and time for*

EVENT NEAREST TO YOUR PLACE

**ALSO REGULAR PERSONALIZED SALE BY APPOINTMENT**
**DURING WEEK DAYS BETWEEN 10 AM TO 8 PM**

**Krishna Rao & Jayabharathi**
**Korapati**

- **Latest Designs**
- **Reasonable Price**
- **Excellent Workmanship**
- **Guaranteed Quality**

FROM ROUTE 80 E AND NJ TURNPIKE N: Take Exit 70, and follow 70B for Teaneck; Turn Left on Third Light for Queen Anne Road; FROM ROUTE 4: Take exit for Queen Anne Road. FROM NY CITY (WASHINGTON BRIDGE): Take Route 80 Local and Exit 70 and then Take Left on First Light and Left on Third Light for Queen Anne Road.

బ్రతుకుతున్నాను. ఆనాడు దేశ స్వాతంత్ర్యం కోసం
జైలుకెళ్ళాను. లాటీ దెబ్బలు తిన్నాను.
వున్న లక్షలాది
రూపాయిలు దేశం కోసం ఖర్చు పెట్టాను. ఐనా, నాలో
దేశానికి ఇంకా ఏదో చెయ్యాలనే ఆశ చావలేదు''
''మంచిది...ఊ... ఐతే..''
''నిజాయితీపరుడుగా, నిష్కళంక వ్యక్తిగా
నాకు ప్రజల్లో పేరుంది. కావాలంటే



మీరు నా గురించి
వాకబు చేసుకోవచ్చు. నా నిజాయితీని గుర్తించి
నాకు సీటు ఇప్పించండి''
నవ్వు!
''ఇక మీరు వెళ్ళొచ్చు''
''మరి నాకు సీటు...''
''మీరు వెళ్ళవచ్చునంటున్నాం''
వరుసగా చాలా నెంబర్లని ఇంటర్వ్యూ చేయడం జరిగింది
ఐనా, ఇంకా సంఖ్య పెరుగుతూనే వుంది.
నెంబరు నూట ఇరవై నిలబడి చెబుతున్నాడు
''ఈ సీటు నాకిస్తే చాలా సునాయాసంగా గెలుస్తాను
ఓటుని రెండు వందలకిచ్చి కొనగల
స్తోమత వుంది నాకు
అదీ గాక, సారా కాంట్రాక్టులు చేసి కోట్లు సంపాదించాను.
నా సీటుతో పాటు మరో అరడజను
సీట్లు మనని గెలిపించగలను''
''చాలా సంతోషం. ఇటువంటివారే మనక్కావలసింది''
పొగడ్తలు... స్తోత్రాలు!



''నా నెంబరు రెండు వందలు. గత
పాతిక సంవత్సరాల నుంచీ
ఈ సీటునే అంటి పెట్టుకుని వున్నాను.
ఈసారి మా అల్లుడికీ,
మా అబ్బాయికీ సీట్లు ఇప్పించండి. ఈ
మూడు సీట్లూ గొప్ప
మెజారిటీతో గెలవడమేకాకుండా అవతల
అభ్యర్థులకు డిపాజిట్లు
కూడా రాకుండా చెయ్యగలను''
''ఎలా''
చిరునవ్వు
''బాలెట్ పెట్టెల దగ్గర మన మనుషులే వుంటారు. ప్రత్యర్థి
మనుషులను సంవత్సరం క్రితమే కొన్ని లక్షలు పెట్టి
కొనేశాను. అదీగాక ప్రత్యర్థి వర్గానికి
నా పేరు చెబితే
సింహస్వప్నం''
''ఎందుకని''
మౌనం!
''ఫరవాలేదు. చెప్పు''



''వాళ్ళ మనుషుల్ని అయిదుగుర్ని
హత్య చేయించాను''
''వెరీ గుడ్! ఎలక్షన్‌లో గెలవడానికి
అన్ని హంగులూ తెలుసుకున్న
జ్ఞానివి. నీకు ఓటమనేది తెలియదు. నీకు
జయమగుగాక!''
''అంతా మీ ఆశీర్వాద బలం''
జయహో! జయహో!
* * *

ఎన్నికలు
అలజడి
ఉద్రిక్తత
మంటలు
హత్యలు
మానభంగాలు
కాల్పులు
ఐనా-
పరిస్థితి ప్రశాంతంగానే వుంది
క్రితంసారి ఎన్నికల కంటే- ఈసారి
గణనీయంగా ఓటర్లు అధిక సంఖ్యలో
తమ ఓటు హక్కును వినియోగించు



కున్నారు
భళీ!
ప్రజల్లో రాజకీయ చైతన్యం మేల్కొంది!
అంతకంటే ఇంకేం కావాలి?
ఫలితాలు తెలిశాయి.
షరా మామూలే!
* * *

సారా సేసాలూ
బరిసెలూ
భూకామందులూ
ప్రజా బంధువులూ
అందరూ చాలా ఆనందంగా
ఒకేచోట కలుసుకున్నారు
ఎవరెవరు ఎంతెంత ఖర్చు పెట్టిందీ
ఎవరెవరు ఏం చేసిందీ
ఎవరు ఎవర్ని ఏం చేసిందీ తెలుసుకున్నారు!
గొప్పవాళ్ళమని పొంగిపోయారు.
చాలా సంతోషం!
అదే గదా కావలసింది.
''గొప్ప వాళ్ళకూ జిందాబాద్!
అసలు కథ ఇప్పుడే మొదలయింది
పదవుల కోసం
పెదవుల కంటే
రుచికరమైనవి
పదవులు!
పదవులుంటే-
సుకుమారమైన
పెదవులు పొందవచ్చు
ఇష్టం వచ్చినట్టు పెదవులూ
కదపవచ్చు!
అందుకే- ఆ పదవులు
తమక్కావాలంటే
తమక్కావాలని వాదాలు
పెంచుకున్నారు
గంటలూ, రోజుల తరబడి
చర్చలు, రాయబారాలూ జరిగాయి
అసంతృప్తితోనే ఎట్టకేలకు ఒక
అంగీకారం కుదిరింది!
* * *

ఎంతకాలమైందో తెలియదు!
అధికారంలో ఐశ్వర్యాలు అనుభవిస్తున్న
వారికి కాలం తెలియకపోవడంలో
ఆశ్చర్యం లేదు కదా!
ఐతే- అన్నీ అనుభవించేవారిలోనే
ఎదుటవారిని కూడా చూసి 'అసూయ'



పడడం జరుగుతూ వుంటుందనుకుంటాను!
మళ్ళీ అందరూ ఒక చోట చేరారు.
ఆ భవంతి లోపల అతి దారుణమైన
నిశ్శబ్దం ఆవరించి వుంది. అక్కడ
కూర్చున్న వారి ముఖాల్లో దైన్యం, ఆందోళన
విచారం గూడు కట్టుకుని వున్నాయి!
కోట్లు సంపాదించినవారూ
హత్యలు చేయించినవారూ
జగడాలు సృష్టించినవారూ
అందరూ అక్కడే వున్నారు
ఐనా, ఎవరికీ మాట పెగలడం లేదు!
బయట మాత్రం-
ఆ భవంతి చుట్టూ ప్రజలు గుమిగూడి
ఏక కంఠంతో అరుస్తున్నారు.
వాళ్ళ అరుపుల్లో
కోపం వుంది.
క్రోధం వుంది!
నిముషాలు, గంటలూ గడుస్తున్నాయి.
నెమ్మది, నెమ్మదిగా ఆ భవంతి
తాలూకు గోడలు బీటలువారుతున్నాయి.
బీటలువారుతున్న ఆ పునాదుల నుంచి
ఏ శక్తి ఎప్పుడు పుట్టుకొస్తుందో తెలియదు!
అంతవరకూ-
ఆ భవంతి చుట్టూ హాహాకారాలు
మిన్నుముట్టుతూనే వుంటాయి!

—నందం రామారావు

## రాళ్ళు - [illegible]

వింటూన్న రెండోరాయి గుండెలు మంచులా కరిగాయి.

ఇంతలో సుడిగాలి ముంచుకొచ్చింది! చూస్తుండగానే ఉరుములూ, మెరుపులూ... కుంభ వృష్టితో భయంకరమైన తుఫానులా మారింది... వటవృక్షం కొమ్మలన్నీ విరుగుతూ, తలోదారీ ఎగిరి పోవడం మొదలెట్టాయి! ...రంగు రంగుల పూలన్నీ రాలి మురికి నీళ్ళల్లో పడిపారిపోతున్నాయి!

బీభత్సం!

ఒక్కసారిగా అణుబాంబులా కొట్టిన హోరు గాలికి ఆకులూ, అలమూ, చెత్తా చెదారమూ పుంఖాను పుంఖాలుగా విజృంభిస్తుంటే, కిటికీలోంచి నాపరాళ్ళు రెండూ ఎగిరి చెరో పక్కకు మురికి కాలవలో పడ్డాయి.

మొదటి రాయి ఏడుస్తూ అంటూంది-

''అక్కా! దిగులు పడకు. మానవత్వం లేని యీ దానవుల కొంపలో జరిగే అత్యాచారాలు చూస్తూ భగవంతుడింకా ఎన్నాళ్ళూరుకుంటాడు? మళ్ళీ మరో జన్మంటూ వుండి, కలవక కలవక మనం కలుస్తే, మనిషి ''మనిషి''గా బతికేవాడి ఇంటిలోనే కాపురం చేద్దాం. వెళ్ళొస్తా''

''అవునే చెల్లీ... అప్పుడీ మాయదారి కవులకు గూడా బుద్ధి చెబుదాం- మనలాంటి రాతిగుండెలీకాలపు మనిషి గుండెలంత నీచమూ, కర్కశమూ కాదని...''

రోదసి రోదిస్తున్న మూలుగు... ఉరుములూ, మెరుపులూ మళ్ళీ మళ్ళీ గర్జిస్తూ, వెలుగుతూ, అలిసి సమసిపోయాయి. బెదిరిన పక్షుల కలకల మాటుమణిగిపోయింది.

వటవృక్షం కింద మారణ నిశ్శబ్దం!!

తాసిల్దారు కోడలు శవం కాలికాలి, గుర్తు పట్ట లేకుండా నల్లగా చీకట్లో కలిసి పోయింది.

దూరంగా చెరో కాలవలో, రెండు నాపరాళ్ళు దిగ్భ్రమతో - నోరులేని శవాల్లా - మబ్బుల్లోకి గుడ్లు గుచ్చుకుని - మన్నుతిన్న పాముల్లా పడుకున్నాయి ... నిలువునా కుంగినా, ''రాబోయే రామరాజ్యానికి'' నిరీక్షిస్తూనే వుంది వటవృక్షం!!

# JYOTHI SILKS & SAREES

889 Edwards Road, Suite D23
Parsippany, NJ 07054
(201) 882-2829

Importers & Retailers

SILK SAREES * SILK SAREES * SILK SAREES

Pure Mysore Silk, Zari, Crepe, Plain & Printed Sarees

EVERY SAREE COMES WITH A BLOUSE PIECE

*****

*AND ALSO*

*Custom Made 22K Gold Jewelry*
*Made to Order As Per Samples*



# Sari Emporium

**A UNIQUE SARI AND FABRIC STORE**

Serving Central New Jersey

WHERE EVERYDAY IS A SALE DAY

**Save upto 40%**

16 Marconi Avenue
1341 Corner Oak Tree Road
Iselin, NJ 08830
**(201) 283-4768**

§ Exit 131 off Garden State Parkway-Left at light - First Left Turn - Right at the Light Two Blocks and make a left and find the store at the right shopping center.


THE TELUGU FINE ARTS SOCIETY, INC.

(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)
P. O. Box 11104, New Brunswick, NJ 08906.

తెలుగు కళాసమితి

TELUGU FINE ARTS SOCIETY

## MEMBERSHIP APPLICATION FORM

19____(New/Renewal)

MEMBER: (Dr./Mr./Mrs./Ms.) ________ Last ________ First

SPOUSE: (Dr./Mr./Mrs./Ms.) ________ Last ________ First

CHILDREN/: DATE OF BIRTH ________ ________

ADDRESS: ________ No. Street ________ City State/Zip Code

PHONE: ________ Home ________ Office

OCCUPATION: ________ Member's ________ Spouse's

I do not have any objection to publish my name/spouse's name/ children's names/chilrdren's ages/dates of birth/address/phone number/my occupation/spouse's occupation/ in TFAS annual directory. (PLEASE STRIKE OUT UNWANTED ITEMS)

SIGNATURE:________________ DATE:________

MEMBERSHIP: ( ) LIFE $125 ( ) FAMILY $20/YR
( ) SINGLE $15/YR ( ) STUDENT $10/YR

**Please make checks to TELUGU FINE ARTS SOCIETY and mail along with duly completed application form to:**
**TFAS, P.O. BOX 11104, NEW BRUNSWICK, NJ 08906.**

Children of the members automatically become members of the TFAS Youth Association. Children above 18, working and living away from home should seek membership separately.

Telugu Jyothi is being sent every month to the members of the Telugu Fine Arts Society by THIRD CLASS BULK MAIL. The US Postal Authorities tell us that it normally takes one to three weeks to deliver. We cannot afford to send it by First Class Mail as it costs about $0.85 per issue. **The Post Office will not redirect the Third Class Mail unless specific instructions are given to the mail person.** When the magazine is returned to (as we have specified that the address correction is requested) TFAS is charged $0.30 -$0.45 for each such returned issue. **Therefore it is imperative on the part of the members to send in their CHANGES IN ADDRESSES AS SOON AS THEY ARE AVAILABLE.** Telugu Jyothi is the only Telugu Magazine published in the United States and distributed nationally to all members since 1984 without fail. Please help us to help you.

Change in Address:
Name:________________
Address:________________

City/State/Zip Code________________

## ANSWERS TO THIS MONTH'S 20 QUESTIONS



1. Delitology is the study of postcards. Delition means a small writing table in Greek.
2. Britain first issued black colored adhesive stamps of one penny and 2 penny denominations in 1840. Before that, only (personal) seal,used.
3. China's Express Delivery stamp of 1913 measured 9¼ x 2¼ in; and that of Marshall Is 75 cent stamp 6.33 x 4.33 in, issued 10.30.79.
4. Columbian State of Bolivar, issued stamps of 10 cents and 1 peso of size 0.31 x 0.37 in. during 1863-66..
5. Kenya issued a £ 100 (worth US $ 280.00) red and black stamp with the head of George V. Hungarian stamp "3000 pengo" stamps issues in 1946, worth at that time $1.6 \times 10^{-14}$ parts of a US cent is considered lowest
6. A one cent, black on magenta, British Guiana provisional of 1856, postmarked 4.4.1856 was sold in auction in 1980 for $ 850,000.00. A sum of $ 500,000.00 was paid for a 1918 US 24-cent airmail "Princeton" block of 4 of a Jenny biplane with the plane upside down in 1979.
7. King Edward VII, ruler of Britain and India, was found to have committed a crime punishable under the laws. Sir T Muthuswamy Iyer, the first Indian-born Chief Justice of Madras High Court suggested that one crore of coins/stamps be minted/printed and released, where the image of King Edward VII will appear without the crown on his head, as punishment for the crime. This suggestion was accepted amongst the thousands of suggestions received from various judges of British rule
8. There are many. The older the stamps get, the prices go up as lesser become available for resale. Some, like those in item no. 6 above, some Swedish and Gold Coast stamps, unperforated sheets etc. are such The costliest stamp, naturally is the costliest material per mg weight.
9. Prior to 1957, all US postal vehicles were of leachy green color.
10. According to US laws, any stamp issued after 1860 is valid on letter. But, believe me, nobody will use them !They are priceless in value now.
11. Time and again, USA honors/addresses issues by putting stamps in their commmeration, like birds, wildlife, flowers. Stamps and First day Covers of all 50 states' birds/flowers etc is printed and sold to the Public. Stamps will be sold for years perhaps, but the Official First Day Covers with post mark of that special date of issue, will not be available to public after that date and become collectors' items
12. ZIP code is"Zone Improvement Plan" introduced in USA in 1963 (UK-1960 to expediate domestic mail service to help the automated sorting of mail. The first 3 digits indicate the section of the country and the last 2 digits, the zone. Due to increasing volumes of mail, now USA is harping on 9 digit code. Indian PIN system is similar;began 8.15.72.
13. As above. Most post office are not yet ready for 9 number codes.
14. When air mail was started first, there was an air mail surcharge. As mechanisation and electronic scanning started, air-mail surcharge became a nuisance. Most countries have removed it for domestic mails.
15. The Citizens' Stamp Advisory Committee, which consists of 14 US citizens chosen by Postmaster General, gets about 2000 stamp proposals, out of which some 20-30 only are approved for printing on stamps.
16. Moghul Emperor Akbar.
17. After Akbar's rule, due to internal fights, uncertain political state, postal system went down. The British revived it to the present state.
18. By trains. In USA, it is mostly by postal vehicles.
19. True. Night air mail service, by which mail from different parts of India, meet and exchange at centrally located Nagpur.
20. Yes ! You would have noticed that. Of course, 'express mail' 'next day delivery' go fast. USA Postal system rarely use airlines for ordinary mail even if it is I class, while India uses the night air mail system in serving 'ordinary' people. Every passenger train in India has a Railway Mail Service (started in 1870!) giving a possible chance for next day delivery even in small towns !

తెలుగువారికి ప్రత్యేక వసతులతో తెలుగులో వ్యవహారం

# TASNEEM, M.D.,

PEDIATRICS

Infants, Children and Adolescents

**Office Hours By Appointment**

**136-30 Sanford Avenue, Suite B**
**Flushing, NY 11355**

**(718) 358-3100**

# LAKSHMI VADAPALLI, M.D.

Board Certified in Internal Medicine

* SPECIALIZING IN DIABETES *

New Patients Always Welcomed

Accept Co-Med, Medicare, Pro-Care, Healthways

**(201) 821-0873**

**1950 Highway 27**
**North Brunswick, NJ 08902**

Call for Hours and Appointment
Weekend and Evening Hours Available

**WITH BEST COMPLIMENTS FROM**

Dr. PRASAD R. GUDAVALLI

and

GOOD CARE NURSING AGENCY

1 Hanson Place, Suite 1412
Brooklyn, NY 11243

**(718) 622-4300**

Corals, Pearls, Jade, Crystals
Turquoise and Costume Jewelry
AT DISCOUNT PRICES

# *NEETHA CORALS*

IMPORTER

Call: Neeta Acharya
34-36, 70th Street
Jackson Hts. NY 11372

* 4 Blocks from Sam & Raj
* 2 Miles from Hindu Temple via Northern Boulevard
* Open 7 days by appointment
* Mail Orders Welcomed

**(718) 779-2947**

# Shanthi Travel, Inc.

194 DIAMOND BRIDGE AVENUE
HAWTHORNE, NEW JERSEY 07507

**(201) 423-4444**

AUTHORIZED AGENT FOR AIR INDIA

FULLY COMPUTERIZED SYSTEM

FRIENDLY & COURTEOUS SERVICE

ASSISTANCE WITH VISAS

ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL PLANNING

COMPLETE VACATION & BUSINESS TRAVEL

Please call

**Satyam or Shanthi Srikonda, CTCs**

Hours
Mon, Thurs, Fridays: 10 am - 7 pm
Tue, Wednesdays: 10 am - 6 pm
Saturday: 10 am - 2 pm

AMERICAN EXPRESS Travel Agency Representative

Member
ASTA
American Society of Travel Agents

# SAM & RAJ





**NEW YORK'S NEWEST LANDMARK**

Sam
Raj

KING OF OVERSEAS AND DOMESTIC APPLIANCES

SEIKO AND CITIZEN
WATCHES - UP TO 50% OFF
•
LARGE SELECTION OF COLOR TV'S
•
STEREO
•
LARGE SELECTION OF HOUSEWARE PRODUCTS
•
MICROWAVE OVENS, MAJOR APPLIANCES, TELEPHONES
•
ALL KINDS OF AUDIO AND VIDEO CASSETTES
•
LARGE SELECTION OF CAMERA, V.C.R.'S & CAM CORDERS
•
CANON COPIERS

(718) 651-6969

(718) 446-1004

Sam and Raj

**The Appliance People**
37-08 74th Street, Jackson Heights, N.Y. 11372
(718) 651-6969 / (718) 651-6971

Open 7 Days A Week ★ ~~14~~ 16 Years of Savings & Service

**Transfer of residence customers should call for special deals on all major appliances and shippings**